ANDHRA JYOTI, Vijayawada. Regd. No. 375 ఉదయం ** Telephone 1343

చందాలు

	పోస్టు ద్వారా రు. న. పై	పోర్టు ద్వారా రు. న. పై
ఒక మాసానికి	2-65	2-75
మూడు మాసాలకు	7-75	8-00
ఆరు మాసాలకు	15-50	16-00
సంవత్సరానికి	31-00	32-00

సర్క్యులేషన్ మేనేజర్,
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 331, విజయవాడ-2.

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

ప్రాసెస్ బ్లాకులు
ఆటోస్, లైన్ బ్లాకులు
సకాలంలో చేసియివ్వబడును
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2

సంపుటి 5 :: సంచిక 211 | విజయవాడ, ఫిబ్రవరి 3, 1965 బుధవారం | 6 పేజీలు :: 8 పైసలు

ఆసియాలోని అణ్వస్త్రరహిత రాజ్యాలకు చైనానుంచి రక్షణ

కల్పించడం అవసరమని బ్రిటిష్ ప్రధాని విల్సన్ వివరణ

లేనిపక్షంలో ప్రపంచంలో అణుయుద్ధం అనివార్యమని హెచ్చరిక

లండన్, ఫిబ్రవరి 2—

చైనా అణ్వస్త్రాన్ని తయారు చేసినందువల్ల, ఆసియాలో అణ్వస్త్రాలులేని రాజ్యాలన్నింటికి కొంత రక్షణ అవసరమని, లేని పక్షంలో అవి సొంతంగా అణ్వస్త్రాలను తయారుచేసుకొనాలని కోరగలవని బ్రిటిష్ ప్రధాని హెరాల్డ్ విల్సన్ నిన్న రాత్రి హెచ్చరించారు.

ఇలా జరిగిన పక్షంలో ప్రపంచంలో అణ్వస్త్ర యుద్ధం సంభవించడం అనివార్యం కాగలదని విల్సన్ హెచ్చరించారు.

ఈ ప్రమాదం దృష్ట్యానే తన ప్రభుత్వం ఈ ఏడాది అణ్వస్త్ర రహిత రాజ్యాలను చైనా యాటంబాంబు నుంచి రక్షించడానికి ఏదో ఒక విధమైనఏర్పాటుఅవసరమనిభావించి, ఇందుకు కామన్వెల్త్‌లోని మిత్రదేశాలతోను, సమితిలోని మిత్రదేశాలతోను సంప్రతిస్తున్నదని శ్రీ విల్సన్ స్పష్టంచేశారు.

మిత్ర రాజ్యాల అణ్వస్త్ర దళాన్ని ఏర్పాటు చేయాలన్న బ్రిటిష్ ప్రతిపాదనను గురించి ప్రస్తావిస్తూ సమష్టి అణ్వస్త్ర దళం ఏర్పాటు వల్ల అణ్వస్త్రాల వ్యాప్తిచెందే ప్రమాదం కలదని ఆయన అన్నారు. ప్రస్తుతం అణ్వస్త్రాలు లేని దేశాలకు అణ్వస్త్రాలు వ్యాపించడాన్ని తాము పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని విల్సన్ స్పష్టం చేశారు.

బ్రిటన్ వలస సమస్యను గురించి ప్రస్తావిస్తూ ఈ విషయంలో కామన్వెల్త్ రాజ్యాలతో ఏదో ఒకవిధమైన ఒప్పందానికి రావాలన్న వాగ్దానానికి కట్టుబడి వుండగలమని ఆయన అన్నారు.

లేబర్ ఉపఎన్నికలో పాట్రిక్ గార్డన్ వాకర్ ఓటమిని తమ ప్రభుత్వ విధానాలను ప్రజలు ఖండించినట్టుగా తాను పరిగణించజాలనని బ్రిటిష్ ప్రధాని అన్నారు. ఆ ఉపఎన్నిక తమకు ఆశాభంగం కలిగించినమాట వాస్తవమేనని, అయితే అందులో స్థానిక చిక్కులు ఇమిడివున్నవని విల్సన్ అన్నారు.

ఉక్కు పరిశ్రమను తిరిగి జాతీయం చేయాలన్న తమ పథకాన్ని పార్లమెంట్ ప్రస్తుత సమావేశంలోనే అమలు జరపగలమని ఆయన పేర్కొన్నారు.

ఆంగ్లో-అమెరికన్ సంస్థకు చెల్లించిన సొమ్ము వివరాలు

కేంద్ర ప్రభుత్వం ఉక్కు మంత్రిత్వశాఖ ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2—కేంద్రప్రభుత్వం ఉక్కుపరిశ్రమ, గనుల మంత్రిత్వశాఖ నిన్న ఒక ప్రకటనవేస్తూ "ఆంగ్లో-అమెరికన్ కన్‌సార్షియమ్" అనే సంస్థకు 45 లక్షల రూపాయల సొమ్మును ఎందుకు చెల్లించవలసి వచ్చిందో వివరించింది.

అయిదవ ఉక్కు ఫ్యాక్టరీ స్థల నిర్ణయంపైన సమూనాలు సిద్ధం చేయడంలో, ఫ్యాక్టరీ నిర్మాణంలో భారతీయులు భాగస్వామ్యం వహించడంపైన వారు సలహా విభ్రాంతి, అంతేకాకుండా సమగ్రమైన ప్రాజెక్టు నివేదికను సిద్ధంచేశారని అందుకు చెల్లించినదంతా కూడా పై మొత్తంలో చేరి వున్నదని ఈ ప్రకటన వివరం చేసింది.

(మిగతా 2 వ పేజీలో)

అలబామాలో లూథర్‌కింగ్ అరెస్టు

నీగ్రోల ప్రదర్శన సందర్భంలో

సెల్మా, (అలబామా) ఫిబ్రవరి 2—నీగ్రోల పేర్లనుకూడా ఇతరుల పేర్లవలె స్వేచ్ఛగా నమోదు చేసికొనాలని కోరుతూ, నిన్న ఇక్కడ జరిగిన ప్రదర్శనలలో అరెస్టు అయిన మూడువందల మందిలోను మార్టిన్ లూథర్‌కింగ్ ఒకడు. నిన్న ఇక్కడ జరిగిన పెద్ద ప్రదర్శనకు మార్టిన్ లూథర్‌కింగ్ నాయకత్వం వహించారు.

రోడ్డు రవాణా సంస్థల నిర్వహణ సామర్థ్యం

పెంపొందడానికి కృషి చేయాలని కేంద్రమంత్రి శ్రీ రాజబహదూర్ ఉద్బోధ

ఆంధ్రలో రోడ్ల అభివృద్ధికి గత రెండేళ్ళలో హెచ్చు సొమ్ము కేటాయించినట్టు ముఖ్యమంత్రి వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఫిబ్రవరి 2—

రాష్ట్రరవాణా సంస్థల అధికారులు పొదుపుగాను, సామర్థ్యంతోను నిర్వహించే పద్ధతులను చేపట్టి ప్రైవేట్ సంస్థలకు ఆదర్శప్రాయంగా వుండాలని కేంద్ర రవాణా శాఖమంత్రి శ్రీ రాజబహదూర్ నేడిక్కడ ఉద్బోధించారు.

విశాఖపట్నంలో స్థాపించతలపెట్టిన మెరైన్ డీసెల్ ఇంజన్ల ఫ్యాక్టరీ విషయమై కేంద్ర ప్రభుత్వం త్వరలో ప్రకటన చేయగలదని ఆశిస్తున్నట్టు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పారు.

రాష్ట్ర రవాణా సంస్థ వన్నెందవ వార్షిక మహాసభను శ్రీ రాజబహదూర్ ప్రారంభోత్సవం చేశారు. ఈ మహాసభ మూడు రోజులపాటు జరుగుతుంది.

జాతీయకరణ విధానంవల్ల ఆటుప్రయాణీకులకు, ఇటు రవాణా సంస్థకా గ్రామీణులకు ప్రయోజనం కలుగునని గుర్తించగలిగేదంగా ఈ సంస్థలు పనిచేయాలని శ్రీ రాజబహదూర్ ఉద్బోధించారు.

జాతీయం చేయబడిన సంస్థలు ప్రైవేట్ సంస్థలవలె ఎక్కువ లాభాలను ఆర్జించనిమాట నిజమేనని, కాని రవాణారంగం వంటి వాణిజ్యంలో ప్రభుత్వం ప్రవేశించినప్పుడు లాభాలు సంపాదించడమే ప్రధాన లక్ష్యంగా వుండరని ఆయన పేర్కొన్నారు.

ప్రయాణీకులకు సౌకర్యాలు కలిగించడం ముఖ్యోద్దేశమని, నిర్వహణలో పొదుపు, సామర్థ్యం వున్నంతవరకు, లాభాలు సంపాదించాలన్న దృష్టి కలుగదని కేంద్ర మంత్రి తెలిపారు.

తృతీయ ప్రణాళిక ముగిసేనాటికి జాతీయం చేయబడిన రోడ్డు రవాణా, మొత్తం సర్వీసులలో మూడవ వంతుకు చేరగలదని. అంటే మొత్తం 80 వేల బస్సులలో 27 వేల బస్సులు జాతీయం చేయబడిన సంస్థల క్రింద వుండగలవని ఆయన తెలిపారు.

చతుర్థ ప్రణాళికలో నూరు కోట్ల రూపాయల పెట్టుబడి అవసరమని, దీనిలో 30 కోట్లు కేంద్రానికి. 70 కోట్లు రాష్ట్రాలకు కావలసి వున్నదని. ప్రణాళిక ముగిసేనాటికి దేశంలో వుండే మొత్తం 120 వేల బస్సులలో 48 వేల బస్సులు జాతీయం చేయబడిన సంస్థలలో వుండగలవని తాము భావిస్తున్నామన్నారు.

తగిన భవన నిర్మాణంకోసం ఎంతో కాలం వేచి వుండకుండా రాష్ట్ర రవాణా సంస్థకు చెందిన ఏదో ఒక వర్క్‌షాపులో శిక్షణ, పరిశోధనా సంస్థను ఏర్పాటు చేయవచ్చునని ఆయన సూచించారు.

కేంద్రంలో, నగర రవాణాశాఖను

(మిగతా 4 వ పేజీలో)

శ్రీ వి. వి. గిరి

కేరళ ఎన్నికల తర్వాతనే మైసూరు బదిలీ సంభవం

తిరువేంద్రం, ఫిబ్రవరి 2— మైసూరు గవర్నర్‌గా నియమితులైన ప్రస్తుత కేరళ గవర్నర్ శ్రీ వి. వి. గిరి కేరళలో జనరల్ ఎన్నికలు పూర్తి అయినతర్వాతనే మైసూరుకు వెళ్ళగలరని విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తున్నది.

మొదట అనుకున్న ప్రకారం మైసూరు గవర్నర్ పదవిని స్వీకరించే ఉద్దేశం శ్రీ గిరి ఫిబ్రవరి తొమ్మిదవ తేదీన బెంగుళూరు వెళ్ళవలసి వున్నది.

కేరళ గవర్నర్‌గా నియమితులైన శ్రీ ఎ. పి. జైన్ ఎప్పుడు పదవిని స్వీకరించేది యింకా తెలియదని ఈ వర్గాల వారన్నారు.



దేశంలో ఆహార కష్టపరిస్థితి

ఆందోళన వ్యక్తపరుస్తూ వారణాసిలో ఎస్.ఎస్.పి. జాతీయ మహాసభ తీర్మానం

పార్టీ రాజకీయవిధానాలు, నియమావళికి ఆమోదం

వారణాసి, ఫిబ్రవరి 2—

సంయుక్త సోషలిస్టుపార్టీ ముసాయిదా కార్యక్రమం, రాజకీయ విధానాలను, నియమావళిని, నిన్నటితో ఇక్కడ సమాప్తమయినపార్టీ తొలిజాతీయ మహాసభలో తాత్కాలికంగా ఆమోదించారు. దేశంలో ఆహార పరిస్థితి దిగజారుతున్నందుకు, నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరుగుతున్నందుకు తీవ్రాందోళన వెలిబుచ్చారు.

జాతీయ మహాసభలో పదికొన్ని తీర్మానాలు కూడా ఆమోదించారు.

ముసాయిదా కార్యక్రమం, రాజకీయంగా తీసుకోవలసిన చర్యలను ఆమోదిస్తూ పార్టీపై అన్నిస్థాయిలలోను చర్చలు నిర్వహించడానికి నిర్ణయించారు.

చర్చల సందర్భంలో చేసిన సూచనలను పురస్కరించుకొని జాతీయసంఘం సిద్ధాంతాల ముసాయిదా ప్రకటనను తయారుచేసి పార్టీ వచ్చే మహాసభ ముందువుంచుతుంది.

పార్టీ నియమావళికి సూచనలు స్వీకరించడానికి జాతీయసంఘానికి అధికారమిచ్చారు. ఆ సూచనలు దృష్టిలో పెట్టుకొని ముసాయిదా తిరిగి తయారుచేసి వచ్చేమహాసభ ముందు వుంచుతారు.

దేశంలో ఆహారపరిస్థితి దిగజారుతున్నందుకు, ఆహార ధాన్యాలతో సహా నిత్యావసర వస్తువుల ధరలు నివారితంగా పెరిగినందుకు మహాసభలో తీవ్రాందోళన వ్యక్తపరిచారు.

ముఖ్యంగా దిగుమతి చేసుకొన్న గోధుమలు, చౌకధరకాణాలనుంచి సప్లయి చేసే బియ్యం ధరలు పెరిగినందుకు మహాసభ ఆందోళన వెలిబుచ్చింది.

దేశంలో ఆహార సమస్య పరిష్కారానికి పార్టీ సూచించిన దీర్ఘ, స్వల్పకాలిక చర్యలను గురించి ప్రభుత్వం పట్టించుకోనందుకు విచారం వెలిబుచ్చారు. ఈ సందర్భంలో ప్రజాభిప్రాయాన్ని తమవైపు త్రిప్పుకోడానికి ఎస్. ఎస్. పి. శాఖలు తమ శక్తియుక్తులు కేంద్రీకరించాలని మహాసభ ఆదేశించింది.

మార్చి 12 వ తేదీన "జనవాణి" దినవారం జరపడానికి, పార్లమెంటు ముందు ప్రదర్శన నిర్వహించడానికి నిర్ణయించారు.

కాంగ్రెస్ పార్టీని అధికారం నుంచి తొలగించడమే సంయుక్త సోషలిస్టు పార్టీ ప్రధాన కర్తవ్యమని నిన్న రాత్రి ఆమోదించిన ఎస్. ఎస్. పి. రాజకీయ దృక్పథం. కార్యక్రమం ముసాయిదాలో అభివర్ణించారు.

ఈ ముసాయిదా ప్రకటనను శ్రీ మధు లిమాయే (ఎం.పి) తయారుచేశాడు. అయితే ఒక్కసారిగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎన్నికలలో ఓడించి, దాని స్థానే నూటికి నూరు పాళ్ళు సోషలిస్టు ప్రభుత్వాన్ని స్థాపించడానికి తక్కువ అవకాశాలు వున్నాయని శ్రీ లిమాయే అంగీకరించారు.

సోషలిస్టు సంఘటనదీర్ఘమయినదని, క్లిష్టమయినదనీని ఆయన పేర్కొన్నారు.

బలీయమైన ప్రతిపక్షంగా తమ పార్టీ రూపొందేవరకు అధికారం స్వీకరించడానికి దూరంగా వుండాలని ముసాయిదాలో వివరించారు.

పార్టీ నియామావళి ప్రకారం సాధారణ, క్రియాత్మక సభ్యులని రెండురకాల సభ్యత్వాన్ని ఆమోదించారు.

ఆర్థిక వ్యత్యాసాలు, పౌరహక్కులు, అధికార వికేంద్రీకరణ, వ్యవసాయం, విద్య, కులాల రద్దు, భాషానిధానం, విదేశవిధానం గురించి కార్యక్రమం వివరంగా రూపొందించారు.

ఆర్థిక వ్యత్యాసాలను ఒకటి పదిశాతానికి తగ్గించాలని ఇందుకు తొలివర్షంగా నెలవారీ ఆదాయంపై వెయ్యిరూపాయల పరిమితి నిర్ణయించాలని ఒక విధానం రూపొందించారు.

కాంగ్రెస్‌ను ఎన్నికలలో ఓడించడానికి ఇతర ప్రతిపక్షాలతో ఎస్.ఎస్.పి. పద్ధతుల్లు చేసుకోవాలని తీర్మానించారు.

దేశంలోని సోషలిస్టు ప్రజాస్వామ్య శక్తులను సమైక్యపరచడానికి తన కృషి కొనసాగించడానికి ఎస్. ఎస్. పి నిర్ణయించింది.

శ్రీ ఎస్. ఎం. జోషీ పార్టీ చైర్మన్‌గా తిరిగి ఎన్నిక

నిన్న రాత్రితో సమాప్తమయిన పార్టీ జాతీయ మహాసభలో సంయుక్త సోషలిస్టు పార్టీ చైర్మన్‌గా శ్రీ ఎస్. ఎం. జోషీ తిరిగి పీఠగ్రీవంగా ఎన్నికయ్యారు. పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ రాజ్‌నారాయణ్. శ్రీ జోషీపేరు ప్రతిపాదించగా శ్రీ మధులిమాయే బలపరిచారు.

ప్రధాన కార్యదర్శిని. జాతీయ సంఘానికి 23 మంది సభ్యులను నియమించడానికి శ్రీ జోషీకి అధికారమిచ్చారు.

సంయుక్త సోషలిస్టు పార్టీ జాతీయ మహాసభకు హాజరయిన పశ్చిమ బెంగాల్ ప్రతినిధులు ఎస్.ఎస్.పి.తో తెగతెంపులు చేసుకోరాదని నిర్ణయించారు. పశ్చిమ బెంగాల్ ప్రతినిధుల సమావేశంలో ఈ నిర్ణయం తీసుకొన్నారు.

విలీనీకరణపై శ్రీ జోషీ వాదన: పి. ఎస్. పి. నాయకుల ఖండన

గత ఏడాది జూన్‌లో జరిగిన సోషలిస్టు పార్టీ, పి. ఎస్. పి. ల విలీనీకరణ అంతిమమయినదని. తిరుగులేనిదని ఎస్. ఎస్. పి. చైర్మన్ శ్రీ ఎస్. ఎం. జోషీ చేసే వాదనను పి. ఎస్. పి. నాయకులు శ్రీయుతులు సురేంద్ర నాథ్ దివ్వేదీ, నాథ్‌పాయ్, ప్రేమ్ భసిన్ నిన్న ఇక్కడ ఖండించారు.

పి. ఎస్. పి. నాయకులు మధ్యలో నిన్న ఇక్కడ పత్రికా విలేకరుల గోష్ఠిలో మాట్లాడుతూ విలీనీకరణ వరకులు రెండో వర్గం అమలు జరపనట్టు. ఎస్. ఎస్. పి. జాతీయ అడహాక్ కమిటీలోని 14 మంది పి. ఎస్. పి సభ్యుల సంతృప్తి చెందినట్టయితే విలీనీకరణను త్రోసివేసే హక్కు వారికి కలదని పేర్కొన్నారు.

గత ఏడాది ఆరంభంలో రామ్‌పూర్‌లో జరిగిన పి ఎస్. పి. మహాసభలో తీసుకొన్న నిర్ణయాల ప్రకారం ఈ హక్కు కలదని వారు పేర్కొన్నారు.

విలీనీకరణ తెగతెంపులు చేసుకోవాలనే నిర్ణయం వారణాశిలో సమావేశమైన వివిధ రాష్ట్రాల పి. ఎస్. పి. అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శుల ఆమోదంతో జరిగిందని వారు వివరించారు. మొన్న జరిగిన ఈ నిర్ణయాన్ని సమావేశానికి హాజరయిన 625 మంది పి. ఎస్. పి. ప్రతినిధులు ఆమోదించారని వారు తెలిపారు.

పి. ఎస్. పి. అధ్యక్షుడుగా శ్రీ గోరే ఎన్నిక

వారణాసి, ఫిబ్రవరి 2— ప్రజాసోషలిస్టు పార్టీ జాతీయ కార్యవర్గం నిన్న సమావేశమై తమపార్టీ అధ్యక్షుడుగా శ్రీ ఎస్. జి. గోరేను, ఉపాధ్యక్షుడుగా శ్రీ ఆలోక్ సింగ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నది.

(మిగతా 2 వ పేజీలో)

నేపాల్ విదేశాంగ మంత్రి శ్రీ కీర్తివిధిబిస్ట్ మొన్న న్యూఢిల్లీలో ప్రధాని శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రిని కలుసుకున్నప్పటి ఫొటో

దక్షిణ వియత్నామ్‌లో నూతన పరిణామాలు

పరిశీలనకు అమెరికా విదేశాంగ వ్యవహారాల సలహాదారు సైగాన్ పయనం

వాషింగ్టన్, ఫిబ్రవరి 2—

దక్షిణ వియత్నాం ప్రభుత్వంతో సంప్రతింపులు జరపడానికి అమెరికా విదేశ వ్యవహారాలలో ఉన్నతశ్రేణికి చెందిన సలహాదారు మెక్‌జార్జి బుండీని ప్రెసిడెంట్ జాన్సన్ సైగాన్ పంపుతున్నారు.

టాన్ వాన్ హూంగ్ ప్రభుత్వాన్ని సైనికాధికారులు కడచిన వారంలో ఎట్టి రక్తపాతం లేకుండా కూలద్రోసిన ఫలితంగా శ్రీ బుండీని సైగాన్ పంపుతున్నారు.

బుండీ సైగాన్ వెళ్ళి అక్కడ అమెరికా రాయబారి జనరల్ మాక్స్‌వెల్ టైలర్‌తో సంప్రతింపులు జరపగలరని అమెరికా అధ్యక్ష భవనం నుంచి ఒక ప్రకటన వెలువరించింది.

వియత్నాంలో జరుగుతున్న సంఘటనల దృష్ట్యా ప్రెసిడెంట్ ఉత్తర్వులపై బుండీ సైగాన్ వెడుతున్నారని వైట్‌హౌస్ ప్రతినిధి నిన్న ఒక పత్రికా గోష్ఠిలో చెప్పారు.

అమెరికన్ యుద్ధ నౌక ముంచివేత

ఉత్తర వియత్నామ్ ప్రకటన

హనోయ్, ఫిబ్రవరి 2—అమెరికా, దాని అనుచర దేశమైన దక్షిణ వియత్నామ్, ఉత్తర వియత్నామ్‌కు చెందిన ప్రాంతీయ సముద్ర జలాలలో ప్రవేశించడానికి వచ్చిన మూడు యుద్ధ నౌకలలో ఒక దానిపై తమ సైనిక స్థావరాలు కాల్పులు జరపగా అది మునిగిపోయిందని ఉత్తర వియత్నామ్ వార్తా సంస్థ నిన్న ఇక్కడ ప్రకటించింది.

తమ ప్రాంతీయ జలాలలోకి చొచ్చుకొని వచ్చిన నౌకలు ఉత్తర వియత్నామ్ సైనిక స్థావరాలపై కూడా కాల్పులు జరిపినవని, పరస్పరం కొనసాగిన కాల్పులవల్ల ఒక యుద్ధ నౌక తగులబడి సముద్రంలో మునిగిపోయిందని, మిగతా రెండు నౌకలు పారిపోయినవని పై ప్రకటనలో పేర్కొనబడింది.

వాషింగ్టన్ ప్రకటన

వాషింగ్టన్, ఫిబ్రవరి 1— ఉత్తర వియత్నామ్ దళాలు కాల్పులు జరపడంవల్ల అమెరికా యుద్ధ నౌక ఏదీ మునిగిపోవడంగాని పారిపోవడంగాని జరగలేదని అమెరికా రక్షణ శాఖ నేడిక్కడ వక్కటించింది.

రష్యాకు కెనడా గోధుమ

ఎన్నిపెగ ఫిబ్రవరి 2— ఎనభై లక్షల డాలర్లు విలువజేసే గోధుమలను సోవియెట్ యూనియన్‌కు విక్రయిస్తున్నట్టు కెనడా గోధుమ సరఫరా సంస్థ నిన్న ప్రకటించింది.

కడచిన ఆగస్టు 1వ తేదీ నుంచి రష్యాకు కెనడా గోధుమలను విక్రయించడం ఇది మూడవవ్యాపారం.

జనరల్ నెవిన్ ఇండియా సందర్శన

వచ్చే శుక్రవారంనుంచి ప్రారంభం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2— బర్మా విప్లవ సమితి అధ్యక్షుడు జనరల్ నెవిన్ వచ్చే శుక్రవారం నుంచి ఎనిమిదిరోజులపాటు అధికార హోదాలో ఇండియాలో పర్యటించనున్నారు.

ఆయన రాజధానిలో వుండే మూడు రోజులలో రాష్ట్రపతిరాధాకృష్ణన్‌ను, ప్రధాని శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రిని కలుసుకొనగలరు.

జనరల్ నెవిన్‌తో పాటు ఆయన సతీమణి మరి 10 మంది ఈ పర్యటనలో పాల్గొంటారు.

జనరల్ నెవిన్ గౌరవార్థం శుక్రవారం నాడు రాష్ట్రపతి విందు జరపనున్నారు.

రంగూన్ నిరక్షరత్వ నిర్మూలన సంఘం ఏర్పాటులో ఫిబ్రవరి రెండవ తేదీ ఉదయం మంచి మైదానంలో పెద్ద ముస్లిం జన సందోహం ఈద్ ప్రార్థనలు చేసినట్టు కారికట్ వార్త.

ఒరిస్సా కొత్త నాయకుని ఎన్నిక

17 వ తేదీన కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ సమావేశం

భువనేశ్వర్, ఫిబ్రవరి 2— శ్రీ బిజేన్ మిశ్రా స్థానంలో కొత్తనాయకుని ఎన్నుకొనే నిమిత్తం ఒరిస్సా కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ ఈ నెల 17 వ తేదీన ఇక్కడ సమావేశం కానున్నది.

శ్రీ మిశ్రా తన ముఖ్యమంత్రి పదవికి రాజీనామాను నిన్న గవర్నర్‌కు సమర్పించిన విషయం పాఠకులకు విదితమే.

కాంగ్రెసు నాయకుడు శ్రీ కానూన్‌గో నుంచి శ్రీ మిశ్రాకు ఉన్న మద్దతును పురస్కరించుకుని లెజిస్లేచర్ కాంగ్రెసు పార్టీకి తేదీ నిర్ణయమైనదని అధికారికంగా తెలుస్తున్నది.

ఉత్కళ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నీలకంఠుల్ పాణి నేడు పత్రికలవారితో మాట్లాడుతూ నాయకుని ఎన్నికపోటీగా జరగగలదన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

అయితే ఎన్నిక పోటీగా జరుగుతుందో లేదో తాను చెప్పజాలనన్నారు.

కాంగ్రెసు వంటి ప్రజాస్వామిక పార్టీలలో ఏసభ్యుడైనా తనకు విశ్వాసాభిప్రాయం వున్నట్టు చెప్పేహక్కు కలదని ఆయన విగరించాడు.

కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ చీఫ్‌విప్ శ్రీ గదాధర్‌గుప్తా పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ నిబంధనలను సరించి కొత్తనాయకుని ఎన్నికకు పార్టీ సమావేశం కావడానికి 15 రోజుల నోటీసు అవసరమన్నారు.

పోతే కొత్తనాయకుని ఎన్నిక విషయంలో తమ వైఖరిని స్పష్టంచేసుకునే నిమిత్తం రాష్ట్ర కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీలో ప్రత్యర్థి వర్గం త్వరలో సమావేశం కావస్తున్నట్టు అధ్యక్షుడు ప్రకటించారు.

కాంగ్రెస్ అధ్యక్షుడు కూడాంచే వ్యక్తిని యిరువైపులా ఆమోదిస్తే బాగుంటుందని ప్రతినిధి అన్నారు.

ఆంధ్ర బ్యాంక్ లిమిటెడ్

(రిజిస్టర్డ్ ఆఫీసు: మచిలీపట్నం—సెంట్రల్ ఆఫీసు: హైదరాబాద్)

కావలెను

బ్యాంకికి చెందిన ఆఫీసర్లు మరియు ఇతర ఉద్యోగులు సమ్మె చేస్తున్న దృష్ట్యా బ్యాంకిలో గుమాస్తాలుగా వెంటనే చేరడానికి తగిన అభ్యర్థులనుంచి దరఖాస్తులు కోరబడుచున్నవి.

బ్యాంకులలో పూర్వానుభవం గల అభ్యర్థులకు, మరియు రిటైర్ అయిన బ్యాంకి ఉద్యోగులకు ప్రాముఖ్య మివ్వబడును

సమీపంలోని మా బ్యాంకి బ్రాంచి మేనేజరుకు, దరఖాస్తులు పెట్టవలెను. స్వయంగా, దరఖాస్తులు పెట్టుట మంచిది.

1965 ఫిబ్రవరి 3 బుధవారం
శ్రీ క్రోధినామ సంవత్సర
మాఘ శుద్ధ విదియ
విదియ : రా॥ 1.35
దనిష్ఠ : ఉ॥ 3.29
వర్జ్యం: మ॥ 4.16నుంచి 5.59 వరకు

1965 ఫిబ్రవరి 4 గురువారం
శ్రీ క్రోధినామ సంవత్సర
మాఘ శుద్ధ తదియ
తదియ : రా॥ 2.44
శతభిషం: ప॥ 10.25
వర్జ్యం సా॥ 5.15 నుంచి 6 57 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసో మా జ్యోతిర్గమయ"

మూణ్ణాళ్ళ ముచ్చటి

సంయుక్త సోషలిస్టుపార్టీ ఏర్పడి ఎనిమిది నెలలైనా తిరగకుండానే తిరిగి రెండుగా చీలిపోయింది అది ఏర్పడ్డానికి ముందు సోషలిస్టుపార్టీ, పి.ఎస్.పి.లమధ్య నెలల తరబడి జరిగిన తర్జన భర్జనలు, బేరాలు, విలీనం తరవాతకూడా సమసిపోని తీవ్ర విభేదాలు గమనిస్తున్నవా రెవరికి ఈ పరిణామం ఆశ్చర్యం కలిగించదు. అసలు ఆ రెండు పార్టీలు ఒకటిగా విలీనం కావడం, కనీసం ఎనిమిది నెలలపాటైనా విచ్ఛిన్నం కాకుండా విలవగలగడమే ఆశ్చర్యకరం.

వారణాసిలో జరిగిన సంయుక్త సోషలిస్టుపార్టీ మహాసభ సందర్భంలో దానిలోని విభేదాలు పూర్తిగా, ఇక రాజీకీ వీలులేని విధంగా వ్యక్తమయ్యాయి. అధ్యక్షుడు శ్రీ ఎస్. ఎం. జోషీని మినహాయించి మిగతా పి. ఎస్. పి. వర్గం నాయకులంతా బయటికి వచ్చివేశారు. ప్రజాసోషలిస్టు పార్టీని పునరుద్ధరిస్తున్నట్టు వారు ప్రకటన చేయడమేకాక శ్రీ ఎస్. జి గోరేను అధ్యక్షుడుగా, శ్రీ ప్రేమ్ భాసిన్‌ను ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నారు.

ఇదివరలో అశోకమెహతా, ఆయన అనుయాయులు విడిపోయి కాంగ్రెసులో చేరడంతో పి. ఎస్. పి. ఇదివరకే కొంత నష్టపడివుంది ఇప్పుడు జోషీ వర్గం సంయుక్త సోషలిస్టు పార్టీలోనే వుండడానికి నిశ్చయించినందున అది మరికొంత బలహీనపడక తప్పదు. ఈ విధంగా పి. ఎస్. పి. నాయకుల ఊగిసలాట విధానాలవల్ల, సందిగ్ధ మనస్కతవల్ల దానికే నష్టం జరిగింది. కాగా, ఈ చీలికవల్ల సోషలిస్టుపార్టీకి కలిగిన నష్టమేమీ లేదు. దాని పూర్వపు బలమేదో దానికే వుండిపోతుంది.

పేరుకు రెండు పార్టీలు సోషలిస్టుపార్టీలే అయినందున విజ్ఞానికి వాటి విలీనం ఒడుదుడుకులు లేకుండా సాగిపోవలసిందే; వాటిమధ్య సిద్ధాంత విభేదాలు రానవసరం లేదుకూడా. అయినప్పటికి వాటి నాయకుల దృక్పథాలలో తేడాలవల్ల పెద్ద విభేదాలే సంభవించాయి. కాంగ్రెసును అధికారంనుంచి తొలగించడం సోషలిస్టు పార్టీ ఏకైక లక్ష్యం. ఇందుకోసం అదిసిద్ధాంతాలతో విమిత్తం లేకుండా ఏ విధానాన్ని అయినా చేపడుతుంది. ఏ ప్రతిపక్షంతోనైనా అది ఎన్నికల సర్దుబాట్లకు సిద్ధమవుతుంది. ప్రజాసోషలిస్టు పార్టీకి ఈ ఎన్నికల సర్దుబాట్ల విషయంలో కొన్ని మినహాయింపు లున్నాయి. కాంగ్రెసు పాలనను అంతమొందించడమే తమ లక్ష్యమని ప్రకటించడానికి అది అంగీకరించలేదు.

చీలికకు నాయకుల విభేదాలు కూడా తోడ్పడ్డాయి. సోషలిస్టు పార్టీవర్గం డాక్టర్ లోహియా ప్రాబల్యంలో వుంది. మొత్తం సంయుక్త సోషలిస్టుపార్టీ నాయకత్వాన్ని ఆయనకు కట్టబెట్టడానికే దాని ప్రయత్నం. ఆయన వ్యక్తిగత రాగద్వేషాలే ఆయన విధానాలు కనుక, డాక్టర్ లోహియా నాయకత్వాన్ని పి. ఎస్. పి. వర్గం అంగీకరించలేదు. సోషలిస్టుపార్టీ వ్యక్తి ఆరాధన తత్త్వంలో పడినట్టు ఇందుకే మొన్న పి. ఎస్. పి. నాయకులు ప్రకటించారు.

ఏమైనా, ఈ రెండు వర్గాలు తెగతెంపులు చేసుకున్నాయి. వాటి కలయికవల్ల దేశంలో పెద్దగా రాజకీయ పరిణామాలు రానట్టే చీలికవల్లకూడా రాబోవు. కాంగ్రెసుకు బలమైన ప్రతిపక్షంగా వ్యవహరించాలనుకొనడంలో తప్పులేదు. అయితే అది ఐకమత్యం వున్నప్పుడే సాధ్యం. ప్రస్తుతం దేశంలోని సోషలిస్టులలో అదే కొరవడింది. అంతేకాదు; కాంగ్రెసుకూడా సోషలిస్టు లక్ష్యాన్ని, కార్యక్రమాన్ని చేపట్టడం వారికి మరొక పెద్ద దెబ్బ. ఈ పరిస్థితిలో సోషలిస్టులు ఒకే పార్టీగా విలీనమైనా, వేర్వేరు పార్టీలు పెట్టుకున్నా ప్రతిపక్షంగా వ్యవహరించగల బలాన్ని ఇప్పటిలో సంపాదించుకొనలేరనే చెప్పవచ్చు.

ఒరిస్సాలో విద్యార్థుల ఆందోళనపై దర్యాప్తు

రాష్ట్ర ప్రభుత్వంచే ప్రత్యేక సంఘం నియామకం

భువనేశ్వర్ ఫిబ్రవరి 2— ఒరిస్సాలో గత యేడాది సెప్టెంబర్ 28 నుంచి నవంబర్ 24 వ తేదీ వరకు విద్యార్థులు జరిపిన ఆందోళనపై దర్యాప్తు జరపడానికి ఒరిస్సా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సత్యభూషణ్ బర్మన్ అధ్యక్షతన కమిషన్‌ను నియమించినట్టు రాష్ట్రప్రభుత్వం నిన్న ప్రకటించింది.

వచ్చే మే నెల 31 వ తేదీలోపూ ఆ విచారణ నివేదిక సమర్పించాలని ఈ కమిషన్‌ను ప్రభుత్వం కోరింది.

విద్యార్థులు ఆందోళన జరిపినటువంటి సంఘటనలు పునరావృతంకాకుండా వ్యక్తులు, ఇతర సంస్థలు అనుసరించదగు ప్రవర్తన విషయమైనకూడా ఈ దర్యాప్తు సంఘం సూచించగలదని పైప్రకటనలో తెలియజేశారు.

విదేశ వ్యాపారంలో చైనా అక్రమాలు

ఉత్తరాది ఎగుమతిదారుల ఇబ్బందులు

కాన్పూరు, ఫిబ్రవరి, 2—ఆఫ్రికా, అగ్నేయాసియా, పశ్చిమ ఆసియా రాజ్యాలలో తమ ఉత్పత్తులను వ్యాపారాభివృద్ధికి చైనావారితో పోటీవల్ల కష్టంగా వుందని ఉత్తరాది ఎగుమతిదారులు ఇక్కడ మండల ఎగుమతుల వలహా సంఘంవారి సమావేశంలో వెల్లడించారు.

చైనావారు వ్యాపార నియమాలను పాటించడంగాని, మరి ధరలను నిర్ణయించడంలో సబబుగా ప్రవర్తించడం లేదని వారు తెలియచేశారు.

కొద్దికాలంలోనే చైనా వారి వస్తువులు గిరాకీ తగ్గుతుందని వారి ధరలకు రాజకీయ ప్రయోజనాలు కారణాలని, సలహాసంఘం అధ్యక్షుడు శ్రీ. రవీంద్రనాథ్ చెప్పారు. మామూలుగా వ్యాపారం సాగేవరకు వేచివుండవలసిందిగా సలహాచెప్పారు.

కొత్తగా స్వాతంత్ర్యంపొందిన రాజ్యాలను వెన్నుపోటు పొడవడానికి చైనావారు వ్యాపారాన్ని ఒక రాజకీయ సాధనంగా తీసుకొన్నారని చెప్పారు.

హిందీ టెస్టులలో ఉత్తీర్ణులైన ప్రభుత్వోద్యోగులకు ఆర్థిక సహాయం చేయడం ద్వారా తగుప్రోత్సాహం మిత్వాలని దక్షిణ భారత హిందీ ప్రచారసభ కేరళ బ్రాంచివారు రాష్ట్రప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినట్టు వార్త.

కలకత్తా తమిళ రచయితల సంఘం ప్రచురించిన నాల్గు తమిళ సాహిత్య సంపుటాలను మొన్న న్యూఢిల్లీలో కార్యదర్శి శ్రీ పి ఎన్. త్యాగరాజన్ ప్రధాని శాస్త్రికి బహూకరిస్తున్న దృశ్యం

అతివాద కమ్యూనిస్టుల పీడుదల సమస్య

తిరువేంద్రంలో ప్రధాని శాస్త్రి వివరణ

కేరళ ఎన్నికలలో వారు గెలుపొందినట్టయితే పరిశీలించవలసివుంటుందని వెల్లడి

తిరువేంద్రం, ఫిబ్రవరి 2—

కేరళలో నిర్బంధంలో వున్న అతివాద కమ్యూనిస్టులు ఎన్నికలలో గెలుపొందినట్టయితే, వారిని విడుదల చేసే విషయం తరువాత పరిశీలించవలసి వుంటుందని, ఆ వ్యవహారాన్ని హోం మంత్రి చూస్తారని ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రి నిన్న ఇక్కడ చెప్పారు.

అతివాద కమ్యూనిస్టులు ఎన్నికలలో గెలుపొందితే వారిని విడుదల చేస్తారా అని ప్రధాని శాస్త్రిని నిన్న ఇక్కడ ఎన్నికల సభ వెళ్ళబోయే ముందు విమానాశ్రయంలో పత్రికా విలేకరులు ప్రశ్నించారు. శ్రీ శాస్త్రి బదులు చెబుతూ అది ఊహించవలసిన ప్రశ్న అన్నారు.

మరొక ప్రశ్నకు ప్రధాన మంత్రి సమాధానమిస్తూ అతివాద కమ్యూనిస్టు పార్టీని నిషేధించే విషయం ప్రభుత్వం ఇంకా యోచించలేదని అన్నారు. త్రివమయిన అభియోగాలు వున్న మీద అతివాద కమ్యూనిస్టులను జైళ్ళలో పెట్టినట్టు శ్రీ శాస్త్రి వివరించారు.

అది చాల తీవ్రమయిన విషయమని విలేకరులు పేర్కొన్న విషయాలు తాము జాగ్రత్తగా పరిశీలించవలసి వుందని, ముందు జరుగవన్నవన్నిని కలదృష్ట్యా చర్య అయినా తీసుకోడానికి ముందు అన్ని విషయాలు పరిశీలించవలసివుంటుందని శ్రీ శాస్త్రి అన్నారు.

కేరళలో అతివాద కమ్యూనిస్టుల ప్రభుత్వాన్ని ఏర్పాటుచేస్తే కేంద్ర ప్రభుత్వం వైఖరి ఏమిటని అడుగగా ఆ ప్రశ్నకు సమాధానమివ్వతలచలేదని ప్రధానమంత్రి చెప్పారు.

ఎన్నికలముందు తాను మరొకసారి కేరళ పర్యటించాలని అనుకొనడంలేదని శ్రీ శాస్త్రి తెలిపారు.

అధికోత్పత్తి సాధన

వ్యవసాయంలోగాని లేదా పరిశ్రమలలోగాని ఉత్పత్తి పెంచడం ముఖ్యమని ప్రధాని శాస్త్రి నిన్న ఎర్నాకులంలో మాట్లాడుతూ, ఉద్బోధించారు. అధికోత్పత్తి సాధించవట్టయితే ద్రవ్యోల్బణ పరిస్థితి నెదుర్కొనవలసి వుంటుందని హెచ్చరించారు.

ప్రణాళికా లక్ష్యాల సాధనకు ప్రతిఒక్కరు కృషిచేయాలని శ్రీ శాస్త్రి చెప్పారు. ఫ్యాక్టరీలలో కార్మికులు అధికోత్పత్తికి కృషిచేయాలని, సమ్మెలకు దిగరాదని ప్రధాన మంత్రి హితవు చెప్పారు.

కేరళ అభివృద్ధి గురించి ప్రస్తావించి చతుర్థ ప్రణాళికలో ఇక్కడ పబ్లిక్, ప్రయివేట్ రంగాలలో పెక్కు పరిశ్రమలు స్థాపించవలసివుందని శ్రీ శాస్త్రి తెలిపారు.

నవభారత నిర్మాణ కృషిలో ప్రజలు కొన్ని ఇబ్బందులను ఎదుర్కొనవలసి వుంటుందని, అయితే వాటిని అధిగమించాలని శ్రీ శాస్త్రి ఉద్బోధించారు.

ప్రతిపక్షాలు ప్రభుత్వాన్ని విమర్శించే హక్కు వున్నదని, దేశంవల్ల వారి బాధ్యతలు వున్నాయని ప్రధానమంత్రి అన్నారు. ప్రతిపక్షాలు దేశాన్ని అల్పంగా చిత్రిస్తున్నందుకు శ్రీ శాస్త్రి విచారం వెలిబుచ్చారు.

దేశం పురోగమించడానికి కొత్త సాంఘిక వ్యవస్థ నిర్మాణానికి మంచి వాతావరణం నెలకొనడం ముఖ్యమని శ్రీ శాస్త్రి వివరించారు.

కష్టిష్టమయిన కార్యక్రమంలో నష్టమయితే ఏ ప్రతిపక్షం కూడా మంచి చేయజాలదని అన్నారు.

ప్రభుత్వాన్ని తుయ్యబట్టడమే ఎస్. ఎస్. పి, విధానమని ప్రధాన మంత్రి విమర్శించారు.

స్వతంత్ర పార్టీకి ప్రజల నుంచి తగినవిధంగా నిధులు లేవని, జనసంఘం కేరళ ఎన్నికలలో పాల్గొంటున్నామనే పేరు కోసం పోటీ చేస్తున్నదని ప్రధాన మంత్రి పేర్కొన్నారు.

కమ్యూనిస్టు పార్టీని గురించి ప్రస్తావించి వారికి సంఘర్షణలలో నిశ్వాసమున్నదని కాంగ్రెసు పార్టీకి శాంతియుత పద్ధతులలో సమ్మకం వున్నదని ప్రధాన మంత్రి చెప్పారు.

దేశంలో క్లిష్టపరిస్థితిని పృష్ఠించడానికి కమ్యూనిస్టుపార్టీ గత రెండేండ్లలోను పెక్కుసార్లు అవకాశం తీసుకు రావడానికి యత్నించినదని ప్రధానమంత్రి ఆరోపించారు. అయితే ప్రజలు వారివెనుక లేనందున వారి పాచికలు పారలేదని ప్రధాని వివరించారు.

కమ్యూనిస్టులు ఇతర దేశాలపై ఆధారపడి వున్నందున తమ స్వంత విధానాలను రూపొందించుకోలేరని శ్రీ శాస్త్రి వక్కాణించారు.

కమ్యూనిస్టు పార్టీలోని చైనా అనుకూల వర్గం గురించి ప్రధానమంత్రి ప్రస్తావించి భారతదేశంపై చైనా దురాక్రమణ గురించి చైనామనగా ఇండియాను విమర్శించే వర్గం దేశంలో వుండడం దురదృష్ట కరమని చెప్పారు.

వారు చైనా తప్ప గర్హించడం గాని చైనా జరిపిన దురాక్రమణ ఇండియాగాని ఒక్కమాటయినా అనడం తానెన్నడూ విన లేదని శ్రీ శాస్త్రి పేర్కొన్నారు. చైనా దురాక్రమణ జరిపిందనే విషయం అతివాద కమ్యూనిస్టులు ముందుగా గుర్తించాలని శ్రీ శాస్త్రి చెప్పారు. దురాక్రమణ జరిపిన ప్రాంతం చైనా ముందు భాగేనని వెల్లాలని అతివాద కమ్యూనిస్టులు ముందు చైనాకు చెప్పాలని శ్రీ శాస్త్రి పేర్కొన్నారు.

కమ్యూనిస్టులు కేరళ ఎన్నికలలో పోటీ చేస్తున్నప్పటికీ ప్రజాస్వామ్య పద్ధతులలో వారికి విశ్వాసం లేదని ప్రధాన మంత్రి వివరించారు.

కేరళలో సుస్థిర ప్రభుత్వం స్థాపించగల రాజకీయ పక్షం కాంగ్రెస్ ఒక్కటేనని శ్రీ శాస్త్రి వక్కాణించారు.

కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్ కూడా ఈ సభలో ప్రసంగిస్తూ తరచు ఎన్నికలు జరగడంవల్ల కేరళ అభివృద్ధి దెబ్బ తిన్నదని అన్నారు. రాష్ట్రంలో సుస్థిర ప్రభుత్వం అవసరమని కాంగ్రెస్ అధ్యక్షుడు పేర్కొన్నారు. కాంగ్రెస్ అధిక సంఖ్యా బలంతో గెలుపొందడానికి కృషి చేయవలసిందిగా శ్రీ కామరాజ్ విజ్ఞప్తి చేశారు.

ప్రధాని శాస్త్రి కాలికట్ రాక

కాలికట్, ఫిబ్రవరి 2 — ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి నేటి ఉదయం ఇక్కడకు వచ్చారు. రైలు స్టేషన్‌వద్ద ఆయనకు ప్రజలు ఘన స్వాగతం ఇచ్చారు. శ్రీ శాస్త్రి "టూరిస్ట్" బంగళాకు వెళ్ళారు.

మూడు మైళ్ళ మార్గంలో రోడ్డుకు ఇరువైపులా ప్రజలు బారులుదీరి హర్షధ్వానాలు చేశారు.

(1 వ పేజీ తరువాయి)

సోషలిస్టు పార్టీతో నిన్న తెగతెంపులు చేసుకున్న తర్వాత పి. ఎస్. పి. తిరిగి ప్రత్యేక పార్టీగా అవతరించింది.

పి. ఎస్. పి. కోశాధికారిగా శ్రీ పవన్ మెహతా, శ్రీ యుతులు శరద్‌కుమార్, సురేంద్రమోహన్, ఎం. ఆర్. దండావతేలు సంయుక్త కార్యదర్శులుగాను ఎన్నికయ్యారు, జమ్మూ-కాశ్మీర్‌లో పి. ఎస్. పి. కార్యకలాపాలమహదవకాశేంచడానికి ఈ క్రిందివారితో ఉపసంఘాన్ని ఏర్పాటుచేశారు. శ్రీయుతులు నర్‌పాయ్ (కన్వీనర్) కామత్, వహీద్ అన్సారీ, ఫ్రజ్ మోహన్‌తుఫాన్, సర్దార్ హరిభజన్ సింగ్ (సభ్యులు)

నిన్న జరిగిన జాతీయ కార్యవర్గం సమావేశంలో పి. ఎస్. పి. కేంద్ర పార్లమెంటరీ బోర్డుకు ఈ దిగువ వారిని ఎన్నుకొన్నారు.

శ్రీయుతులు ఎన్. జి. గోరే, కామత్, త్రిలోకసింగ్, ప్రేమ్ భాసిన్, ఎస్. ఎస్. ద్వివేదీ, వహీద్ అన్సారీ.

మెదక్ మండలం అడవుల అధికారులు

నేర పరిశోధనలో నేర్పుకు నగదు బహుమతులు

("ఆంధ్రజ్యోతి" వ్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 2— అడవులకు సంబంధించిన నేరాలను పరిశోధించడంలో అద్భుతమైన సేవ చేసినందుకు మెదక్ మండలం అటవీశాఖ అధికారి శ్రీ ఎన్. జయరాం రివల్డిక్ ధనం రోజున మెదక్ మండలంలో పనిచేస్తున్న ఈ దిగువ అధికారులకు నగదు బహుమతులు పంచిపెట్టారు.

శ్రీయుతులు కె. బుచ్చిరాంరెడ్డి రేంజ అధికారి (నర్సాపూర్) పి. శ్రీనివాసరావు ఫారెస్టర్ (ఇబ్రహీంపట్నం) కె. రంగయ్య పి కృష్ణారెడ్డి, ఎం. ఎ, జబ్బార్ ఎస్. డి. ఫారెస్టర్లు (నర్సాపూర్) అహమ్మదాలీ ఎస్, డి. ఫారెస్టుగార్డ్ (నర్సాపూర్) మహమ్మద్ అక్బర్ ఎస్. జి (కన్వరం) పి రామమూర్తి ఎస్. డి. ఫారెస్టు గార్డు (మెదక్) మహమ్మద్ ముజీరుద్దీన్ ఎస్. డి. ఎస్. జి (మెదక్)

మద్దికెరలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం

'కేర్' సంస్థవారిచే ఏర్పాటు

("ఆంధ్రజ్యోతి" వ్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 2— కర్నూలు జిల్లా మద్దికెరలో జనవరి నెల మొదటితేదీ నుంచి పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్నం భోజనాలు తిరిగి ప్రారంభించినట్టు "కేర్" సంస్థ ఫీల్డు ఆఫీసర్ శ్రీ ఫ్రాంక్ ప్రభాకర్ తెలియచేస్తున్నారు.

"కేర్" సంస్థవారు సరఫరాచేసే భోజనాన్ని తమపిల్లలు తినడానికి అంగీకరించవలసిందిగా పి. టి. ఎ. సమితి అధ్యక్షులు, గ్రామపెద్దలు తల్లిదండ్రులను ఒప్పించడానికి కృషిచేశారు. ఇంతకు ముందు జరిగిన ఘోర ప్రమాదం ఇంకా గ్రామస్తులు మరిచిపోలేదు వంటశాలలో వంటవాళ్ళనుమార్చివేశారు. అందువల్ల తల్లిదండ్రులు అంగీకరించే అవకాశం కలిగింది.

మధ్యాహ్న భోజనంలో ఉప్మా, పాలు ఇస్తారు. వీరిని పి. టి. ఎ. సమితి అధ్యక్షులుగాని ముందుగా రుచి చూస్తారు. మొదటి నాలుగు రోజులు ప్రధానోపాధ్యాయులను గ్రామస్తులు ఈ మధ్యాహ్న భోజన కార్యక్రమం నిలుపుదల చేయవలసినదని కోరినా ప్రస్తుతం ఇది కొనసాగుతూనేవుంది.

లావోస్ పరిస్థితి

అదుపులో వున్నదని ప్రధాని సౌవన్న ప్రకటన

వియన్‌టియాన్ ఫిబ్రవరి 2— లావోస్‌లో పరిస్థితి ప్రభుత్వం అదుపులో వున్నదని, మొత్తం సాయుధ దళాలు ప్రభుత్వం అధీనంలోనే కలవని లావోస్ ప్రధాని ప్రిన్స్ సౌవన్న ఫామా నిన్న ప్రకటించారు.

కొంతమంది వైరికాధికారుల తిరుగుబాటు తర్వాత ప్రధాని సౌవన్న పైప్రకటన చేశారు.

"తిరుగుబాటు చేసిన వైరికోద్యోగులు" తమ లక్ష్యాలను చేరుకొనలేకపోయారని, వారందరూ ప్రభుత్వానికి లొంగిపోయారని ప్రిన్స్‌సౌవన్న చెప్పారు, వియన్‌టియాన్‌నుంచి తిరుగుబాటుదారులు ఉపసంహరించుకొన్నారని కూడా ప్రధాని చెప్పారు. తిరుగుబాటు దారుల లక్ష్యాన్ని గురించి రాజకీయ వర్గాలవారు పృష్టంగా చెప్పలేపోతున్నారు. ఈతిరుగుబాటు ఆకస్మికంగా జరిగినదని, దానిపై ఎట్టి రాజకీయప్రభావం లేదని వారు భావిస్తున్నారు.

పదహారు మందితో కూడిన రివల్టిక్ సత్యాగ్రహుల 28 వ జట్టు ఫిబ్రవరి ఒకటవ తేదీన మునిసిపల్ ఆఫీసులో ప్రవేశించడానికి యత్నించినప్పుడు కిష్టడీలోకి తీసికొనబడినట్టు గుల్బర్గా వార్త.

విశాఖపట్నంలో హిందీ వ్యతిరేక ఆందోళన

అయిదు రోజులపాటు కళాశాలలను మూసివేయడానికి నిర్ణయం

విశాఖపట్నం, ఫిబ్రవరి 2— ఆంధ్ర విశ్వవిద్యాలయం అధికారులు ఇక్కడి కళాశాలలను నిన్నటినుంచి అయిదు రోజుల పాటు మూసివేయాలనే విద్యార్థుల కోర్కెను అంగీకరించారు.

హిందీని అధికార భాషగా ప్రవేశపెట్టడంవల్ల తమ వ్యతిరేకతను తెలియజేస్తూ విద్యార్థులు గత 29 నుంచి సమ్మె చేస్తున్నారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ, కె. బ్రహ్మానందరెడ్డిని కలసికొని హిందీ పట్ల తమవ్యతిరేకతను తెలియజేస్తూ, ఇంగ్లీషును అధికార భాషగా కొనసాగించవలసిందిగా కోరడానికి అయిదుగురు సభ్యులతో కూడిన రాయబార వర్గాన్ని పంపడానికి అనుగుణంగా తరగతులు రద్దు చేయవలసిందిగా విద్యార్థి ప్రతినిధులు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులను కోరారు.

ఉపాధ్యక్షులు వీరి కోరికను అంగీకరించారు.

ఉపాధ్యాయులు, ప్రొఫెసర్లు హాజరవుతారు.

హైకోర్టు న్యాయవాదుల సంఘం తీర్మానం

మద్రాసు, ఫిబ్రవరి 2—కేంద్రప్రభుత్వం వారు హిందీని అధికార భాషగా చేయడం పట్ల తమ అసమ్మతిని వెలిబుచ్చుతూ మద్రాసు హైకోర్టు న్యాయవాదుల సంఘంవారు నిన్న తీర్మానం చేశారు.

హిందీని అధికార భాషగా చేయడం దక్షిణాదివారి ప్రయోజనాలకు వ్యతిరేకంమాత్రమే కాకుండా వారి సంస్కృతి, భాష, ఆత్మగౌరవాలకు అవమానకరమనికూడా వీరు పేర్కొన్నారు.

హిందీ వ్యతిరేక ప్రదర్శనలలో పోలీసుల కర్యలపై విచారణ జరిపేందుకు రిటైర్డు హైకోర్టు న్యాయమూర్తిని నియమించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని వీరు కోరారు.

పోలీసుల చర్యలకు అక్రమంగా గురి అయి గాయపడిన విద్యార్థులకు నష్టపరిహారం ఇవ్వాలనికూడా వీరు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

ఈ తీర్మానాల ప్రతులను ప్రధానమంత్రికి, రాష్ట్ర ముఖ్యమంత్రికి, రాష్ట్రహోంమంత్రికి అందచేయాలని తీర్మానించారు.

హిందీ అధికారభాషగా ప్రకటించినందుకు తమిళుల అపోహలు

—విచారకరమని ఆచార్య భావే ప్రకటన

వార్ధా, ఫిబ్రవరి 2 —

హిందీ అధికార భాషగా ప్రకటించినందుకు, తమిళనాడువంటి అభ్యుదయ భావాలుగల ప్రాంతంలో ప్రజలు అపార్థం చేసుకొనడం విచారకరమని భూదానోద్యమ నాయకుడు ఆచార్య వినోబాభావే పేర్కొన్నారు.

ఆచార్యభావే నిన్న ఇక్కడొక "ఇంటర్వ్యూ"లో మద్రాసులో జరుగుతున్న హిందీ వ్యతిరేక ఆందోళన గురించి ప్రస్తావించారు.

హిందీ దేశ అధికార భాషగా ప్రకటించి కేంద్రప్రభుత్వం పొరపాటుగాను తప్పు చేయలేదని ఆచార్య భావే వివరించారు. రాజ్యాంగ రీత్యా అవసరమయినది మాత్రమే జరిగిందని ఆయన చెప్పారు.

హిందీ అధికారభాష కావడంవల్ల ఇతర ప్రాంతీయ భాషల అభివృద్ధికి అంతరాయం కలుగబోదని ఆచార్యభావే అన్నారు. అవసరమయినంతవరకు ఇంగ్లీషు కొనసాగుతుందని ఆయన చెప్పారు.

హిందీ అధికార భాషగా ప్రకటించాలనే నిర్ణయం, ఇంగ్లీషును ప్రతిపక్షించాలనే ఉద్దేశంతో, జరగలేదని ఆయన వివరించారు.

హిందీయేతర ప్రాంతాలలో ప్రజలు ఉద్యోగాలు పొందడానికి ఈచర్య అవరోధంకాదని ఆచార్య భావే వివరించారు. శాంతియుత పద్ధతులద్వారా ఈ అపోహలు తొలగగలవని ఆచార్యభావే అభిప్రాయం వెలిబుచ్చారు.

సైనికదళాలలో విద్యాబోధన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2— సైనిక దళాలకు విద్యాసంబంధాలలోనేగాక, శిక్షణను కూడా హిందీలో ఎక్కువగా బోధిస్తున్నట్టు తెలియచ్చింది. డ్రిల్, వ్యాయామ శిక్షణ, ఆయుధాలు, ఉపయోగించడంలో శిక్షణ కూడా హిందీలో జరుగుతున్నట్టు తెలుస్తున్నది.

హిందీ అధికారభాషఅవడానికి ముందుగానే సైనిక దళాలలో హిందీ తరగతులు నిర్వహించారు. సైనికాధికారులు హిందీ ప్రాథమిక పరీక్షలో కృతార్థులు కావలసిన అవసరంవుంది.

వైమానిక దళాధికారులకు అరు నెలలకు ఒకపర్యాయం హిందీ ప్రాథమిక పరీక్షను నిర్వహించబడుతున్నాయి.

హోంమంత్రిత్వ శాఖ నిర్వహిస్తున్న హిందీ బోధన పథకం రక్షణ మంత్రిత్వశాఖలోని పౌర ఉద్యోగులకు కూడా వర్తింపచేశారు.

దినవాక్యం

"హిందీ వ్యతిరేకత"

"ఆంధ్రజ్యోతి" గత నెల 29 వ తేదీ సంపాదకీయంలో పైప్రతీకగా క్రిందట సంపాదకీయం వ్రాశారు అది శ్రద్ధతో చదివాను మీ దృక్పథం భేదమోదాల సంపుటిగా వుంది.

మనదేశంలో 14 భాషలు - అన్నీ ప్రాంతీయాలే - వున్నవి. సంస్కృతం వున్నది. ఇంగ్లీషు వున్నది. మొత్తం ముఖ్య భాషలు 16 భాషలలో 14 ప్రాంతీయ భాషలూ జాతీయ భాషలు; అవే దేశీయ భాషలు. "దేశ భాషలందు దేశగు లెన్న" గావచ్చు. మొహంజదారో - హరప్ప త్రవ్వకాలలో వెలువడిన ద్రావిడ "లిపి-భాష" 4 500 సంవత్సరాలకు మించిన వయస్సుతో, అత్యంత ప్రాచీనమైన భాష కావచ్చు. హిందీ భాష రెండు రాష్ట్రాలలో మాట్లాడే భాష కావచ్చు. అంతమాత్రానే అధికారాలన్నీ ఆ యా భాషలకు రావు

మీ రన్నట్టు హిందీ కూడా ప్రాంతీయ భాష మాత్రమే.

మా దృష్టిలో సంస్కృతం, ఇంగ్లీషు కూడా జాతీయ, దేశీయ భాషలే. దేశంలో చాల తక్కువ మందికి తెలిసినా, కొంత ముఖ్య ప్రాచీన వాఙ్మయం కల భాష సంస్కృతం. దేశంలోని పిల్లలందరకు తెలిసినభాష ఇంగ్లీషు. భాషలలో "పరభాష" "భారతీయ భాష" అనివుండవు, భాషలను ఎన్నిటినైనా నేర్వవచ్చు.

కాని ఒక భాషను మనం అధికార వనులకు వాడుకోవలసివున్నది. కొన్నిదేశాలు రెండు మూడు భాషలను కూడా అధికార భాషలుగా వాడుకొంటున్నవి.

మనం ఇంగ్లీషును నేటివరకు అధికార భాషగా వాడుకొంటున్నాము. ఇప్పటికి - 15సంవత్సరాలకు - హిందీ- పెరిగిందిలేదు. హిందీని 1921 నుంచి ఆ యా ప్రాంతాలలో ప్రచారంచేస్తూ, "త్రైభాషా ప్రణాళిక" పేర విద్యార్థులకు దక్షిణాదిన, బెంగాలులో, మహారాష్ట్రంలో, పంజాబ్‌లో బోధిస్తున్నారు. ఉత్తరప్రదేశ్, బీహారులో మూడవ భాషగా బడులలో నేర్పడంలేదు. ఎందువల్ల? అది దక్షిణాది భాష కావటమే కావచ్చు. ఉత్తరాది వారికి దక్షిణాదిభాష నేర్చుకొనడానికి "అహం", "అడ్డగోల"అడ్డం వస్తున్నవా? లేకపోతే, త్రైభాషా ప్రణాళిక పట్టి మోసమా?

కాగా, ఇంగ్లీషును తీసివేయకుండా, అనవసరకాలం వాడుకుంటూ, హిందీ పెరిగిన తర్వాత ఇతర రాష్ట్రాలలో ఒకటి, రెండు తరాలు నేర్చినవారా అని, హిందీని అప్పుడు బలవంతంగా అధికార భాష చేసుకుంటే, దేశ ఐక్యతకు కూడా శ్రేయోదాయకంగా వుండేది

అకాలంగా ఇలా హిందీని అధికారభాషగా ప్రవేశపెట్టడం, ఇంగ్లీషును "పరభాష"గా తీసివేయడం, భాషా సామ్రాజ్యవాదులు దాదాగా వుంది. అ దాదిని ప్రతిఘటించాలి.

మాటలతో అంటే "మా రాష్ట్రం హిందీని ఆహ్వానించింది' అని మంత్రులే అంటున్నారు. చేతలలో అంటే మద్రాసులో మాదిరి అవుతుంది.

మద్రాసులో ప్రతిఘటించి నడుస్తున్నది. నిజమే! మన ప్రభుత్వ మన స్వత్వం ఎలా మారింది అంటే పొట్టి శ్రీరాములు ఆత్మాహుతి చేసినా చలించక లూటీలు జరిగితే కదిలి, ప్రకటనలు చేస్తుంది. అది గ్రహించి, లోకం కొత్తమార్గాన్ని, తప్పుడుమార్గాన్ని చూస్తుంది. చూస్తే, కారణం ప్రభుత్వపు లోపాలే విధానాలేగాని, వేరు కాదు.

హిందీ భాషావాదుల ద్వేషభావానికి కారణం ఏమిటి? రాజేంద్రప్రసాద్ వంటి పెద్దలున్నట్టు "హిందీ రాని రాష్ట్రాలు కోరినదాకా హిందీ ప్రవేశపెట్టవద్దు"

చైనా ఆటంబాంబు దృష్ట్యా దేశైక్యత ప్రధానంగదా! అట్టియెడ, భాషోన్మాదుల దుస్తంత్రాలకులోనై, ఒక ప్రాంతీయ భాషమాత్రమే అయిన హిందీని, అధికారభాషగా, ఏకైక రాష్ట్రభాషగా రుద్దడం మంచిదికాదు.

ఆంధ్ర శాసనసభ్యుడు సుబ్బారెడ్డిగారు, రూరల్ విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు పుల్లారెడ్డిగారు విజ్ఞతా పూర్వక ప్రకటనలు చేశారు.

ఇప్పుడు అధికార భాషలో పాలన చేసే వారందరికీ హిందీరాదు. అందువల్ల వృధా వ్యయం కలిగి పాలనలో దక్షత పోవడం తథ్యం. తరవాత ప్రాంతీయతలు మీరి దేశీయైక్యతకు భంగం రావడం తథ్యం. కొన్నాళ్ళు ఆగితే మునిగిపోయే హిందీ భ్యాంకులేదు. ఎందుకు ఆగక, ప్రజలందరకూ

చతుర్థ ప్రణాళిక వ్యవసాయ పథకాలు

వచ్చే మార్చిలో వివరంగా చర్చలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2— చతుర్థ ప్రణాళిక వ్యవసాయ కార్యక్రమాలను గురించి ప్లానింగ్ కమిషన్లో, కేంద్ర మంత్రివర్గ శాఖలతో, రాష్ట్ర ప్రభుత్వాలతో మధ్య వచ్చే మార్చి, ఫిఫ్టీన్ నెలలో వివరంగా చర్చలు జరుగనున్నవి.

నేటికిక్కడ జరిగిన జాతీయాభివృద్ధి మండల వ్యవసాయ, నీటిపారుదల సంఘం సమావేశంలో ప్లానింగ్ కమిషన్ వద్యుడు శ్రీ టి.టి.కృష్ణమాచారి యీ విషయాన్ని సూచించారు.

సమావేశానికి అధ్యక్షత వహించిన ప్లానింగ్ కమిషన్ ఉపాధ్యక్షుడు శ్రీ ఆశోక్ మెహతా మాట్లాడుతూ వ్యవసాయరంగంలో నూటికి అయిదువంతులు అభివృద్ధిని సాధించగలమన్న హామీ యివ్వడానికి వీలుగా వివరంగా వ్యవసాయ పథకాలను రూపొందించాలని కోరారు.

ఈ సమావేశానికి కేంద్ర ఆహార, వ్యవసాయ శాఖామంత్రి, సమాజాభివృద్ధి, సహకార శాఖామంత్రి, నీటిపారుదల, విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి, ప్లానింగ్ మంత్రి, మధ్యప్రదేశ్, మైసూరు, బీహార్, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, ఉత్తర ప్రదేశ్ వ్యవసాయ, నీటిపారుదల శాఖల మంత్రులు హాజరయ్యారు.

రాష్ట్రాలలో వ్యవసాయ శాఖల నిర్వహణ విధానాన్ని మెరుగుపరచాలని భూసార పరిరక్షణ మేలిరకం విత్తనాల పంపిణీ రైతులకు ఆర్థిక సహాయం కార్యక్రమాలను మరింత సమర్థంగా అమలుజరపాలని ఈ సమావేశంలో నిర్ణయించారు.

చిన్ననీటి పారుదల పథకాలకు వీలైనంత ఎక్కువ ప్రోత్సాహ మివ్వాలని ఈ కమిటి అంగీకరించింది. ఇందునిమిత్తం గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరా ప్రధానమని కూడా యిది భావించింది.

బావుల త్రవ్వకం, చెరువుల మరమ్మతు కార్యక్రమాలను పెద్ద ఎత్తున ప్రారంభించాలని ఈ సమావేశం అభిప్రాయ పడింది

వైద్య విద్యకు ఆర్థిక సహాయ సంస్థ

యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ పద్ధతిలో ఏర్పాటుచేయాలని సూచన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2— వైద్యవిద్యకు ఆర్థిక సహాయంచేయడానికి "యు. జి. సి." వంటి సంస్థను ఏర్పాటుచేయాలని యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ చైర్మన్ డాక్టర్ డి. ఎస్. కొఠారి నిన్న సూచించారు.

ఉన్నత వైద్యవిద్యాసంఘం అయిదవ వార్షిక మహాసభకు డాక్టర్ కొఠారి నిన్న ప్రారంభోత్సవంచేస్తూ వైద్యవిద్యకు ఆరోగ్య మంత్రిత్వశాఖ, రక్షణశాఖలు యిచ్చే నిధుల పంపిణీని ఆర్థికసహాయసంస్థ ఆజమాయిషీ చేయాలని అన్నారు.

వైద్యవృత్తిలో వున్నవారితో ఆ సంస్థ ఏర్పాటుచేయాలని డాక్టర్ కొఠారి సూచించారు. ఆ సంస్థ యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్లో భాగంగా వుండడం అవసరమని డాక్టర్ కొఠారి చెప్పారు. ఆ సంస్థ యు. జి. సి సహకారంతో స్వతంత్రంగా వ్యవహరించవచ్చునన్నారు.

ఈ ఏడు వేరుశనగ పండించే ఎకరాల విస్తీర్ణం అభివృద్ధి

7 లక్షల మేరకు వున్నట్టు ఆర్థిక, గణాంకశాఖ అంచనా

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2— దేశంలో ఈసారి 15,958,000 ఎకరాలలో వేరుశనగ పండించబడుతున్నదని ఆర్థిక గణాంక డైరెక్టర్ కార్యాలయం వారు అంచనా వేశారు. 1963-64 సంవత్సరంలో 15,254,000 ఎకరాలలో వేరుశనగ పండించబడింది. అంటే ఈ ఏడాది అభివృద్ధి 4.6 శాతం. 744,000 ఎకరాలలో అదనంగా వేరుశనగ పండించబడుతున్నది. ఈ అభివృద్ధి గుజరాత్, ఉత్తర ప్రదేశ్, రాజస్థాన్, పంజాబ్‌లలో కానవచ్చింది. ఇందుకు కారణం విత్తనాలనాటే కాలంలో వాతావరణం అనుకూలంగా వుండడమని తెలుస్తున్నది.

ఆంధ్ర యూనివర్శిటీ డిగ్రీ పరీక్షలు

పాతనిబంధనల బి. ఎస్. సి, బి. కాం. పరీక్షలు 1965 తో అంతం

వాల్తేరు; ఫిబ్రవరి 2— పాతనిబంధనల బి. ఎస్‌సి; బి. కాం (2 సంవత్సరములు) అభ్యర్థులకు ఒక్కఛాన్స్ మాత్రమే వున్నదని అది 1965 పెప్టెంబరులో అంతమవుతుందని ఆంధ్ర యూనివర్శిటీ అసిస్టెంట్ రిజిస్ట్రార్ శ్రీ ఎన్. కృష్ణారావు తెలియచేస్తున్నారు.

అనంతరం మిగిలిన అభ్యర్థులు నూతన నిబంధనల ప్రకారం హాజరుకావలసివుంటుంది.



జనవరి 30 వ తేదీన స్వాతంత్ర్య సమరయోధులకు మొత్తం దేశం జోహారు లర్పించింది. జాతిపిత మహాత్మా గాంధికి రాజఘాట్‌లోని ఆయన సమాధి వద్ద సైనిక లాంఛనాలతో రాష్ట్రపతి రాధాకృష్ణన్ శ్రద్ధాంజలి ఘటిస్తున్న దృశ్యమిది

బకాయివున్న దేశాల ఓటింగ్ హక్కుపై నిర్ణయం

మరికొంతకాలం వాయిదా పడవచ్చునని ఐక్యరాజ్య సమితివర్గాల వెల్లడి

జనరల్ అసెంబ్లీ సమావేశం సోమవారంవరకు వాయిదా

న్యూయార్క్, ఫిబ్రవరి 2— ఐక్యరాజ్య సమితికి బకాయివున్న దేశాల ఓటింగ్ హక్కులపై జనరల్ అసెంబ్లీలో బలాబలాలు తేల్చుకొనే సమస్య కొంతకాలంపాటు వాయిదాపడే సూచనలు కానవస్తున్నవి.

బలాబలాలను తేల్చుకొనడాన్ని కొంతకాలం వాయిదా వేయాలని సభ్యులు అభిప్రాయపడుతున్నారు.

ఇది ఇలా వుండగా జనరల్ అసెంబ్లీ సమావేశం వచ్చే సోమవారం వరకు వాయిదా పడింది. ఐక్యరాజ్య సమితి కార్యకలాపాలకు సంబంధించిన కొన్ని ప్రధాన సమస్యలపై ఎట్టి విధానాలను అవలంబించాలో సభ్యులు అంతరంగికంగా చర్చలు జరుపుకొనడానికి వీలుగా ఈ సమావేశాన్ని వాయిదా వేయడం జరిగింది.

ప్రపంచ వ్యవహారాలపై గత గురువారం నాడు చర్చ ముగిసినతర్వాత జనరల్ అసెంబ్లీ నిన్న 15 నిమిషాలపాటు మాత్రమే సమావేశమైనది.

ఆర్థిక సంక్షోభంపై మాత్రమేగాక భవిష్యత్తులో సమితి శాంతి పరిరక్షణ కార్యకలాపాలపై నిర్మాణాత్మకమైన సంప్రతింపులు జరగాలన్న దృష్టితో వచ్చే సమావేశానంతరం జనరల్ అసెంబ్లీ చాలా కాలంవరకు వాయిదా పడవచ్చునని అభిజ్ఞవర్గాలవారు వెల్లడించారు.

సమితి ప్రస్తుత ఆర్థిక సంక్షోభానికి సోవియెట్ యూనియన్ మరికొన్ని దేశాలు కాంగోలోను, మధ్య ప్రాచ్యంలోను సమితి కార్యకలాపాలకు తమ వాటాచెల్లించక పోవడం, కాంగోలో శాంతి పరిరక్షణ కార్యకలాపాలకు ఫ్రాన్సు తన వాటా చెల్లించక పోవడం ప్రధాన కారణం.

ఐక్యరాజ్య సమితి తీవ్రమైన ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నదని సమితిలో ప్రధాన కార్యదర్శి ఉథాంట్ నేడు పునరుద్ఘాటించారు.

ఈ చిక్కులు భవిష్యత్తులో సమితి శాంతి పరిరక్షణ కార్యకలాపాల నిర్వహణకేగాక ప్రపంచ సంస్థగా అది పటిష్ఠంగా పనిచేయడానికి కూడా అటంకంగా వున్నవని ఆయన అన్నారు.

సమితి ఆర్థిక సంక్షోభానికి సంబంధించిన చిక్కులు ప్రస్తుతం జరుగుతున్న జనరల్ అసెంబ్లీ 19 వ సమావేశంలోనే తొలగిందాలని సభ్యులందరూ కోరుకున్నారని ఉథాంట్ చెప్పారు.

భవిష్యత్తులో సమితి తీసికొనవలసిన చర్యలపై ఒక ఒప్పందాన్ని సాధించడానికి తాను, జనరల్ అసెంబ్లీ అధ్యక్షుడు క్వాయినిన్-సాకే శాయశక్తులా కృషిచేస్తున్నామని ఆయన చెప్పారు.

తాము ఎంతగా కృషిచేస్తున్నప్పటికీ సమితి సభ్యులలో ఏకాభిప్రాయాన్ని సాధించలేదన్న వాస్తవాన్ని తాము గుర్తించామని ఉథాంట్ అన్నారు.

స్టీవెన్సన్ ఆశాభావం

జనరల్ అసెంబ్లీ సమావేశం వారంరోజుల పాటు వాయిదా పడిన పరిణామంగా ప్రస్తుతం సమితి ఎదుర్కొంటున్న ఆర్థిక సంక్షోభం పరిష్కారం కాగలదన్న ఆశాభావాన్ని అమెరికా ప్రతినిధి స్టీవెన్సన్ వెలిబుచ్చారు.

జనరల్ అసెంబ్లీ సమావేశం వచ్చేసోమవారం వరకు వాయిదా పడిన తర్వాత ఒక ప్రకటన చేస్తూ ఆయన పై విధంగా పేర్కొన్నారు.

సాధ్యమైతే ఒక ఒప్పందంద్వారాను, లేనిపక్షంలో జనరల్ అసెంబ్లీ ద్వారాను ఐక్యరాజ్య సమితి ప్రణాళికకు సంబంధించిన సమస్య సత్వరమే పరిష్కారం కావాలని అమెరికా అభిలషిస్తున్నట్టు ఆయన చెప్పారు.

కేరళ కోస్తా ప్రాంతాలలో మొత్తం జనాభాలో రెండున్నర శాతం మంది కుష్ఠు వ్యాధిగ్రస్తులై వున్నట్టు అధికారుల పరిశీలనలో వెల్లడైనట్టు అలెప్పీ వార్త.

ఇండియా కొత్త నాయకత్వం

అయూబ్‌ఖాన్ విమర్శ

కరాచీ, ఫిబ్రవరి 2— భారతదేశపు కొత్త నాయకత్వం ఇండియా-పాకిస్తాన్ సంబంధాలను నూతన దృక్పథంతో పరిశీలిస్తున్న సూచనలేవీ తనకు కనిపించడం లేదని పాక్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ నేడు చెప్పారు.

తన రేడియో ప్రసంగంలో అయూబ్‌ఖాన్ ఈ ఉభయ దేశాల సంబంధాలను గురించి ప్రస్తావిస్తూ జమ్ము-కాశ్మీర్‌ను ఇండియాలో పూర్తిగా విలీనం చేయడానికి కొత్తగా యత్నాలు జరుగుతున్నవని, ఇలాంటి ప్రతిచర్యవల్ల కాశ్మీర్ సమస్య మరింత క్లిష్టంగా పరిణమించగలదని, శాంతియుతంగా వివాదం పరిష్కారావకాశాలు సన్నగిలగలవని అన్నారు.

ఈ చర్యను తాము గుర్తించలేమని, ప్రపంచంకూడా గుర్తించబోదని, అయూబ్ అన్నారు.

నెహ్రూ నిర్యాణం చెందిన విచార సమయంలో ఇండియాకు తాము స్నేహ, సుహృద్భావపూర్వక హస్తాన్ని అందియగా దానిని ఇండియా స్వీకరించకపోవడం తమకు ఆశాభంగంకలిగించినట్టు అయూబ్ పేర్కొన్నారు

ఈ ఉభయదేశాల మధ్య సంబంధాలను ఇండియా కొత్త నాయకత్వం నూతన దృక్పథంతో పరిశీలించగలదని తాను ఆశించానని అలాంటి సూచన ఏదీ యింతవరకు కానరావడంలేదని ఆయన అన్నారు.

డెహరాడూన్‌లో దొరికిన తూటాలు

చైనాలో తయారైనవట

డెహరాడూన్, ఫిబ్రవరి 2— ఇటీవల భారతీయ సైనిక అకాడమీ సమీపంలో స్వాధీనమైన 95 తూటాలు చైనాలో తయారైనవని డెహరాడూన్ పోలీసులు నిన్న ధృవపరచారు.

ఈ విషయంలో పోలీసు సూపరింటెండెంట్ నిన్నొక ప్రకటన చేస్తూ ఈ తూటాలు ఒక పొదలో దొరికిన వన్నారు.

ఆ సమీపంలో మరొక పొదలో భారతీయ సైన్యానికి చెందిన మరి 48 తూటాలు కూడా దొరికినట్టు ఆయన తెలిపారు.

వాటి విషయంలో దర్యాప్తు కొనసాగుతున్నట్టు ఆయన చెప్పారు.

వరంగల్‌కు కూడా ఎల్.ఐ.సి. గృహనిర్మాణ పథకం విస్తరణ

బొంబాయి, ఫిబ్రవరి 2— 1964 జనవరి ఒకటవ తేదీన ప్రారంభించబడిన జీవితబీమా సంస్థవారి "సొంత గృహాన్ని నిర్మించుకోండి" పథకాన్ని 1965 ఫిబ్రవరి 1 వ తేదీ నుంచి అహమ్మద్‌నగర్, అలెప్పీ, బెల్గాం, డెహ్రాడూన్, గయ, జార్గపూర్, మొరాదాబాద్, పాలయంకోట్టై, పాటియాలా, ఉదయపూర్, ఉజ్జయిని, వరంగల్ పట్టణాలకుకూడా విస్తరించారు.

ఈ కేంద్రాలకు సమీపంలో ఉన్న ఎల్. ఐ. సి. అధీనులనుంచి పథకంగురించిన వివరాలను అప్లికేషనుఫారాలను పొందవచ్చును. 1965 జనవరి 1 వ తేదీన ఈ పథకాన్ని

"కేరళ ఎన్నికలు నిష్పాక్షికంగా జరుగుతాయా..."

ప్రధాని శాస్త్రికి లేఖవ్రాస్తూ అచ్యుతమీనన్ సూటిప్రశ్న

త్రిచూరు, ఫిబ్రవరి 2— కేరళ మితవాద కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ పి. అచ్యుతమీనన్ ప్రధాని శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రికి ఒక బహిరంగ లేఖవ్రాస్తూ, కేరళలో వచ్చే ఎన్నికలు నిష్పాక్షికంగా, స్వేచ్ఛాయుతంగా జరుగుతాయా అని సూటిగా ప్రశ్నించారు. వచ్చే ఎన్నికలు బహుశా అలా జరగక పోవచ్చుననే సందేహం, అతివాద కమ్యూనిస్టు నాయకులను అరెస్టుచేయడం వంటి కారణాలున్నవని ఆయన పేర్కొన్నారు.

అతివాద కమ్యూనిస్టుపార్టీ అనుసరిస్తున్న కొన్ని విధానాలవల్ల, సిద్ధాంతాలవల్ల, తన పార్టీకి ప్రమాదం సానుభూతిలేదని, కాని జనరల్ ఎన్నికలు జరిగేటప్పుడు అన్ని పార్టీలకు సమానవకాశాలు, స్వేచ్ఛ వుండాలని తాము కోరుకున్నామని ఆయన వివరించారు

అతివాద కమ్యూనిస్టుల దేశద్రోహ చర్యల గురించిన సాక్ష్యధారాలు కనుక ప్రభుత్వం వద్దవుంటే వారిని న్యాయస్థానంలో విచారించాలని శ్రీ అచ్యుతమీనన్ స్పష్టీకరించారు.

విచారణలేకుండా అతివాద కమ్యూనిస్టులను నిరవధికంగా నిర్బంధంలో వుంచడం ఎంతమాత్రం సమంజసం కాదన్నారు.

"ఆలస్యంగా అయినప్పటికి ఇప్పటికైనా ఈ తప్పిదం సవరించ బడుతుందా" అని ప్రధానిని శ్రీ మీనన్ ప్రశ్నించారు.

కేరళ ప్రజలకు తగినంతగా బియ్యాన్ని సరఫరా చేయగలమని ప్రభుత్వం హామీ ఇస్తుందా అని, ఎన్నికల అనంతరం కూడా ప్రస్తుతం ఇస్తున్నంతగానైనా బియ్యాన్ని సరఫరా చేస్తామని ప్రభుత్వంకాని, కాంగ్రెస్ కాని హామీ ఇవ్వగలవా అని ఆయన సూటిగా ప్రధానిని అడిగారు.

శ్రీ బిరేన్‌మిత్రా, శ్రీ ప్రతాప్‌సింగ్ కైరాన్‌లవంటి కాంగ్రెస్ నాయకులపై తీసుకున్న చర్యలను గురించి ప్రస్తావించి, కేరళ మాజీ ముఖ్యమంత్రి శ్రీ ఆర్. శంకర్‌పై పదేపదే ఆరోపణలు చేసినప్పటికీ ఆయనపై చర్య తీసుకోలేదని, నిజానికి వచ్చే ఎన్నికల ప్రచారంలో శ్రీ శంకర్ ప్రముఖపాత్ర వహించనున్నారని శ్రీ మీనన్ అన్నారు. "ఇప్పటికైనా ఈ ద్వంద్వ విధానానికి స్వస్తి చెబుతారా" అని ప్రధానిని ఆయన ప్రశ్నించారు.

సైప్రస్ సమస్యపై టర్కీ వైఖరికి మిత్రరాజ్యాలమద్దతు

విదేశాంగ మంత్రి ఎర్కిన్ వివరణ

అంకారా, ఫిబ్రవరి 2 — సైప్రస్ విషయంలో సమితి జనరల్ అసెంబ్లీలో టర్కీ వైఖరిని అధిక సంఖ్యాకులు బలపరుస్తున్నారని టర్కిష్ విదేశాంగ మంత్రి శ్రీ ఎర్కిన్ నిన్న సెనేట్‌లో చెప్పారు.

టర్కీ బడ్జెట్టుపై సాధారణ చర్చ సందర్భంలో ప్రసంగిస్తూ, సైప్రస్ ఒప్పందాలను ఏకపక్షంగా ఉల్లంఘించరాదన్న టర్కీ అభిప్రాయాన్ని మిత్రరాజ్యాలు బలపరుస్తున్నవని ఎర్కిన్ అన్నారు. సైప్రస్, గ్రీసుల యూనియన్‌ను సోవియెట్ విదేశాంగమంత్రి ఆండ్రీగ్రోమికో వ్యతిరేకించినారని ఆయన అన్నారు.

ప్రస్తుత రాజ్యాంగాన్ని రద్దుచేసి 1965 ఆగస్టులో ఎన్నికలు జరపాలన్న ప్రెసిడెంట్ మకారియోస్ ప్రతిపాదనవల్ల పెక్కుచిక్కులను ఎదుర్కొన వలసివుంటుందని ఎర్కిన్ హెచ్చరించారు.

ఆ ఎన్నికలలో టర్కిష్ ప్రజలు పాల్గొనబోరని, దానివల్ల సైప్రస్ విభజనకు మకారియోస్ భావ్యత వహించవలసి వుంటుందని ఆయన అన్నారు.

గాంధిధామ్, పాంబిం, వాస్కోడాగామా, మార్మగోవా, మావుకాలకుని స్తరించివున్నారు.

ప్రస్తుతం ఈ పథకం 39 కేంద్రాలలో అమలులో వుంది.

లావోస్‌పై జెనీవా సభ రాజ్యాల సమావేశం

తిరిగి ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనను బ్రిటిష్ ప్రభుత్వం పరిశీలిస్తున్నదట

లండన్, ఫిబ్రవరి 2— లావోస్ తాటస్థ్యంపై 1962 జెనీవా మహాసభ రాజ్యాలను సత్వరమే తిరిగి సమావేశపరచాలన్న ప్రతిపాదనను బలపరుస్తూ, సోవియెట్ యూనియన్ పంపిన ముసాయిదాను బ్రిటన్ పరిశీలిస్తున్నది.

1963 జెనీవా మహాసభ రాజ్యాల సమావేశాన్ని సత్వరమే ఏర్పాటు చేయాలని పాథెట్ లావో నాయకుడు ప్రిన్స్ సుపానోవాంగ్ విజ్ఞప్తి చేశారు.

దీన్ని బలపరుస్తూ సోవియెట్ యూనియన్ కడచిన మాసంలో 1962 జెనీవా మహాసభ సహాధ్యక్షులలో ఒకరైన బ్రిటన్‌కు ముసాయిదాను పంపింది.

ఈ ప్రతిపాదనను బ్రిటన్ ప్రస్తుతం పరిశీలిస్తున్నదని అధికారులు నిన్న తెలియజేశారు

1962 జెనీవా మహాసభ రాజ్యాల తిరిగి సమావేశపరచడానికి బ్రిటన్, అమెరికాలు లోగడ కొన్ని షరతులను విధించిన విషయాన్ని పరిశీలకులు జ్ఞప్తి చేస్తున్నారు.

లావోస్‌లో పటిష్టంగా యుద్ధవిరమణను అమలు జరపాలని, తటస్థ ప్రధాని ప్రిన్స్ సౌవన్న ఫౌమాను పూర్తిగా బలపరచాలని బ్రిటన్, అమెరికాలు లోగడ సూచించినవి.

రష్యా నాయకుల అమెరికా సందర్శన

ప్రెసిడెంట్ జాన్సన్ సూచనపట్ల మాస్కో సుముఖత

మాస్కో, ఫిబ్రవరి 2— అమెరికా రష్యాల మధ్య మరింత సన్నిహిత సంబంధాలు నెలకొల్పాలని అమెరికా ప్రెసిడెంట్ జాన్సన్ చేసిన విజ్ఞప్తి పట్ల రష్యా వత్రికలు నిన్న అనుకూలమైన వ్యాఖ్యలు చేసినవి.

కమ్యూనిస్టుపార్టీ పత్రిక "ప్రావ్దా"వ్యాఖ్యానిస్తూ రష్యానాయకులు అమెరికా సందర్శించాలనే అమెరికా అధ్యక్షుల సూచన పట్ల దేశంలో సుముఖభావం వ్యక్తమయినదని పేర్కొనడం జరిగింది.

దేశనాయకుల మధ్య ఈ విధమైన సంబంధాలు కీలక సమస్యలపై పరస్పరావగాహనకు తోడ్పడగలదని పేర్కొన్నారు.

త్వరలో రష్యా ప్రధాని శ్రీ కొసిగిన్ ఉత్తర వియత్నాం సందర్శించనున్నారని క్రెమ్లిన్ ప్రకటించడంతోపాటు అమెరికా అధ్యక్షుని సూచనపట్ల సుముఖభావం వ్యక్తపరస్తూ వ్యాఖ్యలు వెలువడినవి.

పోటీ ప్రపంచ సంస్థ స్థాపనకు చైనా కృషి

ప్రతిఘటనకు యుగోస్లావియా పెద్ద ఉద్యమం ప్రారంభించగలదట

బెల్‌గ్రేడ్, ఫిబ్రవరి 2— ఐక్యరాజ్య సమితిపై చైనా ప్రచారాన్ని, పోటీ ప్రపంచ సంస్థ స్థాపించడానికి అది చేస్తున్న సన్నాహాలను ఎదుర్కొనడానికి యుగోస్లావియా తటస్థ అలీన దేశాలతో కలసి పెద్దఎత్తున ప్రచారం ప్రారంభించగలదని అనుకొంటున్నారు.

శాంతి స్థాపనకు ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న కృషిని వమ్ముచేయాలని చైనా తీవ్రంగా యత్నిస్తున్నదని గట్టిగా విశ్వసించినందువల్లనే సమితినుంచి ఉపసంహరించుకొనాలన్న నిర్ణయాన్ని పునః పరిశీలించవలసిందిగా టిటో, నిరిమాన్, నాసర్‌లు మకర్జోకు సంయుక్తంగా విజ్ఞప్తి చేశారని ఇక్కడ భావించ బడుతున్నది.

మలయా తీరంలో కర్ఫ్యూ విధింపు

మొత్తం దేశంలో భద్రతా దళాల అప్రమత్తత

కౌలాలంపూర్, ఫిబ్రవరి 2— మలయా తీరంలో మలేసియా ప్రభుత్వం మొన్న విధించిన కర్ఫ్యూను వర్షం తీరానికి కూడా పొడిగించినట్టు మలేసియా రేడియో నిన్న రాత్రి ప్రకటించింది.

ఇండోనీసియా దాడిని ఎదుర్కొనే నిమిత్తం మలేసియాలో ప్రత్యేక భద్రతకు చర్యలు తీసికొనవలసిందిగా ఉత్తర్వులు జారీచేసినట్టు ప్రభుత్వ ప్రతినిధి చెప్పారు.

మలేసియాలో రేపటినుంచి నాలుగురోజులు సెలవు దినాలు కావడంవల్ల మలయాపైగాని ఉత్తర బోర్నియోపైగాని ఇండోనీసియా పెద్ద యెత్తున దాడిచేయగలదని ప్రభుత్వవర్గాలవారు భయపడుతున్నారు.

మలేసియాలో అయిదువందలమంది ఇండోనీసియన్‌లు ఖయిదీలుగా వున్నారని, వారిలో చాలామంది ఇండోనీసియన్ సైనికులని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు ప్రకటించారు.

జకర్తా సమీపంలో రైలుప్రమాదం: 1. మంది మృతి

జకర్తా, ఫిబ్రవరి 2— జకర్తాకు దక్షిణంగా నుబాంచి సమీపంలో కడచిన ఆదివారం సాయంత్రం జరిగిన రైలుప్రమాదంలో కనీసం 12 మంది మరణించారని, చాలా మంది గాయపడినారని అంటారా వార్తా సంస్థ ప్రకటించింది.

కలపతీసికొని వెడుతున్న గూడ్సుబండిపై వీరు పయనిస్తుండగా ఆదూలాలు కింద పడడంలో ఈ ప్రమాదం జరిగింది.

మంత్రుల పర్యటన

హైదరాబాద్, ఫిబ్రవరి 2— కేంద్ర ఆహార వ్యవసాయశాఖ మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం ఈ నెల అయిదవ తేదీ ఇక్కడికివస్తారు. మరురోజుఉదయం బయలుదేరి మద్రాసు వెడతారు.

• • •

రాష్ట్ర కార్మిక, రవాణాశాఖ మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి ఈ నెల మూడవ బెంగుళూరు వెళ్ళి మరురోజు తిరిగివస్తారు

కేంద్ర ప్రభుత్వం భారీ ఇంజనీరింగ్‌శాఖ మంత్రి శ్రీ టి. ఎన్. సింగ్ జనవరి 31 వ తేదీన మాట్లాడుతూ, ప్రయివేట్, పబ్లిక్ రంగాల మధ్య వివాదానికి తక్షణమే స్వస్తి చెప్పాలని విజ్ఞప్తి చేసినట్టు కాన్పూరు వార్త.

ఉత్తమ ప్రజాసేవకుడు

శ్రీ బోళ్ళ వేంకటసుబ్బారావు

[పాలకొల్లు పట్టణాభివృద్ధికి అవిరళ కృషి సల్పిన శ్రీ బోళ్ళ వేంకట సుబ్బారావు గారికి ఈ నెల రెండవ తేదీన సన్మానం సందర్భంలో దీనిని ప్రచురిస్తున్నాము —ఎడిటర్]

ఎందరో ప్రజాసేవకులు సంఘం అభివృద్ధిలోనే తమ అభివృద్ధిని చింతిన బిడీకృతమైవున్నదనే సత్యవాక్యాన్ననుసరించి తమ శక్తియుక్తులను కేంద్రీకరించి సంఘ పురోగమనమే ధ్యేయంగా అవిరళకృషి సలుపుతారు. వారిలో ఒకరు పాలకొల్లు పట్టణచరిత్రలో తన చరిత్రగా నిలబడి అరు సంవత్సరాలు కృషిచేసిన ప్రజాసేవి శ్రీ బోళ్ళ సుబ్బారావు.

శ్రీ సుబ్బారావు 1896 జూన్ ఒకటవ తేదీన జన్మించారు తండ్రి వర్వారాయుడు, తల్లి అచ్చమ్మ. పాలకొల్లు, నరసాపురం, విజయవాడలో శ్రీ సుబ్బారావు విద్యాభ్యాసం కొనసాగింది. వీరికి 16 వ ఏట 1912 లో రెడవ మేనమామ గద్దె వేంకటరత్నంగారి ఏకైక కుమార్తె వల్లిమ్మతో వివాహం జరిగింది.

శ్రీ వేంకటసుబ్బారావు 1919 లో నర్సాపురంలో జరిగిన గ్రామమున్సిఫ్ వరీక్షలో పాల్గొని అప్పటి కృష్ణా జిల్లాలో ప్రథముడుగా ఉత్తీర్ణులయ్యారు. వీరి బావగారైన గద్దె రామన్నగారినుంచి వారి తీసికొని గ్రామమున్సిఫ్ పెత్తందారీతనాన్ని చేపట్టారు. వెంటనే పంచాయతీ సభ్యులయారు. సభ్యుడుగా, దోమలు, విషజ్వరాల బారి నివారణ జరుగుతుందనే దృఢ విశ్వాసంతో మంచినీటి వసతి పథకం ఒకటి రూపొందించారు. 1921 లో కొత్తగా చేయబడిన చట్టం ప్రకారం పంచాయతీ సభ్యుడుగా, పురపాలక సంఘ సభ్యుడుగా శ్రీ బోళ్ళ సుబ్బారావు వేంకట సుబ్బారావు ప్రజాసేవా రంగంలో ప్రవేశించినప్పటినుంచీ, రైతుజనం అవసరాలను ఆలోచించసాగారు. గ్రామీణ రైతాంగంతో సన్నిహిత సంబంధాలు పెట్టుకొన్నారు. పాలకొల్లు పట్టణ పరిసర ప్రాంతాలలో వ్యవసాయాభివృద్ధికై జరిగిన కృషిలో ప్రముఖ పాత్ర వహించారు. కనుకనే 1922 నుంచి 1929 వరకు నర్సాపురం తాలూకా బోర్డు సభ్యులుగాను, 1925 నుంచి 27 వరకు కృష్ణా జిల్లా బోర్డు సభ్యులుగాను బాధ్యతలను నిర్వహించగలిగారు. జిలాబోర్డు ఉపాధ్యక్షులుగా 1933 నుంచి 1936 వరకు, అతర్వాత 38 వరకు జిలాబోర్డు సభ్యులుగాను జిల్లా ప్రజల మన్ననలను పొందారు.

1942 వ సంవత్సరంలో చరిత్రాత్మకమైన క్విట్ ఇండియా తీర్మానంతో కాంగ్రెసు ఆదేశానుసారం కాంగ్రెసు మునిసిపల్ కౌన్సిలర్స్ తమ పదవులకు రాజీనామా చేయడంవల్ల పురపాలక సంఘం పునర్నిర్మాణం గావింపబడిన 1943 మార్చి ఒకటవ తేదీన పురపాలక సంఘాధ్యక్షులని ఎన్నిక జరగగా శ్రీ బోళ్ళ సుబ్బారావు పోటీలేకుండా ఎన్నుకోబడ్డారు. ఆ వెంటనే నిరాశాలతో స్కూల్ భవనం నిర్మించారు. మాతా శిశు సంరక్షణాలయాన్ని నెలకొల్పచేశారు.

ట్రావెలర్స్ బంగాళా, పబ్లిక్ లైబ్రరీ, బస్సు స్టాండ్, మాధ్యమిక పాఠశాల (నేడు మరొక ఉన్నత పాఠశాల) నిర్మింపజేశారు. ఆ నాటికి జిల్లాలో ఎక్కడా కళాశాలలు లేవు, ఈ కొరత తీర్చడానికి పాలకొల్లు కళాశాల నిర్మింపజేయాలని తలంపుతో శ్రీ బోళ్ళ సాగించిన కృషి సఫలమైనది. అయితే పురజనుల సహకారం లోపించిన కారణంగానాడు వారి సంకల్పం సిద్ధించలేదు. అయితే ఆ తరువాత కళాశాల త్వరలోనే స్థాపించడానికి బాధ్యతతో కృషి జేసి ప్రాంతీయ తత్వాన్ని విసర్జించి జిల్లావాసుల ప్రశంసకు కర్తలయ్యారు. దరమిలా నర్సాపురంలో కళాశాల స్థాపనలో కూడా వీరు గావించిన కృషి ఘనీయమైనది.

1946 సంవత్సరంలో జరిగిన పురపాలక సంఘం నిస్వార్థ జూబిలీ ఉత్సవాలలో బోళ్ళ గావించిన కృషికి చిహ్నంగా వలలై ఐదువందల రూపాయల ఖర్చుతో వారి కంచు విగ్రహాన్ని తయారు చేయించి ఆవిష్కరింపజేయడమే గాక "పురపాలకా వతంస" అనే బిరుదును ప్రదానించి తమకు వారి ఎడల గల గౌరవాన్ని నిరూపించుకున్నారు.

పాలకొల్లులో వేంచేసిన శ్రీ క్షీరారామలింగేశ్వరస్వామి వారి దేవస్థానం మానేజింగ్ ట్రస్టీగా వీరు గావించిన కృషి చిరస్మరణీయం. 1946 జనవరి ఒకటవ తేదీ నాటికి బ్రిటిషు ప్రభుత్వం వారు వీరికి "రావు సాహెబ్" బిరుదునిచ్చి గౌరవించింది. స్వాతంత్ర్య సిద్ధి సందర్భంగా 1947 ఆగస్టు ఎనిమిదవ తేదీన బ్రిటిషు వారిచ్చిన ఆ బిరుదును వదిలివేయడం తమ దేశాభిమానాన్ని వెల్లడించుకొన్నారు శ్రీ సుబ్బారావు.

సహకార వర్తకానికి నిర్మించ బడిన, పంచదార ఫ్యాక్టరీకి ప్రారంభదశలో చేసిన ధనం వసూలు చేయడంలో శ్రీ సుబ్బారావు శ్రీ అద్దేపల్లి సహకారంతో ఎనిమిది లక్షల చేరు ధనంలో సుమారు అయిదున్నర లక్షలు వసూలుచేసి పాలకొల్లు పట్టణ పారిశ్రామికాభివృద్ధికి పునాది వేశారు.

వీరి మనస్సు ఎంత నవనీతమో మనిషి అంత నిర్మల స్వభావి. వీరి మాటలో ఎంత కరుకుదనం కానవస్తుందో కార్యసాధనలో కూడ అంతే కనిపిస్తుంది. కనుకనే ఆయన సంకల్పించిన ప్రతి కార్యక్రమం ఏ ఆటంకం లేకుండ విజయవంతం కాగలిగాయి. 68 నిండి 69 సంవత్సరం వయస్సు జరుగుకున్నది. అయినా పాలకొల్లు పట్టణంలో ఇంకా ఏవేవో నిర్మాణాలు గావించాలి అనే తపన నేటికీ వారిలో జాగ్రతగా మనుగుతోంది.

శ్రీ గోపేటి హరిహర భాస్కరరావు

దీక్షను, కృషిని దీక్షతను గుర్తించి, సబ్ కలెక్టర్, జిల్లా కలెక్టర్ సూచనపై వీరినిప్రభుత్వం పురపాలక సంఘాధ్యక్షులనిగా 1922మార్చి 27వ తేదీన నియమించింది.

పట్టణం ప్రజల ఆరోగ్యావసరాలదృష్ట్యా సదనిని చేబట్టిన వెనువెంటనే పట్టణంలో మంచినీటివసతి సరఫరా కలిగించవలసిన అవసరాన్

"హిందీ భాషావాదులు ఓర్పుతో వ్యవహరించాలి"

ప్రధాని శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి సూచన

ఎర్నాకులం, ఫిబ్రవరి 1—

హిందీ భాషను ప్రచారం చేసే విషయంలో ఆ భాషా ప్రాంతంవారు చాలా జాగ్రత్తగా వ్యవహరించాలని ప్రధాని శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి నేడు సూచించారు.

వారు వాడే భాషగాని, లేదే వ్యాఖ్యలుగాని మొత్తం దేశానికి, ముఖ్యంగా హిందీ మాతృభాషకానివారికి చిక్కులు కలిగించేవిగా వుండరాదని ఆయన అన్నారు.

దక్షిణ భారత హిందీ ప్రచారసభ కేరళశాఖ ఏర్పాటు చేసిన సభలో శ్రీ శాస్త్రి ప్రసంగిస్తూ హిందీని ఎదరిపైన బలవంతంగా రుద్దే అభిప్రాయం లేదని, అయితే త్వరితంగా ఆధునిక అభివృద్ధివరచే నిమిత్తం హిందీని హెచ్చుగా వాడుకలోకి తేవాలన్నది వాస్తవమని అన్నారు.

హిందీ మాతృభాష కాని రాష్ట్రాలు ఈ విషయంలో నెమ్మదిగానే వ్యవహరించాలని, అవి తొందరపడి ఏవర్యను గైకొనజాలవని ప్రధాని అన్నారు.

హిందీ వ్యాప్తికి కృషి చేయడానికి దానిని బాగా నేర్చుకొనడానికి ఆ భాషాప్రాంతాలవారికి పూర్తి హక్కు వున్నదని, అయితే ప్రస్తుత క్లిష్ట పరిస్థితులలో దేశ సమైక్యాన్ని కాపాడడం వీరిలో ప్రధానమన్న విషయాన్ని విస్మరించరాదని ప్రధాని ఉద్బోధించారు.

హిందీ భాషను ప్రచారంచేసే కృషిలో ప్రశిక్షణను ఎదురైన సహనాన్ని వహించవలసిందిగా ఆయన హిందీ భాషావాదులను కోరారు.

హిందీ పరీక్షలలో కృతార్థులైనవారికి ఈ సభలో శ్రీ శాస్త్రి యోగ్యతాపత్రాలను బహూకరించారు.

సభకు ఎ. బి. సి. పి. మాజీప్రధాన కార్యదర్శి శ్రీ కె. పి. మాధవన్‌నాయర్ అధ్యక్షత వహించారు.

రాజ్యాంగం నిబంధనలను పురస్కరించుకొని 1965 జనవరి 26 వ తేదీన హిందీని అధికార భాషగా ప్రకటించడం జరిగినదని, ఇక ప్రభుత్వ స్థాయిలో ప్రాంతీయ భాషను వినియోగించాలో ఇంగ్లీషును వినియోగించాలో నిర్ణయించుకొనే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలదే నని ఆయన చెప్పారు.

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలకు సంబంధించినంతవరకు ఉద్యోగాలు స్వచ్ఛందంగా హిందీని నేర్చుకోవాలని మాత్రమే సూచించబడిన దన్నారు.

హిందీని ఎక్కువగా వ్యాప్తిలోకి తెచ్చే దృష్టితో హిందీ మాతృభాష గాగల రాష్ట్రాలలో ప్రభుత్వ కార్యకలాపాలకు దానిని ఎక్కువగా ఉపయోగించాలన్న నిర్ణయం తీసికొనబడినదని ప్రధాని తెలిపారు.

ఈ సూచనను హిందీభాషేతర రాష్ట్రాలే చేసినట్టు ఆయన తెలిపారు.

హిందీ రానివారికి ఉద్యోగ నియామకాల విషయంలోగాని, ప్రమోషన్లలోగాని ఎట్టి చిక్కులు ఏర్పడబోవని ప్రధాని హామీ యిచ్చారు.

హిందీ భాషేతర ప్రాంతాలవారిలో ఇంకా ఏవైనా సందేహాలుంటే చర్చలద్వారా వాటిని తొలగించుకొనవచ్చునన్నారు.

"ఆర్థికాభివృద్ధి అత్యంత ప్రధానం"

ఇక్కడ ఏర్పాటైన పెద్ద బహిరంగ సభలో ప్రధాని శాస్త్రి ప్రసంగిస్తూ ఆర్థికాభివృద్ధి సాధనకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్య మిస్తున్నదన్నారు.

పారిశ్రామిక, ఆర్థిక రంగాలలో పురోగతిని పొందడానికే పంచవర్ష ప్రణాళికలను అమలు జరపుతున్నట్టు ప్రధాని వివరించారు.

విదేశాల సహకారంతో పెద్ద పరిశ్రమల స్థాపనకు యిప్పుడు కృషి జరుగుతున్నదని, అయితే పరిశ్రమలకు అవసరమైన యంత్రాలను మనమే తయారుచేసుకునే స్థితికి రావాలని అన్నారు.

జీవనానికి ముఖ్యావసరమైన వినియోగదారుల వస్తువులను ఉత్పత్తిచేసే పరిశ్రమలను అభివృద్ధిపరచుకొనడం కూడా అవసరమని ఆయన పేర్కొన్నారు.

పార్లమెంటు బడ్జెట్టు సమావేశం

కొత్త శాసనాల నిర్మాణానికి వ్యవధి వుండకపోవచ్చునట

న్యూఢిల్లీ. ఫిబ్రవరి 1—ఈ నెల 17 వ తేదీ నుంచి ప్రారంభం కానున్న పార్లమెంటు బడ్జెట్టు సమావేశం కేవలం ఆర్థిక విషయాలనే చర్చించగలదని. కొత్త శాసనాల నిర్మాణానికి ఈ సమావేశంలో వ్యవధి వుండకపోవచ్చునని తెలుస్తున్నది.

లోకసభ సమావేశం మే ఏడవ తేదీన కూడ జరుగుతుంది.

వివిధ మంత్రిత్వ శాఖల పద్దులపై చర్చ జరిగిన తర్వాత మే ఆయిదవ తేదీన పైనాన్సు బిల్లును ఆమోదించగలదని భావిస్తున్నారు.

జనరల్ బడ్జెట్టు ఫిబ్రవరి 27 వ తేదీ సాయంత్రం అయిదు గంటలకు ప్రవేశపెట్టబడగలదు.

రైల్వే బడ్జెట్టు ఫిబ్రవరి 18 వ తేదీన ప్రతిపాదించబడుతుంది.

రాజ్యసభ మార్చి 24 వ తేదీన వాయిదా పడి తిరిగి మేనెల ప్రారంభంలో సమావేశం కాగలదు.

ఫిబ్రవరి 17 వ తేదీ ఉదయం 11 గంటలకు ఉభయ సభల సంయుక్త సమావేశములో రాష్ట్రపతి ప్రసంగిస్తారు.

ఈ ప్రసంగంపై చర్చ లోకసభలో ఫిబ్రవరి 19, 24 తేదీల మధ్య, రాజ్యసభలో ఫిబ్రవరి 25, మార్చి మూడు తేదీల మధ్య జరుగగలదు.

రైల్వే బడ్జెట్టుపై రాజ్యసభలో ఫిబ్రవరి 22 నుంచి 24 వరకును, లోకసభలో ఫిబ్రవరి 26 నుంచి మార్చి ఎనిమిదవ తేదీ వరకు కూడా జరుగుతుంది.

కేరళ ఎన్నికలు

13 మంది ముస్లిం లీగ్ అభ్యర్థుల పోటీ

కాలికట్ ఫిబ్రవరి 1 — కేరళలో వచ్చే మార్చి నాలుగవ తేదీన జరుగనున్న మధ్యంతరపు ఎన్నికలలో పోటీ చేయడానికి రాష్ట్ర ముస్లింలీగ్ నేడు పదమూడుమంది అభ్యర్థుల పేర్ల జాబితాను ప్రకటించింది.

కోజికోడ్ జిల్లాలో పదిమంది. పాల్ఘాట్ జిల్లాలో ముగ్గురు ముస్లింలీగు అభ్యర్థులు పోటీ చేస్తున్నారు.

తమ పార్టీ కన్నూర్, కోజికోడ్ త్రిచూర్, ఎర్నాకులం, అలెప్పీ జిల్లాలలో ఒక్కొక్క స్థానంలో ఇండిపెండెంట్ అభ్యర్థులను బలపరచగలదని ముస్లింలీగ్ ప్రకటించింది.

ఈ అభ్యర్థుల జాబితాను రాష్ట్ర ముస్లింలీగ్ అధ్యక్షుడు శ్రీ అబ్దుల్ రహమాన్ బఫాకీతంగల్ విడుదల చేశారు.

తమ అభ్యర్థులను పోటీ పెట్టని స్థానాలలో కేరళ కాంగ్రెసులో ప్రతికూలవర్గం బలపడుతున్న అభ్యర్థులను, లీగుతో ఎన్నికల ఒప్పందానికి వచ్చిన ఇతర పార్టీల అభ్యర్థులను బలపరచగలమని శ్రీ అబ్దుల్ రహమాన్ తెలియజేశారు.

సాయుధులైన 30 మందిబందిపోటుదొంగలు మొన్న క్రామన్‌ఘర్ పట్టణపు శివార్లలోగల ఒక దొగ్గుగని కార్యాలయంపై దాడిచేసి అరు నేల రూపాయల సొమ్మును దోపిడీ చేసినట్టు ధన్‌బాద్‌వార్త.

కొచ్చిన్‌లో రెండవ నౌకా కేంద్రం నిర్మాణం

జపాన్ సంస్థతో ఒప్పందం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1— కొచ్చిన్‌లో రెండవ నౌకా నిర్మాణ కేంద్రం స్థాపనకు నేడు భారత ప్రభుత్వానికి, జపాన్‌కు చెందిన మిత్సుబిషి భారీ పరిశ్రమల సంస్థకు మధ్య ఒప్పందంపై సంతకాలు జరిగాయి.

మొత్తం పదికోట్ల రూపాయల ఖర్చుకాగల ఈ పథకంలోని మొదటి రెండుదశల నిర్మాణానికి ఈ ఒప్పందం వర్తిస్తుంది.

జపాన్ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మత్సుషితా నేటి సాయంత్రం పత్రికలవారితో మాట్లాడుతూ యింకా కొన్నిఅవిభక్త విషయాలపై నిర్ణయం జరగవలసి వున్నదని, ఆ తర్వాత సమగ్రమైన ఒప్పందం జరగగలదని అన్నారు.

ఈ పథకానికి ఆర్థిక సహాయం చేయడానికి తమ సంస్థ మొదటినుంచి సిద్ధంగానే వుందని, అయితే ఈ సహాయం ఏ మేరకు వుండాలన్న విషయం ప్రాజెక్టు నివేదికపై ఆధారపడి వుంటుందని ఆయన అన్నారు.

నేటి ఒప్పందాన్ని గురించి కేంద్ర రవాణా మంత్రి శ్రీ రాజబహదూర్ పత్రికా ప్రతినిధులతో సమావేశంలో ప్రకటిస్తూ ఈ ఒప్పందంవల్ల ఈ పథకానికి సంబంధించిన మొదటి రెండు దశల పనిని వెంటనే ప్రారంభించడానికి జపాన్ సంస్థకు అవకాశముంటుం దన్నారు.

ప్రాజెక్టు నివేదిక వచ్చే సంవత్సరం ఏప్రిల్ నాటికి పదుర్చించగలరని జపాన్ సంస్థ డైరెక్టర్ చెప్పారు.

కొచ్చిన్‌లో ఎంతో నౌకలను నిర్మించాలి, జపాన్ ఎంతమంది సాంకేతిక నిపుణులను అందజేయాలన్న విషయాలపంటివి యింకా అనిశ్చితంగా వున్నవని ఆయన చెప్పారు.

కేరళలో కొన్ని అనుబంధ పరిశ్రమలను స్థాపించాలని కూడా తమ సంస్థ ఆశ్రవదుతున్నట్టు ఆయన వెల్లడించారు.

ప్రధాని ప్రకటన

ఎర్నాకులం, ఫిబ్రవరి 1— కొచ్చిన్‌లో రెండవ నౌకా నిర్మాణ కేంద్రం ఏర్పాటుకు ఇండియా, జపాన్‌ల మధ్య తుది ఒప్పందం కుదిరినట్టు ప్రధాని శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి నే డిక్కడ జరిగిన ఒక బహిరంగ సభలో ప్రకటించారు.

విదేశ యాత్రికులకు ఇతోధిక సౌకర్యాలు

తగు ఏర్పాట్లు జరిపే నిమిత్తం ప్రభుత్వ రంగంలో రెండు ప్రత్యేక సంస్థల స్థాపన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1—

ఇండియాను సందర్శించే యాత్రికులకు తగిన సదుపాయాలు కలిగించే నిమిత్తం ప్రభుత్వ రంగంలో రెండు ప్రత్యేక సంస్థలను నెలకొల్పినట్టు నే డిక్కడ ప్రకటన జరిగింది.

వీటిలో ఒకదానిని "ఇండియా టూరిజం హోటల్ కార్పొరేషన్" అని పిలుస్తారు. యాత్రికులకు అనుకూలించే ప్రదేశాలలో అవసరమైనట్లు అదనంగా హోటల్స్‌ను నిర్మించేశాక్తిని ఈ సంస్థ వహించగలదు.

రెండవ కార్పొరేషన్ రవాణాసౌకర్యాలను చూడడం, విదేశీయాత్రికులకు దిగుమతి చేసిన సరకులను విక్రయించే నిమిత్తం దుకాణాలను నెలకొల్పడం వంటి ఏర్పాట్లు చేయగలదు.

యాత్రికులకు వినోద కార్యక్రమాలు ఏర్పాటుచేసే విషయాన్ని కూడా ఈ సంస్థ చూడగలదు.

కేంద్ర రవాణా మంత్రి శ్రీ రాజ్‌బహదూర్ నేడు పత్రికా ప్రతినిధులతో ప్రసంగిస్తూ విదేశీయులకు వసతి, రవాణావంటి సదుపాయాలు కల్పించడంలో యిప్పటున్న ఏర్పాట్లకు మరింత దోహదం చేయడానికే యీ రెండు సంస్థలను నెలకొల్పుతున్నట్టు పేర్కొన్నారు.

ప్రయాణేటు హోటల్ పరిశ్రమదారులకు గాని, టాప్రీలవారికిగాని వద్దనరవాలన్న అభిప్రాయం తమకు లేదని ఆయన వివరించారు.

వచ్చే మూడు సంవత్సరాలలో మొత్తం 13 ప్రాంతాలలో యాత్రికుల నిమిత్తం 2200 గదులు నిర్మించాలనికూడా సంకల్పించినట్టు బాజ్‌బహదూర్ చెప్పారు.

అవి బొంబాయి, కలకత్తా, బెంగళూరు, హైదరాబాద్, ఢిల్లీ, మద్రాసు, మధురై, భువనేశ్వర్, ఆగ్రా, హైదరాబాద్, మనాలి, వారణాసి, కోనార్ రేణు.

లావోస్‌లో తిరుగుబాటు వైఫల్యం

సౌవన్నఫౌమా ప్రకటన

వియంటియన్, ఫిబ్రవరి 1 —లావోస్ ఉపప్రధాని మితవాదవర్గం నాయకుడైన సౌవన్నఫౌమా మొత్తం సైనిక దళాలపై అధికారాన్ని హస్తగతం చేసుకొనడానికి వీలుగా ఆయనకు అనుచరులుగా వున్న కొంతమంది సైనికాధికారులు చేసిన ప్రయత్నమే ఈ తిరుగుబాటు అని సైనిక, దౌత్య వర్గాలవారు నేటిక్కడ తెలియజేశారు.

ప్రధాని సౌవన్నఫౌమా నేడు వియంటియన్ రేడియోలో మాట్లాడుతూ, ప్రభుత్వం సవరం కాలేదని, అన్ని సైనిక దళాలు తమ అధీనంలోనే కలవని చెప్పారు.

సౌవన్నఫౌమా ప్రభుత్వంలో తెగ తెంపులు చేసుకొని 1962 జెనీవా ఒప్పందాన్ని భగ్నం చేయడానికి మితవాదవర్గం ప్రయత్నించినట్టు కనిపిస్తున్నదని మాస్కో రేడియో నేడు ప్రకటించింది.)

ప్రధాని సౌవన్నఫౌమా నివాసభవనంలో నేడు జరిగిన చర్చల పరితంగా తిరుగుబాటు విఫలమైనట్టు రాజకీయ వర్గాలవారు పేర్కొన్నారు.

వియంటియన్ నగరంలో నేడు కర్ఫ్యూ విధించబడింది.

కేంద్రం ఉద్యోగాలలో రాష్ట్రాలకు కోటాలు

నిర్ణయించడానికి ఢిల్లీ సుముఖంగా వున్నట్టు మద్రాసు ముఖ్యమంత్రి వెల్లడి

మద్రాసు, ఫిబ్రవరి 1—

అఖిల భారత సర్వీసులలో ఉద్యోగాల నిమిత్తం నిర్వహించే పోటీ పరీక్షలలో హిందీని ప్రత్యామ్నాయ భాష చేసినప్పుడు, వివిధ రాష్ట్రాలకు కోటాలు నిర్ణయించడానికి కేంద్ర ప్రభుత్వం సుముఖంగా వున్నదని మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలం నే డిక్కడ తెలియజేశారు.

మద్రాసు రాష్ట్రానికి కోటాలు నిర్ణయించే సందర్భంలో, పోటీ పరీక్షలలో పాల్గొనే రాష్ట్ర విద్యార్థులకు అన్యాయం జరుగకుండా రాష్ట్ర ప్రభుత్వం తగు చర్యలు గైకొనగలదని చెప్పాడు.

డాక్టర్ సి. పి. రామస్వామి అయ్యర్ ప్రకటన

అన్నామలై యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ సి. పి. రామస్వామి అయ్యర్ నేడిక్కడ మాట్లాడుతూ, హిందీయేతర ప్రాంతాలవారి సమ్మతి లేకుండా హిందీని అఖిలభారతంగా బలవంతంగా ప్రవేశపెట్టడం జరుగదని ప్రధాని నెహ్రూ ఇచ్చిన హామీని చిత్తశుద్ధితో అమలుచేయాలని కోరారు.

డాక్టర్ రామస్వామి అయ్యర్ వారణాసి నుంచి నే డిక్కడకు తిరిగి వచ్చారు.

మద్రాసు రాష్ట్రంలోను, ప్రత్యేకించి అన్నామలై యూనివర్శిటీలోను ఇటీవల జరిగిన సంఘటనలను తాను వారణాసిలో వున్నప్పుడు పత్రికల ద్వారా తెలుసుకున్నానని, అన్నామలై యూనివర్శిటీలో జరిగిన సంఘటనలపై న్యాయ విచారణ జరుపవలసి వున్నందున వాటిపై తాను ఎట్టి ప్రకటన చేయజాలనన్నారు.

"సమైక్యంతో రాష్ట్రాభ్యున్నతికి పాటుపడాలి"

శ్రీ వి.బి. రాజు సన్మాన సభలో కాంగ్రెస్‌వాదులకు ముఖ్య మంత్రి ఉద్బోధ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 2—సమైక్యతతో పాటువడి మరింత అభివృద్ధిని సాధించడం వల్ల యింకా ఎక్కువ శ్రద్ధవహించ వలసిందిగా ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడు రాష్ట్రంలోని కాంగ్రెస్‌వాదులకు విజ్ఞప్తి చేశారు.

రోడ్డు రవాణా సంస్థ చైర్మన్‌గా నియమితులైన శ్రీ వి. బి. రాజు గౌరవార్థం పన్న సాయంత్రం యిక్కడ జెనత్ సహల్‌లో జరిగిన సభలో ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయ వాతావరణం చాలా బాగున్నదని. ఇది తనకు సంతోషం కలిగిస్తున్నదని అన్నారు.

శ్రీ వి. బి. రాజు రాజకీయాలకు స్వీకారుని తత్త్వాన్ని అనుసరిస్తారని, రాజకీయ వేత్తలందరు ఆయన వద్దతిని పాటించాలని శ్రీ బ్రహ్మానందరెడ్డి చెబుతూ రాజకీయ రంగంలో కఠినంగా వ్యవహరించడం వలికి రావన్నారు.

రాష్ట్రంలోరోడ్డురవాణాసర్వీసులమెరుగు పరచడంలో శ్రీ రాజుపై గురుతరమైన బాధ్యత వున్నదని ముఖ్యమంత్రి చెప్పారు.

శ్రీ బూర్గుల రామకృష్ణరావు తన ప్రసంగంలోగత మూడు దశాబ్దాలుగా శ్రీ రాజుతో తనకుగల సన్నిహితత్వాన్ని వివరించారు.

శ్రీ వి. బి. రాజు విశ్వాస్యత సేవకుడని ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ తిమ్మారెడ్డి అన్నారు.

తనకు జరిగిన సన్మానానికి శ్రీ వి. బి. రాజు సమాధానమిస్తూ బ్రహ్మానందరెడ్డి అసాధారణ వ్యక్తిత్వంగల ముఖ్యమంత్రి అని, ఆయన చెప్పిన దానిని కాదనడం కష్టమని అన్నారు.

అంతకు ముందు ఖాదీబోర్డు చైర్మన్ శ్రీ అవగాని భగవంతరావు శ్రీ రాజుకు స్వాగతం చెప్పారు.

ఖాదీ బోర్డు సభ్యుడు శ్రీ ఎన్. ఆర్. వెంకటేశం వందన సమర్పణ గావించారు.

అధికార భాషగా హిందీ అమలుపట్ల హైదరాబాద్‌లో హర్షం

హిందీ ప్రచార సభ వారిచే అభినందన సభ ఏర్పాటు

హైదరాబాద్, ఫిబ్రవరి 2— హిందీని అధికార భాషగా ప్రవేశపెట్టినందుకు ప్రభుత్వాన్ని అభినందించే నిమిత్తం హైదరాబాద్ హిందీ ప్రచార సభవారు జనవరి 26 వ తేదీ ఇక్కడ ఒక సభను ఏర్పాటు చేశారు.

కానసభ డిప్యూటీ స్పీకర్ శ్రీ వానుదేవ నాయక్ సభకు అధ్యక్షత వహించారు. సభ ప్రధాన కార్యదర్శి శ్రీ గోపాలరావు అప్పాంగికర్ సభికులకు స్వాగతం చెప్పారు.

న్యాయశాఖామంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ప్రసంగిస్తూ. హిందీని అధికార భాషచేయాలన్న కేంద్రం నిర్ణయాన్ని ప్రశంసించారు. హిందీవ్యతిరేకోద్యమాన్ని గమనించాడు.

హిందీ ప్రచార సభ అధ్యక్షుడు పండిత వరేంద్రజీ. డాక్టర్ రామనిరంజన్ పాండేలు ప్రసంగించారు.

డిప్యూటీ స్పీకర్ శ్రీ వానుదేవనాయక్ ప్రసంగిస్తూ. హిందీ వ్యతిరేకోద్యమానికి రాజకీయ ప్రయోజనాలను సాధించడమే లక్ష్యం అని అన్నారు.

అంజుమాన్ - తరక్కి - ఉర్దూ తరపున మౌల్వీ హనీఫ్-ఉల్ - రహ్మాన్ అభినందనలు తెల్పుతూ, ఉర్దూకు సన్నిహితమైన భాష హిందీ అధికార భాష కావడం ముదావహం అని అన్నారు. దేశంలోని వివిధ ప్రాంతాలలో నివసిస్తున్న భాషలు ఉన్నప్పటికీ భారతదేశ ఐక్యత అవిచ్ఛిన్నమైనదని పేర్కొన్నారు. రాజ్యాంగాన్ని అమలుజేసిన తక్షణమే హిందీని అధికారభాషచేసి వుండవలసింది అని అన్నారు.

మరాఠీ సాహిత్య పరిషత్తు తరపున శ్రీ బి. ఎస్. కహలేకర్ అభినందనలు తెలియజేశారు. గత వెయ్యి సంవత్సరాలలోను మహారాష్ట్రలో వివిధ అధికార భాషల హోదాలో వున్నప్పటికి మరాఠీసాహిత్యం అభివృద్ధి చెందిందని, కనుక అధికార భాషగా హిందీ చేరామటి అవకాశవల్ల మరాఠీ సాహిత్యానికి ఎటువంటి భయాందోళనలు లేవని ఆయన అన్నారు.

కేంద్ర ప్రభుత్వాన్ని అభినందిస్తూ ఒక తీర్మానాన్ని, కేంద్రంతో ఉత్తర ప్రత్యుత్తరాలు హిందీలోనే చేయమని రాష్ట్రాలను కోరుతూ మరో తీర్మానాన్ని శ్రీమతి సుశీలాదేవి పద్యాలంకృత ప్రతిపాదించారు. ఈరెండు తీర్మానాలను సభవారు ఆమోదించారు.

ప్రెసిడెంట్ రాధాకృష్ణన్, రాష్ట్ర ఆర్థిక శాఖామంత్రి శ్రీ చెన్నారెడ్డిలు పంపిన సందేశాలను సభలో చదివి వినిపించారు.

డాక్టర్ గయాప్రసాద్‌శాస్త్రి, శ్రీ పరశనాథ్ సేన్లా, శ్రీమతి శైలబాల హిందీ కావ్యగానం చేశారు.

శ్రీ గోపాలరావు అప్పాంగికర్ వందన సమర్పణ చేశారు. జాతీయ గీతాలాపనతో సభ ముగిసింది.

రాబర్ట్ మెక్‌నమారాకు అస్వస్థత

వాషింగ్టన్, ఫిబ్రవరి 2— అమెరికా రక్షణ మంత్రి రాబర్ట్ మెక్ నమారా తీవ్ర జ్వరంతో బాధపడుతున్నారని, ఆదివారం అస్పత్రిలో చేర్పడం జరిగినదని రక్షణశాఖ సహాయ మంత్రి అర్థర్ విట్సెస్టర్ విన్న ఇక్కడ చెప్పారు.

మెక్‌నమారా కడచిన శుక్రవారం నాడు అస్పత్రిలో చేరారు. ఆయనకు విన్న జ్వరం లేదు. ఆయన చాలా కాలంవరకు అస్పత్రిలో వుండవచ్చునని విట్సెస్టర్ చెప్పారు.

4.29 కోట్ల లోటుతో బీహార్ బడ్జెట్టు

అసెంబ్లీలో ముఖ్యమంత్రి శ్రీ సాహేబే ప్రతిపాదన

పాట్నా, ఫిబ్రవరి 2—

బీహార్ అసెంబ్లీలో నేడు 1965-66వ సంవత్సరానికి రాష్ట్రప్రభుత్వం బడ్జెట్టును ప్రతిపాదించారు.

వచ్చే సంవత్సరానికి 283. 69 కోట్ల ఆదాయం రాగలదని 287 98 కోట్ల అర్థ కాగలదని అంచనావేశారు. కాగా బీహారు ప్రభుత్వానికి బడ్జెట్టులో 4. 29 కోట్లవరకు లోటు వున్నట్టు వెల్లడైంది.

ముఖ్యమంత్రి శ్రీ కె. పాండే అసెంబ్లీలో బడ్జెట్టు ప్రవేశపెట్టారు.

లోటు మొత్తం ఇంకా పెరగగలదని ప్రభుత్వం వచ్చే సంవత్సరంలో తన్నుకి అర్థ చేయవలసినదాగాను కొన్ని మొత్తాలను బడ్జెట్‌లో చేర్చలేదని ముఖ్యమంత్రి సాహేబ్ తెలిపారు.

ఆ మొత్తాలన్నీకలుపుకుంటే లోటుబడుజెట్ 9.18 కోట్ల వరకు పెరగగలదని ఆయన అన్నారు.

బడ్జెట్‌లో కొత్త పన్నుల ప్రతిపాదనలు లేవు.

బడ్జెట్ ప్రతిపాదనల పెల్లడి: ప్రతిపక్షం ఆరోపణ

బీహార్ లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో ఇద్దరు ప్రతిపక్ష సభ్యులు శ్రీ ఆర్. పి. సింగ్ (ఇండిపెండెంట్), శ్రీ భోలా ప్రసాద్ (ఎస్.ఎస్.పి.) రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్టు ప్రతిపాదనలు కొన్ని ముందుగానే వెల్లడైనవని నేడు ఆరోపించారు.

ఆర్థిక మంత్రి రాజీనామా చేయాలని వారు కోరారు

బొంబాయిలో రైలు ప్రమాదం

బొంబాయి, ఫిబ్రవరి 2 —బొంబాయి సెంట్రల్‌స్టేషన్ సమీపాన నేటి ఉదయం చర్చిగేటుకు వెళుతున్న ఒక సబర్బన్ రైలు వెనుక భాగాన వున్న అరుపెట్టెలు పట్టాలను తప్పినవి. రైళ్ళరాకపోకలకు అంతంకం కలిగింది.

ప్రాణనష్టం కలగలేదని రైల్వే ప్రధాన కార్యాలయాధికారులు ప్రకటించారు.

ఈ రైలులో కమ్యూనిస్టు ప్రయాణిస్తున్నాడు, వారు తమ ఆదేశాలు వెడుతున్నారు.

ఈ ప్రమాదం కారణం ఇంకా తెలియరాలేదు.

రచయితలకు, కళాకారులకు సాంఘిక భద్రతకల్పించేచర్యలు

కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు గైకొనాలని అఖిలభారత సాంస్కృతికమహాసభ విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఫిబ్రవరి 2—

రచయితలు, కళాకారులు, పేదాపుల విషయంలో సాంఘిక భద్రతల నిమిత్తం తగు చర్యలు గైకొనవలసిందిగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేయాలని అఖిలభారత సాంస్కృతిక మహాసభ తీర్మానించింది.

ఈ మహాసభకు అధ్యక్షత వహించిన శ్రీ దేవదాస్ గోపాలరెడ్డి నేడు పత్రికలవారితో మాట్లాడుతూ ఈ విషయాన్ని తెలియజేశారు.

గత మూడు రోజులుగా ఇక్కడ జరిగిన అఖిల భారత సాంస్కృతిక మహాసభ నేటితో సమాప్తమైంది.

రచయితలు, కళాకారులు వారి సంఘాలకు సంబంధించిన అనేక సమస్యలపై మహాసభ తీర్మానాలు చేసింది.

కేంద్ర, రాష్ట్ర స్థాయిలలోగల వివిధ అకాడమీల పాత్రపై దృష్టిసారించి చర్చలు జరిగినవని, కళలు, సాహిత్య రంగాల అభివృద్ధికై కృషి చేస్తున్న స్వచ్ఛంద సంస్థల సమస్యలపై కూడా చర్చలు జరిగినవని, అకాడమీలతోపాటు స్వచ్ఛంద సంస్థలను కూడా ప్రోత్సహించే నిమిత్తం, ఆర్థికంగాను, ఇతర విధాలుగాను సహాయం చేయాలని మహాసభ తీర్మానించినట్టు అయన తెలిపారు.

అకాడమీల స్థాయి పెంపొందడానికి కృషి చేయాలని మరొక తీర్మానం చేశారు.

జాతీయ సమైక్య భావం పెంపొందడానికి వీలుగా హిందీగాక, ఇతర ప్రాంతీయ భాషలను, ప్రత్యేకించి ఉత్తరాదివారు దక్షిణాది భాషలను నేర్చుకునేందుకు విద్యార్థులకు స్కాలర్‌షిప్పులు మంజూరుచేయాలని మహాసభ సూచించింది.

ఆస్థానకళాకారులకు, జిల్లాలలో ఖాళీగున్న నెలకొల్పడానికి ఉదారంగా సహాయం చేయాలని కోరారు.

నాటకరంగం అభివృద్ధికి కృషి

నాటకరంగం పురోగతికి గైకొనవలసిన చర్యలపై మహాసభ సాకల్యంగా పరిశీలించింది.

జాతీయ నాటక విద్యాసంస్థ వద్దతిలో ప్రాంతీయ స్థాయిలో శిక్షణ సంస్థలను స్థాపించాలని, ఈ విద్యా సంస్థలలో చేరే విద్యార్థులకు స్కాలర్‌షిప్పులు మంజూరు చేయాలని సూచించింది.

దేశంలో కళాసాహిత్య రంగాల పురోగతికి వివిధ అకాడమీలు నిర్వహిస్తున్న కార్యక్రమాలను సమీక్షించుకొనేందుకు ఒక అవకాశం ఈ మహాసభ ద్వారా లభించినదని శ్రీ గోపాల రెడ్డి పేర్కొన్నారు.

ఈ అకాడమీలు కొనసాగిస్తున్న ప్రమోజనాత్మక కృషిని మహాసభ గుర్తించినదని, దీనిపాత్ర మరింత సమర్థం కావడానికి వీలుగా సమస్త ప్రాంతాలలో ఎక్కువ నిధులను చేటాయించాలని మహాసభ సూచించినట్టు శ్రీ గోపాలరెడ్డి తెలిపారు.

ఈ మహాసభను నిర్వహించడంలో ప్రత్యేక శ్రద్ధ గైకొన్న ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ ఎన్. ఆర్. అప్పారావుకు శ్రీ గోపాలరెడ్డి తన కృతజ్ఞత తెలిపారు.

ఈసారి జరిగే అఖిలభారత సాంస్కృతిక మహాసభ అస్సాంలో నిర్వహించ కావచ్చునని అయన చెప్పారు.

ఈ మహాసభకు అస్సాం, ఆంధ్రప్రదేశ్, ఉత్తరప్రదేశ్, ఢిల్లీ, రాజస్థాన్, మహారాష్ట్ర, మద్రాసు, కేరళ, మైసూరు రాష్ట్రాల ప్రతినిధులు హాజరైనారు.

హైదరాబాద్, ఫిబ్రవరి 2—చిన్నతరహా వార్తా పత్రికల నిర్వహణ సంఘం అధ్యక్షుడు శ్రీ ఆర్. ఆర్. దివాకర్ వార్తా పత్రికల ఎడిటర్ల, ప్రచురణ కర్తల, అనుబంధ సంస్థల వారి వాజ్ఞ్మయాన్ని పేరుకించడానికి ఈనెల ఏడు, ఎనిమిది, తొమ్మిది తేదీలలో హైదరాబాద్ వస్తున్నారు. సమావేశాలు సెక్రటేరియట్ లోని కమిటీ హాలులో జరుగుతాయి.

శ్రీ శాస్త్రితో 8,9 తేదీలలో ఫ్రెంచి ప్రధాని చర్చలు

ఇండియా, పాకిస్తాన్‌లలో పాంపిడో పర్యటన కార్యక్రమం వివరాలు

పారిస్, ఫిబ్రవరి 2—

ఇండియా, పాకిస్తాన్‌లలో అధికారరీత్యా పర్యటించడానికి ఫ్రెంచి ప్రధాని జార్జెస్ పాంపిడో వచ్చే గురువారం బయలుదేరగలరని నిన్న ఇక్కడ ప్రకటించారు.

రెండు ప్రభుత్వాల ఆహ్వానంపై ఈ దేశాలలో పర్యటించనం ఫ్రెంచి ప్రధానికి ఇదే ప్రథమం కాగలదు.

ఫ్రెంచి విదేశాంగ మంత్రి మార్విల్ కూడా ఆయన వెంట వుంటారు. చిరిడుపుడా అయిదవ తేదీ నుంచి మూడు రోజులపాటు పాకిస్తాన్‌లో పర్యటిస్తారు. ఎనిమిదవ తేదీ నుంచి వారి ఇండియా పర్యటన ప్రారంభ మవుతుంది.

విదేశాంగ మంత్రి మార్విల్ ఫిబ్రవరి 11వ తేదీన ఇండియా నుంచి స్వదేశం బయలుదేరి వెడతారు. పాంపిడో ఇండియాలో 16వ తేదీ వరకు వుంటారు.

ఫిబ్రవరి 9వ తేదీన పాంపిడోకు లావల్పిండిలో ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ స్వాగతం చెబుతారు. అయూబ్‌ఖాన్‌ను పాంపిడో తిరిగి ఫిబ్రవరి 6వ తేదీన కలుసుకొంటారు.

ఫిబ్రవరి 8వతేదీన ఫ్రెంచిప్రధాని పాంపిడో, విదేశాంగ మంత్రి మార్విల్ ఢిల్లీవస్తారు. ఆయన అక్కడ మొట్టమొదటిసారిగా ప్రధాని లాల్ బహదూర్‌శాస్త్రిని కలుసుకొని పెక్కు సమస్యలపై ఒకరి అభిప్రాయాలను మరొకరు తెలుసుకొంటారు. వారి సంభాషణలు అ మరువటి రోజుకూడా కొనసాగుతాయి.

ఫిబ్రవరి 10వతేదీ సాయంత్ర

బందరు వార్తలు

కృష్ణాజిల్లాలో ధాన్యం రాలుబడి

వరదలు, తెగుళ్ళతో ఈ యేడు కొంత తగ్గినట్టు అంచనా

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

బందరు, ఫిబ్రవరి 2— కృష్ణాజిల్లాలో మూడు ఏడు లక్షల 70 వేల ఎకరాల మొదటివంట ఈ సంవత్సరం సాగుచేయబడింది. ఎకరాకువగటు రాబడి 1,120 పౌన్లు అంచనా వేయబడింది. రెండవ వంటకు మూడు 80 వేల ఎకరాలకు జిల్లాలో నీటిసౌకర్యం కల్పించబడినది. తిరువూరు, నందిగామ, జగ్గయ్యపేట తాలూకాలలో ఆశించినంతగా వంటలు వండలేదు. నిర్ణీత కాలానికి వర్షాలులేనందువలన ఆయా ప్రాంతాలలో వంటలు బాగా వండలేదని తెలుస్తోంది.

గుడివాడ తాలూకాలో వరిపైరుకు తెల్లకంకి వేయడంవల్ల గత సంవత్సరానికన్నా ఈ సారి తక్కువ వంట వండింది. బందరు తాలూకాలో లక్ష ఎకరాలు, దివి తాలూకాలో లక్ష 36 వేల ఎకరాలు, గుడివాడ తాలూకా లక్ష 20 వేల ఎకరాలు, కైకలూరు తాలూకాలో లక్ష ఎకరాలు, నూజివీడు తాలూకాలో 34 వేల ఎకరాలు, గన్నవరం తాలూకాలో లక్ష ఎకరాలు, తిరువూరు తాలూకాలో 47 వేల ఎకరాలు, విజయవాడ తాలూకాలో 66 వేల ఎకరాలు, నందిగామ తాలూకాలో 25 వేల ఎకరాలు, జగ్గయ్యపేట తాలూకాలో ఏడు వేల ఎకరాలు మొదటి వంటకు ఈ సంవత్సరం సాగుచేయబడినట్లు ఇక్కడకు అందిన వార్తలు తెలుపుతున్నాయి.

కృష్ణాజిల్లాలో వంటనించిన వరదల పలితంగా కొన్ని ప్రాంతాలలో వంట పూర్తిగా దెబ్బతిన్నది. మరికొన్ని ప్రాంతాలలో ఆశించిన మేరకన్నా అధికంగా వండింది. నూజివీడు, తిరువూరు, విజయవాడ, నందిగామ, జగ్గయ్యపేట తాలూకాలలో రెండవ వంటకు గత సంవత్సరం వీరు లభ్యం కాలేదు బందరు తాలూకాలో వెయ్యి ఎకరాలు, దివి తాలూకాలో ఏడు వేల ఎకరాలు, గుడివాడ తాలూకాలో తొమ్మిదివేల ఎకరాలు, కైకలూరు తాలూకాలో 42 వేల ఎకరాలు, గన్నవరం తాలూకాలో 34 వేల ఎకరాలకు రెండవ వంటకు వీరు లభ్యమైనది.

బియ్యం ఎగుమతి

కృష్ణాజిల్లా నుంచి జిల్లా సప్లయి ఆఫీసర్ శ్రీ కె. నారాయణరావు మద్రాసు, మైసూరు, కేరళ రాష్ట్రాలకు ఈ నెలలో 28 వేల టన్నుల అక్కడకు బియ్యం ఎగుమతి చేశారు. జిల్లా ప్రజల అవసరాలకు కృష్ణాకెనాల్ గోడౌన్స్‌లో నాలుగు వేల టన్నుల బియ్యం నిలువవుంటాయి

ఫిబ్రవరి నెలలో తరుగు రాష్ట్రాలకు బియ్యం 35 వేల టన్నుల మేరకు ఎగుమతి చేస్తారు. లెక్కలకు రాని బియ్యం, ధాన్యం నిలువల విషయంలో తీవ్రంగా దర్యాప్తు జరుపుతున్నారు.

డాక్టర్ తుర్లపాటికి రోటరీక్లబ్ సన్మానం

అఖిలభారత స్థాయిలో మెడికల్ అసోసియేషన్‌వారి అవార్డు పొందిన డాక్టర్ తుర్లపాటి బ్రహ్మాణ్యేశ్వరరావును స్థానిక రోటరీక్లబ్ సన్మానించింది. కృష్ణా కోపరేటివ్ సెంట్రల్ బ్యాంకులో మొన్న ఏర్పాటైన ఈ సభకు క్లబ్ అధ్యక్షులు శ్రీ వై. ఎన్. నారాయణ అధ్యక్షత వహించారు. సన్మానితులను అభినందిస్తూ శ్రీ కింగెట్టి శ్రీధరం ప్రసంగించారు.

డాక్టర్ తుర్లపాటి బ్రహ్మాణ్యేశ్వరరావుకు జరిగిన గౌరవానికి కృతజ్ఞతలు చెల్లిస్తూ వైద్యరంగంలో ఈ నాడు భారతదేశం వున్న స్థితిగతులను వివరించారు. గ్రామీణ ప్రాంతంలో వైద్యకేంద్రాలు నెలకొల్పవలసిన అవశ్యకతను ఆయన వివరించారు. శ్రీ కోనూరి నారాయణరావు అభినందనలు తెలిపారు.

లేడీస్ రిక్రియేషన్‌క్లబ్ వార్షిక క్రీడోత్సవం

స్థానిక లేడీస్ రిక్రియేషన్‌క్లబ్ వార్షిక క్రీడోత్సవాలు క్లబ్‌భవన ప్రాంగణంలో నిర్వహింపబడినవి. బహుమతి ప్రదానోత్సవ సభకు క్లబ్ అధ్యక్షురాలు శ్రీమతి పిన్నమనేని లింగయ్యచౌదరి అధ్యక్షత వహించి జాతీయ పతాకను ఆవిష్కరించారు. క్లబ్ కార్యదర్శిని శ్రీమతి వి. లక్ష్మీభోగేశ్వరరావు సదస్యులకు స్వాగతంచెప్పి వార్షిక నివేదికను సమర్పించారు.

క్రీడోత్సవ కార్యదర్శిని శ్రీమతి పి. అదిలక్ష్మి వార్షిక క్రీడోత్సవ నివేదికను సమర్పించారు. బాలికల పాఠశాలల ఇన్‌స్పెక్ట్రెస్ శ్రీమతి కె. ఎం. సుగుణ బహుమతి ప్రదానం గావించారు. కార్యదర్శి శ్రీమతి లక్ష్మీభోగేశ్వరరావు వందన సమర్పణ చేశారు. కార్యక్రమాల అనంతరం కుమారి విజయలక్ష్మి లలిత సంగీత కచ్చేరి జరిగింది.

వంద గజముల పరుగులో శ్రీమతి బాబూరావు ఓమ్మకాయ హ్యూన్ పరుగులో శ్రీమతి లక్ష్మీ భోగేశ్వరరావు. కాండిల్ రేస్‌లో శ్రీమతి పి. అదిలక్ష్మి, స్పూన్‌గేమ్‌లో శ్రీమతి లక్ష్మీ భోగేశ్వరరావు, రిలే రేస్‌లో శ్రీమతి పి. అదిలక్ష్మి బృందం. చరణ్ క్రీరికింగ్ రేస్‌లో శ్రీమతి ఎం. విద్యప్రియ, మ్యూజికల్ చైర్ పోటీలో శ్రీమతి సి. వి. రత్నమాల రిబ్బన్ రేస్‌లో శ్రీమతి సువర్ణపార్టీ, విచిత్ర వేష ధారణలో శ్రీమతి లక్ష్మీ భోగేశ్వరరావు న్యాయనిర్ణేతల కేండిల్ రేస్‌లో శ్రీమతి దక్షాకరేస్‌లో కుమారి విన్నకోట రాజేశ్వరి, మెమరీగేమ్‌లో కుమారి వి. కాంత కుమారి, 50 గజాల పరుగులో కుమారి ఎస్. రోషిణి, లైం అండ్ స్పూన్ (జాని జన్మదినోత్సవం బాలసంఘ బాలలు జరిపారు.

ఏలూరులో లజపతిరాయ్ శతజయంతి

వక్తృత్వ పోటీల నిర్వహణ : బహుమతుల ప్రదానం

ఏలూరు, ఫిబ్రవరి 2— లాలా లజపతిరాయ్ శత జయంతి సందర్భంగా ఇక్కడ జిల్లా పరిషత్తు హాలులో జనవరి 28 న బహిరంగసభ జరిగింది. జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ వి. కె. డి. వి. సత్యనారాయణరాజు సభను ప్రారంభించారు. జిల్లాకలెక్టర్ శ్రీ పి. ఎల్ నరసిమ్ అధ్యక్షత వహించారు.

దేశానికి లాలా లజపతిరాయ్ చేసిన సేవను వస్తుతిస్తూ, సి. ఆర్. ఆర్. కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ డి. ఎస్. సుబ్రహ్మణ్యం, శ్రీ వి. వెంకట నారాయణ ప్రసంగించారు. శత జయంత్యుత్సవాల నిర్వాహక సంఘం వారు తెలుగులో ఒక అభినందన గ్రంథాన్ని ప్రచురించారు. రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ శ్రీ శ్రీరామ భూపాల్ వందన సమర్పణ చేశారు.

లాలాజి జీవితంపై జనవరి 29 న వక్తృత్వపు పోటీలు జరిగాయి. ఈ పోటీలో స్థానిక కళాశాలల, ఉన్నత పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. తెలుగు వక్తృత్వ పోటీలో పెయింట్ అన్స్ ట్రెయినింగ్ స్కూల్ విద్యార్థిని కుమారి వి. సత్యవతికి ప్రథమ బహుమతి, ఇ. ఎస్. ఎస్. డి. ఎమ్. స్కూలు విద్యార్థి శ్రీ ఆర్. పి. శ్రీపతికి ద్వితీయ బహుమతి లభించాయి. ఇంగ్లీషు వక్తృత్వ పోటీలో కె. పి. డి. స్కూల్ విద్యార్థి శ్రీ ఏ. సూర్యప్రకాశంకు ప్రథమ బహుమతి. పి. ఆర్. ఆర్ కాలేజి విద్యార్థి శ్రీ ఎమ్. పి. రమేశ్‌కు ద్వితీయ బహుమతి లభించాయి. పెయింట్ అన్స్ విద్యార్థిని కుమారి విన్నమ్మాయికి, పి. ఆర్. ఆర్. కాలేజి విద్యార్థి శ్రీ ఎస్. రామకృష్ణారావుకు కన్సోలేషన్ బహుమతులు వచ్చాయి. కలెక్టర్ సతి శ్రీమతి విశాలాక్షి శివరామ్ బహుమతులను పంచిపెట్టారు.

కరీంనగర్

మహాపురుషుల ఆశయాలకు అనుగుణంగా ప్రతివారు తమప్రవర్తనను మలచుకోవాలని స్థానిక కళాశాల ఆవరణలో లాలాలజపతిరాయ్ శతజయంతి సందర్భంగా ఇటీవల ఏర్పాటు చేసిన బహిరంగసభకు అధ్యక్షత వహిస్తూ జిల్లా కలెక్టర్ శ్రీ డి. ఆరోరా చెప్పారు. ప్రాంతీయ అభిమానాలు విడనాడి దేశక్షేమం కోసం పాటుపడాలనికూడా ఆయన అన్నారు.

దేశ స్వాతంత్ర్యంకోసం వార్తా పత్రికల ద్వారా ప్రజాభిప్రాయాన్ని సమీకరించిన మహామనిషి లజపతిరాయ్ అని కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ బి. వి. చలపతిరావు అన్నారు. జిల్లా పరిషత్ అధికారి శ్రీ రామారావు లజపతిరాయ్ జీవితాన్ని వివరించారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ కె. వి. నరసింగరావుకూడా మాట్లాడారు.

జిల్లా పౌరసంబంధాలశాఖ అధికారి వందన సమర్పణ చేశారు.

విజయవాడ

లాలా లజపతిరాయ్ శతజయంత్యుత్సవ సందర్భంలో విజయవాడ టి. ఎమ్. వర్క్‌షాప్ కర్మాగార యూనియన్ వైస్-సెక్రటరీ శ్రీ ఎం. ఆర్. కె శర్మ అధ్యక్షతన సమావేశమయారు. పెయింటర్ శ్రీ జాన లక్ష్మీపతి లజపతిరాయ్ జీవితవిశేషాలను ఉగ్గడించారు.

తెనాలి

ముక్కినీపర్ లైబ్రరీవద్ద స్వాతంత్ర సమర యోధుల సంఘం యాజమాన్యాన బహిరంగ సభ జరిగింది. శ్రీ నాదెమంచి సుబ్బారావు అధ్యక్షత వహించారు. శ్రీ అవుల గోపాలకృష్ణమూర్తి ప్రసంగిస్తూ లాల్ సమగ్రమైన వ్యక్తి అని, జాతీయంగా, సాంఘికంగా సరిహద్దుడని, ఆశయాలకు అవరణముందుపెట్టిన వాడని అన్నారు.

శ్రీ చింతమనేని భావయ్యచౌదరి మాట్లాడుతూ, ఇటువంటి సభలు ప్రజలలో దేశభక్తి చైతన్యం పుంగొల్పుటకు దోహదమగునని దేశంలో భావంకోమాత్రుకు లాల్‌వంటి నాయకుడు కారణమని అన్నారు. శ్రీ మాధవ పెద్ది లక్ష్మీనరసయ్య మాట్లాడుతూ లాల్ అఖండ విప్లవవాది అని పేర్కొన్నారు. శ్రీ వసువులేటి కృష్ణమూర్తి తన ప్రసంగంలో మహాత్తర ఆశయాలగల లాలాజీని స్మరించడం నేడు అవశ్యకర్తవ్యమన్నారు.

లాల్ స్వతంత్ర సమర వీరాగ్రేసరుడని, జీవితమును దేశముకై అర్పించిన వారందరూ సజీవులేనని శ్రీ అళ్ళ చలమదాసు అన్నారు.

శ్రీ ముట్టి వెంకట కృష్ణయ్య ప్రసంగిస్తూ, లాల్ ఒక ఉత్కృష్టమైన గ్రంథమని, అమరికా వారికి ఇండియా ఎడల సరియైన అభిప్రాయమును కల్గించిందని అన్నారు. తర్వాత శ్రీ పాపలూరు రామానాథ్ నారుమంచి లక్ష్మీనరసింహమూర్తి ప్రసంగించారు. శ్రీ మోటు వల్లి బాబూరావు వందన సమర్పణచేశారు.

విద్యావనం

విద్యావనం (పామర్రు) లో శ్రీలాలా లజపతిరాయ్ శతజయంత్యుత్సవం వైభవోపేతముగా జరుపబడినది.

సభలో విద్యావనం ప్రిన్సిపాల్ హిందీలో మాట్లాడుతూ శ్రీ లాలాలజపతిరాయ్ దేశోపకారి వంశస్థులని, దేశభక్తి వారి నరనరాలలో జీర్ణించినదని అభివర్ణించారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి ఈనెల ఆరున జరుపబడే సుద్రాసు వెళతారు. పీడనశేదీన ప్రాణమంత్రి వెడతారు. యెనిమిది, తొమ్మిది తేదీలలో అమలాపురం నియోజకవర్గం పర్యటిస్తారు. తొమ్మిదవ తేదీన కొవ్వూరు వెళతారు. 10, 11 తేదీలలో ద్రోణాచలం నియోజకవర్గం పర్యటిస్తారు. 12 వ తేదీన ఎమ్మిగనూరు వెళతారు. మరుసటిరోజు తిరుపతిలో శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం స్నాతకోత్సవంలో పాల్గొంటారు.

గుంటూరులో మొన్న రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ శ్రీ జి. నారాయణరావు అధ్యక్షతన బాలానంద కేంద్రం వార్షికోత్సవం జరిగింది. తాడికొండ సమితి అధ్యక్షులు శ్రీ గోగినేని కనకయ్య, శ్రీ ప్రయాగ నరసింహ శాస్త్రిలను ఫొటోలో చూడవచ్చు

దేశ సమైక్యతకు గాంధీజీ బోధనలు

దోహదకరమని శ్రీ జి. బ్రహ్మయ్య ఉద్ఘాటన

("ఆంధ్రజ్యోతి" విలేకరి) ఏలూరు, ఫిబ్రవరి 2—

గాంధీజీ బోధనలను పాటించి, ప్రజలు సమైక్యతతో పురోగమించాలని, ఎట్టి త్యాగాలకైనా సిద్ధమై దేశ ప్రాదేశిక సమగ్రతను సంరక్షించుకొని, జాతి పటిష్టం కావాలని ఇక్కడ జరిగిన సభలో శాసన మండలి అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య ఉద్బోధించారు.

మహాత్మా గాంధి సంస్మరణార్థం, పశ్చిమగోదావరి జిల్లాకాంగ్రెసు సంఘం ఆధ్వర్యాన విన్న ఇక్కడ గాంధిమైదానంలో బహిరంగసభ జరిగింది. సభకు శ్రీ తుమ్మలపల్లి వీరభద్రరావు అధ్యక్షత వహించారు. తొలుత జిల్లాకాంగ్రెసు ప్రధానకార్యదర్శి శ్రీ టి. సుబ్బయ్య సభికులకు స్వాగతం చెప్పారు.

శాసన మండలి అధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య ప్రసంగిస్తూ మహకార్యాలు సాధించినవారిని మనం అవతార పురుషులుగా ఆరాధించామని చెప్పారు. రాముడు, కృష్ణుడు వంటి మహనీయులు ఈ కోవకు చెందుతారని ఆయన అన్నారు. గౌతమ బుద్ధుని తరువాత ప్రపంచానికి శాంతి, అహింస, సత్యం, ప్రేమ, ఈ మహోన్నతాదర్శాలను ప్రబోధించిన వాడు ఏసుక్రీస్తు అని, ఆయన తరువాత గాంధీజీమే అంతటి ఉత్కృష్ట స్థానాన్ని ఆక్రమించ గలిగారని శ్రీ బ్రహ్మయ్య వాక్రుచ్చారు.

మహాత్ముడు ప్రబోధించిన అహింస, సత్యాలను ప్రతి ఒక్కడు జీవితంలో అనుసరిస్తే ప్రపంచంలో యుద్ధాలనేవి సంభవించవని, శాంతి సౌఖ్యాలతో సుఖితంగా వుండగలరని ఆయన అభిభాషించారు. మన దేశం బానిసత్వంలో మ్రగ్గుతూ, క్లిష్టపరిస్థితులలోవున్నప్పుడు గాంధీజీ జన్మించారని, బుద్ధుని సిద్ధాంతాలను అచరణలోకి తేవడంద్వారా ఆయన మహాత్మ్యుడయ్యారని, అంతేగాక ప్రపంచంలో ప్రముఖ రాజకీయవేత్తలుకూడా ఆయన పాత్రిత్యులు ప్రశంసలను అందుకున్నారని శ్రీ బ్రహ్మయ్య ఉద్ఘాటించారు. గాంధీజీమార్గమే గమ్యం అన్నించివుండని పక్షంలో మనదేశం మరెంత కాలం దాస్యంలో వుండివుండేదోనని ఉగ్గడించారు.

మన ఉత్తర పరిహద్దులో దుర్క్రమణ జరిగి ప్రమాదం సంభవించిన ఈ తరుణంలో గాంధీ, నెహ్రూల నాయకత్వంలో ప్రజలు చేసిన సేవలకంటే నేడు మరింత సమైక్యంతో త్యాగాలకైనా సిద్ధపడాలని శ్రీ బ్రహ్మయ్య ఉద్బోధించారు.

సభలో స్థానిక కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ డి. ఎస్. సుబ్రహ్మణ్యం, పండిత గొర్రెపాటి వెంకటసుబ్బయ్య, శ్రీ వీరమాదనేని వెంకటనారాయణ, శ్రీ మున్నమనేని సూర్యనారాయణ ప్రభృతులు ప్రసంగించారు. అనంతరం కూచిపూడి నృత్య ప్రదర్శనలు జరిగినవి.

వరంగల్ డివిజన్‌లో 22 బ్రాంచి తపాలా ఆఫీసులు

భద్రాచలం, ఫిబ్రవరి 2 — 1965-66 సంవత్సరంలో వరంగల్ డివిజన్‌లో 22 బ్రాంచి తపాలా ఆఫీసులు, మూడు సబ్ ఆఫీసులు నెలకొల్పుతారని వరంగల్ డివిజన్ తపాల ఆఫీసుల సూపరింటెండెంట్ తెలియజేశారు. బయ్యారం ఆఫీసును సబ్ ఆఫీసుగా మార్చి తంతి సౌకర్యాన్ని కలుగచేస్తారు.

ముఖ్య యాత్రా కేంద్రాలలో భద్రాచలం ఒకటి కనుక ఎక్స్‌ప్రెస్ డెలివరీ సౌకర్యాన్ని భద్రాచలం తపాల ఆఫీసులో కలుగచేస్తారు.

భద్రాచలంలో తపాల ఆఫీసును పరదా ప్రాంతాలనుంచి యితర ప్రాంతాలకు తరలించమన్నారని, ఆఫీసుకు తగిన భవనాన్ని నిర్మిస్తారని ఆయన అన్నారు.

రెండవ డెలివరీ వద్దతివిధాన అమలు జరుపుతారని ఆయన చెప్పారు.

పెదకాకాని పంచాయతీ కార్యాలయ భవనం

కలెక్టర్‌చే శంకుస్థాపన

గుంటూరు, ఫిబ్రవరి 2— జాతీయపొదుపు పథకంలో ఎక్కువగా పెట్టుబడులు పెట్టేటట్టు గ్రామస్థులను పంచాయతీ అధ్యక్షులు, సభ్యులు ప్రోత్సహించాలని జిల్లాకలెక్టర్ శ్రీ వి. శ్రీనివాసారావు పెదకాకానిలో హితవు చెప్పారు.

20 వేల రూపాయల వ్యయంతో నిర్మించనున్న పెదకాకాని పంచాయతీ కార్యాలయ భవనానికి కలెక్టర్ మొన్న శంకుస్థాపన చేశారు. ఆ సందర్భంలో అయిన ప్రసంగిస్తూ, గ్రామాలలో మరింత ప్రయోజనకరమైన కార్యక్రమాలను చేపట్టాలిఅని అన్నారు. 390 క్యుములేటివ్ టైమ్ డిపాజిట్ అకౌంటులను ఆయన గ్రామస్థులకు పంచిపెట్టారు.

ప్రత్తిపాడు సమితి అధ్యక్షుడు శ్రీ జి. సూర్యనారాయ సభకు అధ్యక్షత వహించారు శాసనసభ్యుడు శ్రీ బి. శ్రీకృష్ణప్రసంగించారు. నేషనల్ సేవింగ్స్ ప్రాంతీయ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ ఎన్. గోపాల్, రిజిస్ట్రేషన్ జనరల్ సేవింగ్స్ అసిస్టెంట్ శ్రీ కె. ఎస్. ఈశ్వరరెడ్డి జాతీయపొదుపు పథకంగురించి వివరించి చెప్పారు. పంచాయతీ అధ్యక్షుడు శ్రీ వి. గంగాధరరావు వందన సమర్పణ చేశారు.

చతుర్థ ప్రణాళికలో 12 వందల మెగావాట్ల విద్యుచ్ఛక్తి

ఉత్పత్తి కాగలదని మంత్రి శ్రీ గురుమూర్తి ఆశాభావం

కరీంనగరం ఫిబ్రవరి 2— తృతీయ పంచవర్ష ప్రణాళిక కాలంలో రాష్ట్రంలో 411 మెగావాట్ల విద్యుచ్ఛక్తి వుత్పత్తి కాగలదని, చతుర్థ పంచవర్ష ప్రణాళిక కాలంలో 12 వందల మెగావాట్లకు పెంచగలిగే ప్రయత్నాలు జరుగుతున్నాయని రాష్ట్ర సమాచార శాఖమంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి సుల్తానాబాద్ పంచాయతీ సమితిలోని కిష్టాపల్లి గ్రామ విద్యుద్దీపాలకు ప్రారంభోత్సవంచేస్తూ వివరించారు.

కిష్టాపల్లికి సహా సుల్తానాబాద్ సమితిలోని నాలుగు గ్రామాలకు విద్యుత్సరఫరా కోసం 2,81,500 రూపాయలు ఖర్చుపెట్టామని, రైతులు అధికోత్పత్తిని సాధించేటప్పుడే ఇది ప్రయోజనమవుతుందని తెలియచేశారు.

జిల్లాపరిషత్ చైర్మన్ శ్రీ జె. దొక్కారావు మంత్రి పేషీలను కొనియాడారు. సభకు సుల్తానాబాద్ సమితి అధ్యక్షులు శ్రీ టి. రామచంద్రరావు అధ్యక్షత వహించారు. కిష్టాపల్లి గ్రామ పంచాయతీ అధ్యక్షులు మంత్రికి స్వాగతపత్రం సమర్పించారు.

సుల్తానాబాద్ పంచాయతీసమితి ఉద్యోగుల తరఫున శ్రీ గురుమూర్తి ప్రారంభోత్సవం చేశారు. ఆంధ్రప్రదేశ్ రోడ్డురవాణా సంస్థ వారి ఈసంవత్సర ఆదాయం 30 లక్షలని, వచ్చే సంవత్సరంలో అది కోటి రూపాయలకు పెరగగలదనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. సుల్తానాబాద్ పంచాయతీ సమితి అధ్యక్షులు స్వాగత పత్రం సమర్పించారు.

శాసనసభ్యుడు శ్రీ రాంగోపాల్‌రెడ్డి, శ్రీ బి. రత్నారావు, జిల్లా సర్పంచుల చైర్మన్ శ్రీ జె. చొక్కారావు, సమితి సభ్యులు శ్రీ, నారాయణరావు సభలో ప్రసంగించారు. వ్యవసాయశాఖ మంత్రి వెంట జిల్లాకలెక్టర్ శ్రీ డి. ఆరోరా కూడా వున్నారు

విజయవాడ రైఫిల్ అసోసియేషన్ వార్షికోత్సవం

ఈనెల 27, 28 తేదీలలో

విజయవాడ ఫిబ్రవరి 2— స్థానిక రైఫిల్ అసోసియేషన్ నాల్గవ వార్షికోత్సవం ఈ నెల 27, 28 తేదీలలో జరుగుతుంది. ఈ సందర్భంలో దేశస్థాయిలో షూటింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలు నిర్వహిస్తారు. ఎంట్రీలు ఈ నెల 23 వ తేదీలోగా చేరాలి.

ఇతర వివరాలకు గౌరవ కార్యదర్శి విజయవాడ రైఫిల్ అసోసియేషన్ "భారతి క్లినిక్", వెల్‌కం హోటల్ బిల్డింగ్స్, గాంధీనగర్, విజయవాడ-3 టెలిఫోన్ నెం. 181, కు వ్రాయవచ్చు.

మధ్యరకం నీటి పారుదల ప్రాజెక్టులు

పసనన దివాడ ప్రాజెక్టు నిర్మించాలని విజ్ఞప్తి

శ్రీకాకుళం, ఫిబ్రవరి 2— ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారు 23 మధ్యరకం నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణం ప్రతిపాదన పట్ల పొందూరు నియోజక వర్గం శాసనసభ్యుడు శ్రీకొత్తపల్లి నరసయ్య తమ హర్షాన్ని వెలిబుచ్చుతూ పసనన దివాడ ప్రాజెక్టు నిర్మాణానికి వెంటనే పనులు ప్రారంభించవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, నీటిపారుదల శాఖ మంత్రి, ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇటీవల పొందూరు నియోజక వర్గ పర్యటనలో దీని ఆవశ్యకతను గుర్తించారని, దీపుశపల్లి, రాజాం తాలూకాలలో మెట్ట ప్రాంతాలకు ఇది వరప్రసాది కాగలదని, 50 వేల ఎకరాల భూమి సాగులోకి రాగలదని, మూడవ ప్రణాళికా కాలంలోగా దీని నిర్మాణం పూర్తి చెయ్యాలని, ఇదివరకే దీనికి శంకుస్థాపన చెయ్యడం జరిగిందని కూడా వీరు వివరిస్తున్నారు.

తెనాలి సాంస్కృతిక వార్షికోత్సవాలు

పురపాలక సంఘం నిర్వహణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తెనాలి, ఫిబ్రవరి 2— రెండు రోజులపాటు స్థానిక పురపాలక సంఘంవారు నిర్వహించిన సాంస్కృతిక వార్షికోత్సవాలలో 944 మంది విద్యార్థులు పాల్గొన్నారు. గత 26 న ఈ ఉత్సవాలు ముగిశాయి.

రెండు సంవత్సరాల తరువాత పురపాలక సంఘం కమిషనర్, ప్రత్యేక అధికారి శ్రీ ఎస్. ఎం. ముర్తుజా వీటిని ఏర్పాటు చేశారు.

డి. ఎస్. పి. శ్రీ ఎ. హనుమంతరెడ్డి గత 25 న ప్రారంభోత్సవం చేశారు. ఆర్. డి. ఓ. శ్రీ ఎ. సత్యనారాయణమూర్తి 26 న జాతీయపతాకం ఆవిష్కరించారు. ఎన్. సి. సి. విద్యార్థుల దైనిక విన్యాసాన్ని తిలకించారు. ఉపాధ్యాయుల "స్వీకారం" నాటకను ప్రదర్శించారు. నృత్య, నాటక సంబంధమైన వివిధ కార్యక్రమాలు ఈ రెండు రోజులపాటు జరిగాయి

సబ్‌జడ్జి శ్రీ వి. ఎస్. కృష్ణమూర్తి అధ్యక్షత వహించిన సభలో జిల్లా సహకార కేంద్రబ్యాంకి అధ్యక్షులు శ్రీ కె. రెడ్డెమ్మ బహుమతులు పంచిపెట్టారు.

శ్రీ ఎల్. ముక్తేశ్వరరావు వందన సమర్పణ చేశారు.

తిరుపతిలో యువజనోత్సవాలు

విశ్వవిద్యాలయంలో డాక్టర్ నారాయణచే ప్రారంభోత్సవం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తిరుపతి, ఫిబ్రవరి 2— శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో యువజనోత్సవాలు ఇటీవల ఆంధ్ర విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ నారాయణ ప్రారంభోత్సవం చేశారు.

లయన్స్ క్లబ్‌లో డాక్టర్ మోడికి సత్కారం

తిరుపతి బాలాజీ భవనంలో "సత్యశ్రీ" డాక్టర్ మోడి గౌరవార్థం స్థానిక లయన్స్ క్లబ్ వారు విందునేసి సత్కరించారు. క్లబ్ అధ్యక్షులు శ్రీ ఇ. మునిస్వామినాయుడు, శ్రీ సి. రామస్వామిరెడ్డి యూనివర్సిటీ రిజిస్ట్రార్ శ్రీ సుబ్బారావు, శ్రీ దీనదయాళ్, శ్రీ రామయ్య డాక్టర్ మోడి సేవలను కొనియాడుతూ ప్రసంగించారు.

తిరుపతిలో డాక్టర్ మోడి ఉచిత నేత్ర వైద్య కేంప్ పూర్తయిన సందర్భంలో ప్రదేశ్ దేవాదాయ, ధర్మదాయశాఖ మంత్రి శ్రీ ఆంధాటి వెంకట్రామయ్య, శ్రీ జి. నారాయణరెడ్డి, తిరుమలతిరుపతి దేవస్థానం అదిషనల్ ఆఫీసర్ శ్రీ వి. నరసింగరావు ప్రభృతులు డాక్టర్ మోడి కేంప్‌ను సందర్శించి ఆయనను అభినందించారు.

డాక్టర్ మోడి ఈ కేంప్‌లో 14, 15, 16 తేదీలలో స్త్రీలు 671, పురుషులు 741 మొత్తం 1,412 మందికి కంటి ఆపరేషన్స్ నిర్వహించారు.

నాల్గవ తరగతి తపాలా సిబ్బంది

సంధ్యాలలో ఇ. డి. స్టాఫ్ యూనియన్ సమావేశం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

సంధ్యాల, ఫిబ్రవరి 2— ఇటీవల ఇక్కడ హెడ్ పోస్టాఫీసులో త్రిపురనేనిపాలెం అధ్యక్షతన యూనియన్ సమావేశమై ఇడి స్టాఫ్‌కు డి.ఎ. ఇవ్వనందున పెట్రిగ్రాంద్వారా కేంద్ర ఆర్థికమంత్రి డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోస్టు టెలిగ్రాఫ్ ఎన్. ఎఫ్ పి టి, ఢిల్లీకి తెలియచేయడానికి నిశ్చయించారు. సెక్రటరీ శ్రీ ఎస్.ఎ. గఫూర్ వందన సమర్పణ చేశారు.

శ్రీ జి. నారాయణరెడ్డిచే దేవాలయం సందర్శన

ఇటీవల స్థానిక శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానాన్ని రాష్ట్ర దేవాలయ కమిషనర్ శ్రీ జి. నారాయణరెడ్డి సందర్శించారు. ధర్మకర్త భైరవజోశ్యుల వెంకటేశ్వర్లు దేవాలయం అభివృద్ధికి తిరుపతి దేవస్థానంవారి సహాయాన్ని అర్థించారు. ఈ దేవాలయానికి రాబడి ఏ మాత్రం లేదని, ప్రతికార్యక్రమం భక్తుల సహకారంతో జరుపబడుతున్నదని తెలిపారు.

భద్రాచలంలో వెయ్యిమందికి అన్నదానం

భద్రాచలం, ఫిబ్రవరి 2— స్థానికవ్యాపారుల సంఘం సహకారంతో కొండాబత్తుల బ్రాస్ ఆధ్వర్యాన శ్రీ సి. అనంత ముదు, శ్రీ డి. శ్రీనివాసమూర్తి వెయ్యిమంది పేదలకు అన్నదానం చేశారు.

ఆకాశవాణి

గురువారం, ఫిబ్రవరి 4

(శక 1886 మాఘ 15)

విజయవాడ

357.1 మీ (840 కి లో హెర్ట్జ్)

ఉ 6.30 సుప్రభాతం, 6.40 ఆంగ్లంలో వార్తలు, 6.45 భక్తిరంజని, 6.55 సూక్తి ముక్తావళి, 7.00 తెలుగులో వార్తలు, 7.15 చతురంగం, 7.30 మిట్టాపల్లి సరస్వతి, 8.00 ఆంగ్లంలో వార్తలు, 8.15 ప్రాంజలి, 8.30 టి ఎస్. ఆర్టిఎస్ : నాదస్వరం మ 11.30 వాద్యసంగీతం, 11.45 మాధ్యమిక పాఠశాలలకు, 12.15 వార్తలు-వ్యాఖ్యలు, 12.30 కార్మికుల కార్యక్రమం (హైదరాబాద్‌ను విరిలే), 1.00 టి. ఎస్. ఆర్టిఎస్ : నాదస్వరం, 1.30 లలిత సంగీతం, 1.50 తెలుగులో వార్తలు, సా 6.00 స్థానిక ప్రకటనలు 6.05 ప్రాంతీయ వార్తలు, 6.15 ప్రసంగం, 6.20 గ్రామస్థుల కార్యక్రమం, 7.00 తెలుగులో వార్తలు, 7.15 గ్రామస్థుల కార్యక్రమం, 7.30 ఫిల్మ్ సంగీతం 7.45 రాగం, తానం, పల్లవి (సుద్రాస్ మండలి), 8.45 లలిత సంగీతం, 9.55 నేటివిశేషం, 9.00 ఆంగ్లంలో వార్తలు, 9.25 విదూర సంగీతం, 9.30 అఖిలభారత యువక కార్యక్రమం-"కాన్వాస్" రేఖల స్వేచ్ఛా వ్యాపారము, 10.00 సంగీత దూరదర్శనములనుంచి పాటలు, 10.15 ముఖత్యభావతారి నృత్యాలు, 10.30 ఆంగ్లంలో వార్తలు, 10.35 వాతావరణ సూచన, ఆకాశవాణి ప్రసార సమాప్తి.

హైదరాబాద్-ఎ

466.4 మీ (768 కి లో హెర్ట్జ్)

ఉ 6.30 సుప్రభాతం, 6.40 ఆంగ్లంలో వార్తలు, 6.45 భక్తిరంజని (విజయవాడనుంచి రిలే), 6.55 సూక్తిముక్తావళి, 7.

పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్తు బడ్జెట్ సమావేశం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

ఏలూరు, ఫిబ్రవరి 2 — ప్రభుత్వం జారీ చేసిన రు. 3 50,000 లను వరదల బాధితుల సహాయార్థం వినియోగించాలని నిర్ణయించారు. నేడు గణపవరంలో జరిగిన పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్తు సమావేశం నిర్ణయించింది. రహదారుల నిర్మాణం, మరమ్మత్తుల కొరకు రు. 8,98,000 లను మంజూరు చేసింది.

చైర్మన్ శ్రీ వి. కె. డి. వి. సత్యనారాయణ సమావేశానికి అధ్యక్షత వహించారు. జిల్లాకలెక్టర్ శ్రీ పి. ఎల్. శివదాస్ సమావేశానికి హాజరయ్యారు.

1964-65 సవరించబడిన బడ్జెట్‌ను, 1965-66 సంవత్సరం బడ్జెట్ అంచనాలను సమావేశం ఆమోదించింది.

తణుకు, పెరవలి నాన్-సమితి బ్లాకులలోని ప్రాథమిక పాఠశాలలకు 13,035 ల విలువగల పర్నిచర్ సప్లయి చేసిన వచ్చిన టెండర్లలో తక్కువ మొత్తం ఉపహరించిన టెండర్‌ను సమావేశం స్వీకరించింది.

శ్రీవల్లి నుంచి కొవ్వాడలంక వరకు రహదారి నిర్మించాలని, ఆ రోడ్డు నిర్మాణం పనులను వెంటనే ప్రారంభించాలని స్థాయీ సంఘం అధ్యక్షుడు, పరిషత్తు అధ్యక్షుడు తీసుకున్న నిర్ణయాన్ని సమావేశం ధృవీకరించింది. ఈ రోడ్డు నిర్మాణానికి అయ్యే 95,000 ల వ్యయాన్ని పిపిటీస్ గ్రాంటు నుంచి భరిస్తారు.

చెరకు తీరువ గ్రాంటు పథకంక్రింద లక్ష్మీ చెరువు - పేబ్బారురోడ్డు, కావలి - బాపట్లరోడ్డు, ముక్కామల - వడలి రోడ్డుల నిర్మాణాన్ని మంజూరు చేసింది.

1965-66 బడ్జెట్ అంచనాల ప్రకారం మొత్తం ఆదాయం రు. 1,83,82,410 గాను, మొత్తం వ్యయం రు. 1,96 34,150 గాను ఉండగలదు, క్లోసింగ్ బాలన్స్‌ను లెక్కలోకి తీసుకుంటే క్లోజింగ్ బాలన్స్ రు. 10,21,696 వుండగలదని అంచనా.



న్యూఢిల్లీలో రిపబ్లిక్ డే పెరేడ్‌లో పాల్గొన్న ఎన్.సి.సి. కేడెట్లకు మొన్న ప్రధాని శాస్త్రి తేనీటి విందుచేశారు. దానికి హాజరైన కొందరు విదేశపు కేడెట్లను ప్రధానికి పరిచయం చేస్తున్నప్పటి చిత్రమిది

ఇంగ్లీష్ టైపురైటింగ్ పరీక్ష ఫలితాలు

హైదరాబాద్, ఫిబ్రవరి 2 — 1964 నవంబర్‌లో జరిగిన ఇంగ్లీష్ టైప్‌రైటింగ్ పరీక్షలో దిగువ రిజిష్టర్ నెంబర్లుగల అభ్యర్థులు ఉత్తీర్ణులైనారు :

లోయర్ గ్రేడ్

బరంపురం : 2 4 6 7 12 నుంచి 15 17 18 19

శ్రీకాకుళం : 20 24 46 54 57 58 60 62 65 66 73 75 76 79 80

విశాఖపట్నం: 102 03 05 07 08 09 10 నుంచి 13 15 20 23 24 25 27 28 29 32 34 36 37 38 40 నుంచి 44 49 65 67 71 72 74 82 90 92 నుంచి 96 98 99 200 06 09 27 38 నుంచి 41 44 55 60 61 64 65 66 68 69 70 73 74 76 77 79 95 96 97 300 01 05 నుంచి 09 13 నుంచి 20 22 24 25 27 నుంచి 33 36 37 38 39 43 44 47 48 50 51 52 54 నుంచి 58 60 నుంచి 64 83 414 15 19 25 33 35 45 47 48 50 57 72 73

విజయనగరం : 481 82 88 89 90 92 93 505 06 10 12 13 24 27 31 37 38 39 52 53 56 58 60 63 64 68 71 73 76 77 83 87

కాకినాడ : 606 10 12 13 23 24 26 28 30 31 34 నుంచి 37 39 41 51 నుంచి 54 56 58 62 63 66 68 70 72 73 75 76 78 79 91 95 98 702 05 06 07 17 34 నుంచి 37 39 44 45 46 50 52 53 55 57 87 89 92 93 95 805 08 10 14 15 19 20 22 27 28 31 38 40 41 42 45 48 నుంచి 51 53 54 65 66 70 75 నుంచి 78 80 82 84 903 20 26 36 37 42 49 53 55 64 66 78 79 84 88 90 91.

అమలాపురం : 1020 21 24 30 31 32 34 35 38 43 46 47 49 51 54 55 56 57 62 76 80 81 85 86 88 90

రాజమండ్రి : 1100 02 06 08 13 14 26 27 28 31 32 33 36 39 40 41 45 46 61 66 69 70 74 75 76 81 82 83 84 85 86 99 1200 01 03 12 13 16 17 38 40 41 44 47 48 52 77 81 83 94 97 1311-ఎ.

ఏలూరు : 1313 14 19 24 25 26 28 31 33 36 37 40 45 46 49 50 51 52 54 55 56 59 62 63 73 1414 16 17 20 21 22 23 26 28 29 30 33 35 58 59 61 62 63 64 71 నుంచి 75

ఫీనిపురం : 1476 78 80 83 86 87 93 94 95 96 98 99 1505 07 09 10 16 17 20 23 27 28 29 32 47 49 54 55 58 59 62 63 64 65 67 68

పాలకొల్లు : 1592 96 97 98 99 1600 07 09 14 16 17 18 20 23 24 28 29 37 41 42 43 45 46 47 48 60 69 70 71 73 74 77 80 81 82 83 1710 12 13 15 20 24 25 28 29

తాడేపల్లిగూడెం : 1747 50 55 71 94 95 98 99.

తణుకు : 1809 10 11 14 నుంచి 17 24 25 26 32 36 46 57 58 59 61 62 67 80 82 నుంచి 89

మచిలీపట్నం : 1908 09 11 13 20 22 24 25 27 29 34 36 38 39 46 నుంచి 50 52 56 60 63 64 65 70 73 75 78 80 81 86 88 2028 30 31 33 35 37 38 44 45 62 నుంచి 65 72 73 76 80 85 91 92 94 95 96 97 98 99 2101 02 03 04 08 09 12 13 15 17 21 22 23 25 29 31 49 55 56 63 70 72 73 75 77 78 82 83 95 నుంచి 98 2203 04 06 08 16 18 19 37 39 40 43 45 50 51 నుంచి 55

విజయవాడ : 2263 66 68 69 71 74 82 83 84 85 97 98 2300 03 04 09 2310 12 13 14 15 19 20 21 50 52 70 71 72 76 77 78 80 81 84 86 87 89 90 94 2427 29 35 37 41 44 45 52 54 57 59 66 67 84 87 90 95 96 97 2513 19 21 22 24 25 29 31 45 47 53 57 59 61 66 68 69 71 72 73 74 76 78 79 80 81 83 84 86 87 2601 02 16 19 21 25 31 32 47 51 నుంచి 58 59 61 65 66 67 70 83 90 99 2702 10 12 16 18 21 23 34 35 36 41 42 44 47 50 51 52 53 63 65 66 68 69 71 75 80 87 92 93 94 98

గుంటూరు : 2804 06 11 12 13 14 20 21 22 23 25 30 33 35 60 68 70 71 72 73 75 78 81 82 83 85 86 87 2910 17 25 27 31 32 33 34 36 37 38 40 41 54 55 56 58 59 60 62 63 64 66 67 69 71 72 73 75 76 79 81 నుంచి 85 87 89 నుంచి 93 97 98 3000 31 33 34 35 38 39 45 48 49 50 75 76 77 80 82 84 85 86 87 89 90 91 92 94 95 97 3115 22 23 25 26 31 32 34 35 37 42 45 46 65 74 77 79 80 81 82 84 85 86 87 3200 01 03 04 06 09 10 17

బాపట్ల: 3221 23 28 32 33 34 37 40 43 44 47 55 57 నుంచి 60 62 65 66 67 68 70 73 74 77 78 80 84 నుంచి 88 90 93 3304 08 09 10 11 22 26 27 35 నుంచి 38 40 43 45 46 48 49 51 53 56 67 68 72 80 81

తెనాలి : 3393 నుంచి 3400 01 నుంచి 07 20 21 23 25 27 28 29 30 33 37 నుంచి 41 53 54 55 58 నుంచి 63 65 66 69 70 71 73 74 75 76 78 79 80 82 83 85 87 88 89 92 94 3532 నుంచి 39 52 53 56 59 61 63 64 66 69 79 80 82 నుంచి 85 87 89 నుంచి 92 94 95 97 3601 02 03 04 05 20 21 29 30 31 33 34 35 37 40 42 44 45 46 49 50 52 53 55 57 72 73 75 79 94 95 99 3700 02 05 09 11 12 15 16 నుంచి 19 21 22 24 25 26 27 30 31 32 33 36 50 54 53 55 63 65 69 72 73 74 76 77 78 83 84 86 నుంచి 89 91 నుంచి 94 97 98 3800 03 04 05 06 16 నుంచి 20 22 24 25 26 27 30 32 33 34 37 39 40 41 43 44 65 67 68

ఒంగోలు : 3884 87 88 89 91 92 98 99 3900 01 04 05 06 08 10 11 13 15 16 17 18 20 21 22 36 39 40 42 44 50 53 60 69 70 71 75 ని

నెల్లూరు : 3976 77 78 84 86 89 4002 03 05 10 11 27 30 31 34 37 నుంచి 40 42 నుంచి 45 51 52 56 నుంచి 59 68 71 72 74 76 78 79 82 నుంచి 87 89 90 నుంచి 96

కర్నూలు : 4113 29 34 35 37 38 40 44 46 48 52 54 55 56 58 60 61 62 63 70 78 81 84 87 88 92 97 4201 02 04 14 17 18 21 22 27 29 34 35 40 49 55 57 59 70 79 83 89 90 92 95 96 99 4301 02 03 04 06 07 08 14 16 21 22 23 29 34 35 37

ఫిరంగులు

విజయవాడ, ఫిబ్రవరి 2

కొబ్బరికాయలు [1000]

విజయవాడలో కొత్తవి	220.00
పాతవి	235.00
రాజమండ్రిలో కొత్తవి	200.00
పాతవి	250.00
అమలాపురంలో కొత్తవి	200.00
పాతవి	250.00
పాలకొల్లులో కొత్తవి	210.00
పాతవి	200.00

బులియన్ మార్కెట్

బంగారం 1 కిలో గ్రాం	266.00
,, 10 గ్రాం	2 65

అపరాలు

పెసలు 100 కిలో గ్రాం	70.00
మినుములు	60.00
నువ్వులు	80.00
పచ్చిశనగలు కొత్తవి	120.00
పీరుశనగకాయ	76.00
పీరుశనగపప్పు	125.00
పీరుశనగనూనె	224.80

నియ్యం ధరలు

నువ్వుల (కిచిడి) 100 కిలో గ్రాం	74.00
ఆముదాలు	63.00

ధాన్యం ధరలు

ఆముదాలు 75 కిలో గ్రాం	29.25
నువ్వుల (కిచిడి)	33.75



Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada & Edited by Kurla Venkateswara Rao

వెల్‌కమ్ క్రికెట్ :

పది వికెట్లతో విజయవాడపై భీమవరం గెలుపు

విజయవాడ, ఫిబ్రవరి 2.మొన్న వెల్‌కం క్రికెట్ టోర్నమెంట్ మూడవ రౌండ్‌లో మాజీ ఆంధ్ర, మైసూర్ రాష్ట్ర క్రీడాకారులు ఎన్. రామారావు హెచ్. ఎస్. శర్మల బ్యాటింగ్ ప్రతిభవల్ల భీమవరం 11జట్టు వారు ఎనిమిది వికెట్లతో విజయం సాధించారు. పరాజితులైన శ్రీ వెంకటేశ్వర క్రికెట్‌క్లబ్ విజయవాడ జట్టులో ఎల్. సుబ్రహ్మణ్యం స్కూల్ విద్యార్థి ఎన్. రంగనాథన్ బాగా బ్యాట్ చేశారు.

స్కోర్ వివరాలు : శ్రీ వెంకటేశ్వర క్రికెట్‌క్లబ్ : 59 (ఎల్. సుబ్రహ్మణ్యం 14, ఎన్. రంగనాథన్ 12, హెచ్. ఎస్. శర్మ 24 పరుగులకు అర వికెట్లు, ఎస్. రామారావు 22 పరుగులకు మూడు వికెట్లు) భీమవరం 11 రెండు వికెట్లకు 61 (ఎస్. రామారావు 30 నాటౌట్, టి. శివాజి 15 నాటౌట్.)

గుంటూరులో క్రికెట్ పోటీ

గుంటూరు, ఫిబ్రవరి 2— వెంకటగిరి కుమారరాజావారిచే బహూకరించబడిన సి. కె. నాయుడు ట్రోఫీకి, క్రికెట్ లీగ్-కం-నాకౌట్ టోర్నమెంట్సు గుంటూరు జిల్లాకు మాత్రమే ఫిబ్రవరి రెండవవారం నుంచి ప్రారంభిస్తారని స్థానిక క్రికెటింగ్ క్లబ్ కార్యదర్శి తెలియచేస్తున్నారు. జిల్లా లోని క్లబ్బులు, విద్యా సంస్థలు, వాణిజ్య సంస్థలు, అధికారుల క్లబ్బులు ఈ పోటీలో పాల్గొనవచ్చును. జిల్లాలో శాశ్వత నివాసం గలవారు, విద్యా సంస్థలోని విద్యార్థులు, ప్రభుత్వ కార్యాలయాలలోగాని, ప్రయివేట్ కార్యాలయాలలోగాని పనిచేస్తున్నవారు వీటిలో పాల్గొనడానికి అర్హులు. క్రికెటింగ్ క్లబ్ కోశాధ్యక్షుడు శ్రీ టి. రత్నయ్యకు దరఖాస్తులు పంపుకోవచ్చును.

పర్లాకిమిడిలో బాల్‌బ్యాడ్‌మింటన్ పోటీలు

పర్లాకిమిడి, ఫిబ్రవరి 2— స్థానిక ఎన్. కె. సి. జి. కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ కె. పి. ఎ. విశ్వే బాల్‌బ్యాడ్‌మింటన్ పోటీలను జనవరి 21 న తేదీ ప్రారంభించారు. చెక్కచిలకొత్తూరు, ఛత్రపూర్, బరంపురం; పాలూరు అటగాండ్రు పాల్గొన్నారు. బరంపురం, పర్లాకిమిడిల మధ్య జనవరి 26 న ఫైనల్స్ జరిగినవి. కె. రామారావు దంపతులచే నొసంగబడిన ట్రాఫీని పర్లాకిమిడి గెలుచుకున్నది. విన్నర్స్‌కు, రన్నర్స్‌కు బహుమతులను శ్రీ ఎన్. ఎం. దాస్ పంచిపెట్టారు.

వైరాలో ఆటలపోటీల నిర్వహణకు సన్నాహాలు

వైరా, ఫిబ్రవరి 2—ఈనెల 13 నుంచి 16 వరకు ఖమ్మంజిల్లాలోని అన్ని సమితులకు కృష్ణాజిల్లాలోని నందిగామ, తిరువూరు తాలూకా పంచాయతి సమితులకు కలిపి చెడుగుడు, వాలీబాల్, బ్యాట్ మింటన్ (షైట్స్) పోటీలు మదిర తాలూకా వైరాలో "శ్రీ నెహ్రూ మెమోరియల్ క్లబ్, జరుపబడతాయి. దరఖాస్తులు ఫిబ్రవరి అయిదవ తేదీలోగా చేరాలని కార్యదర్శి ప్రకటించారు.

చతుర్థ ప్రణాళికలో విద్యా కార్యక్రమాలు

ఎక్కువ మొత్తాలు కేటాయించనందుకు ఉపాధ్యాయుల ఆందోళన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 2— చతుర్థ పంచవర్ష ప్రణాళికలో విద్యకు కేటాయించిన నిధులు సంతృప్తికరంగా లేవని, విద్యకు సమగ్రమైన ప్రణాళిక కావాలని ఇటీవల ఇక్కడ సమావేశమైన రాష్ట్ర ప్రభుత్వ ఉపాధ్యాయుల సంఘం సర్వసభ్య సమావేశంవారు తెలియచేశారు.

శ్రీ బి. ముత్తారెడ్డి అధ్యక్షతన "కోర్కెల దినం" జరుపుతూ చతుర్థ పంచవర్ష ప్రణాళికలో పదిశాతాన్నయినా విద్యకు కేటాయించవలసిందిగా కోరారు. రాష్ట్ర ప్రభుత్వాలు తమ బడ్జెట్‌లో 30 శాతం తక్కువకాకుండా విద్యకు కేటాయించాలనికూడా వీరు కోరారు.

పాఠశాలల విద్యకు సంబంధించినగ్రాంట్సు కమిషన్‌ను నియమించాలని, తగిన చట్టం ద్వారా ఉపాధ్యాయుల సేవలను క్రమబద్ధం చేసి తగిన రక్షణలను కలుగచేయాలని, ఉపాధ్యాయుడి కనీసవేతనం నూరు రూపాయలు వుండాలని వీరుకోరుతున్నారు.

పంచాయితీరాజ్‌నుంచి విద్యాపరిపాలనను వేరుపరచాలని, నిర్బంధవిద్యావిధానాన్ని రాష్ట్ర, కేంద్రప్రభుత్వాలు అమలుపరచాలని, వ్యవసాయపు పెన్షను పథకం వెంటనే అమలుపరచాలని వీరు అడిగినారు.

ఉపాధ్యాయుల వివిధములయిన కోరికలపై శ్రీయుతులు అనందరావు తోట, సి. హెచ్. లక్ష్మయ్య, వి. వి. రామచారి, కె. వి. అయ్యర్, కె. డి. వంటేరావు, కె. వి. కృష్ణారెడ్డి మాట్లాడారు.

బస్సుల జాతీయకరణ ఫలితాల పరిశీలన

శ్రీ తెన్నేటి సూచన

హైదరాబాద్, ఫిబ్రవరి 2— బస్సుల జాతీయంవల్ల కలిగినఫలితాలు జాతీయం చేయకముందు గల ఆశయాలకు ఇంతవరకు ఎందుకు అనుగుణంగాలేవో వెంటనే పరిశీలించ వలసినదిగా రోడ్డురవాణాసంస్థ నూతన అధ్యక్షుడు పరిశీలించాలని శ్రీ తెన్నేటి విశ్వనాథం సూచించారు.

శ్రీ రాజు ఇంతవరకు జాతీయం చేసిన మార్గాలను పటిష్టం చేస్తామని ప్రకటించారని, సుప్రీంకోర్టుద్వారా రద్దయిన కర్నూలుజిల్లా మార్గాలకు శ్రీ రాజు చేసిన ప్రకటన వర్తించలేదని శ్రీ విశ్వనాథం పత్రికలవారికి తెలియచేశారు.

జాతీయంచేసే విధానం తమ పార్టీకికూడా సమ్మతమే అయినా ఆర్థిక సౌలభ్యానికి అనుగుణంగావుండే మార్గాన్నే జాతీయం చెయ్యాలని, మిగతా మార్గాలను ప్రయివేట్ యజమానులకు వదలివేయాలని, అంతేగాని మనసు ఇష్టంలేనివారికి కష్టం కలిగించడం పనికిరాదని ఆయన అన్నారు.

శ్రీ రాజు గుణగణాలను శ్రీ విశ్వనాథం వర్ణించారు. నగరంలో గైడ్ ఏర్పాట్లను శ్రీ రాజు పార్టీ ప్రయోజనాలకు వినియోగించరనే ఆశాభావాన్ని వెలిబుచ్చారు.

కేరళ ఎన్నికలు

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ బృందం పర్యటన

హైదరాబాద్, ఫిబ్రవరి 2— ఎన్నికలకు కాంగ్రెస్ ప్రచారానికి సహాయపడేందుకు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్‌కు చెందిన పది మంది సభ్యులుగల బృందం త్వరలో కేరళలో పర్యటిస్తారు. ఈ బృందంలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ సంఘం కార్యదర్శి శ్రీ కీలం సిద్ధారెడ్డి, చిత్తూరు జిల్లాలో స్థిరనివాసం ఏర్పరచుకున్న మళయాళి శ్రీ గోపాలన్ వుంటారని అధ్యక్షులు శ్రీ పి. తిమ్మారెడ్డి పత్రికల వారికి తెలియచేశారు.

త్రివేణి సంగంవద్ద 20 లక్షల మంది స్నానాలు

కుంభమేలా సందర్భంగా

అలహాబాద్, ఫిబ్రవరి - 2. మౌని అమవాస్య సందర్భంగా నిన్న ఇక్కడ పవిత్ర త్రివేణి సంగంవద్ద దేశంలో పలుప్రాంతాల నుంచి వచ్చిన 20 లక్షలమంది స్నానాలు చేశారు. కుంభోత్సవాలలో ఈ రోజు స్నానాలకు చాల ప్రధానమయినది.

మొన్న అర్ధరాత్రినుంచి విపరీతమైన చలిలో యాత్రికులు రావడం ప్రారంభమయింది. సంగంవద్దకు యాత్రికులను తీసుకువెళ్ళడానికి దాదాపు 15 వేల నాటు పడవలు పని చేస్తున్నాయి.

రాకపోకలకు కట్టుదిట్టంగా వుండడానికి సంగంవద్ద, మేలావద్ద బందోబస్తు ఏర్పాటు చేశారు.

నిన్న త్రివేణి సంగంవద్ద స్నానాలు చేసిన వారిలో ఉత్తర ప్రదేశ్ గవర్నర్ శ్రీ విశ్వనాథ దాస్ వున్నారు.

నాలుగు మతాలకు చెందిన శంకరాచార్యులతో పెద్ద ఊరేగింపు జరిగింది. లక్షలాది ప్రజలు ఊరేగింపు తిలకించారు.

హరిద్వారానికి రెండు లక్షల యాత్రికుల రాక

హరిద్వారం, ఫిబ్రవరి 2— సోమావతి అమావాస్య పర్వదిన సందర్భంగా దేశం నాలుగు చెరగులనుంచి ఇక్కడకు యాత్రికులు వచ్చారు. స్త్రీలు, పురుషులు బాల బాలికలు అనే వివక్షలేకుండా మొత్తం రెండు లక్షలమంది పవిత్ర స్నాన పట్టాలలో స్నానాలు చేశారు.

అరుణోదయాత్పూర్వం బ్రహ్మీ ముహూర్త సమయానికి దీపాలు, చలిగాలిని లెక్కచేయకుండా యాత్రికులు నదీతీరములో గుమిగూడడం ప్రారంభించారు. ఉదయం ఏడు గంటలనుంచి 11 గంటలమధ్య ఈరద్దీ విపరీతమైపోయింది.

యాత్రికుల రద్దీని దృష్టిలోకొనడానికి స్పెషల్ రైళ్ళు, బస్సులు నడుపబడుతాయి

గోస్తనీ నది పుష్కరాలు

భీమునిపట్నం సంగమంలో 5 లక్షల యాత్రికుల స్నానాలు

విజయనగరం, ఫిబ్రవరి 2—భీమునిపట్నంలో గోస్తనినదిలోను, నది సముద్రంతో సంగమించే ప్రదేశంలోను నిన్న మధ్యాహ్నం 12 గంటలకు అయిదు లక్షలకుపైగా యాత్రికులు స్నానాలు చేశారు. పన్నెండేళ్ళకొక్కసారి సంభవించే మహోదయం, సంగమాలను పురస్కరించుకొని యాత్రికుల సందోహాలు భీమునిపట్నం చేరుకున్నాయి. అక్కడ పురపాలక సంఘం అధికారులు, పోలీసులు కలసి యాత్రికుల సౌకర్యార్థం అనేక ఏర్పాట్లు చేశారు. విజయనగరం నుంచి భీమునిపట్నం వరకుగల 12 మైళ్ళ మార్గం అంతా జనసమూహాలతో, వాహనాలతో నిండిపోయింది. భీమునిపట్నంలో కొండపై వేంచేసివున్న నరసింహస్వామి వారికి యాత్రికులు పూజాదికాలు సల్పి తమ భక్తి ప్రపత్తులను ప్రదర్శించుకున్నారు.

వ్యభిచారులకు శిక్షలు

పట్టుక్లాస్ మెజిస్ట్రేటు అధ్యక్షుడు శ్రీ బి. నారాయణరావు శుక్రవారం నాడు 13 మంది పురుషులకు, 29 మంది స్త్రీలకు ఇండియన్ పీనల్ కోడ్ 294 సెక్షన్ ప్రకారం జరిమానా శిక్షలు విధించారు.

పురుషులకు ఒక్కొక్కరికి 25 రూపాయలు జరిమానాలు, స్త్రీలకు అయిదు రూపాయల నుంచి 50 రూపాయల వరకు జరిమానాలు విధించబడ్డాయి.

ఎమ్. ఆర్. బ్రైనింగ్ కళాశాల స్నాతకోత్సవం

విజయనగరం, ఫిబ్రవరి 2— ఎమ్. ఆర్. బ్రైనింగ్ కళాశాల స్నాతకోత్సవం నిన్న సాయంత్రం పూర్‌బాగ్ ప్రాసాదంలో జరిగింది. సభాధ్యక్షులు శ్రీ కె. శ్రీకృష్ణ స్నాతకోపన్యాసంచేశారు. విద్యాశాఖ అధికారి శ్రీ బి. సూర్యారావు అధ్యక్షత వహించారు. శ్రీ వి. మోహనరావు వందన సమర్పణ చేశారు.

పుంగనూరులో 1150 బస్తాల బియ్యం స్వాధీనం

ఆరుగురి అరెస్టు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 2—చిత్తూరు జిల్లా పుంగనూరులో గత వారం ప్రత్యేక గూఢచారి సిబ్బందివారు 1150 బస్తాల బియ్యం స్వాధీనం చేసికొని భారత రక్షణ నిబంధనల ననుసరించి ఆరుగురిని అరెస్టుచేశారని పోలీసువారు తెలియచేస్తున్నారు.

పుంగనూరు నుంచి ఇతర రాష్ట్రాలకు బియ్యం అక్రమంగా రవాణాచేస్తున్నట్టు అందిన సమాచారంపై సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎ. శ్రీరామారావు, డి. ఎస్. పి. శ్రీ పి. వెంకటరమణారెడ్డి వీరి గోదాములపై దాడులు జరిపి బియ్యాన్ని స్వాధీనపరచుకున్నారు. ఈ బియ్యాన్ని వీరు నిబంధనల ప్రకారం ప్రకటించలేదు.

స్టేట్ బ్యాంకి హైదరాబాద్ సర్కిల్

నెల్లూరు, చిత్తూరు జిల్లాలు చేర్చాలని శ్రీ కె.వి. నారాయణరెడ్డి ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 2—హైదరాబాద్ సర్కిల్‌నుంచి చిత్తూరు, నెల్లూరు జిల్లాలను వేరుచేయడంచేత ఆ జిల్లాలలోని వ్యవసాయ, పరిశ్రమల అభివృద్ధి దెబ్బతిన గలదని స్టేట్ బ్యాంకి అధికారులకు జ్ఞాపనపత్ర యునైటెడ్ డెమోక్రాటిక్ ఫ్రంట్ నాయకుడు శ్రీ కె. వి. నారాయణరెడ్డి హెచ్చరించారు.

ఈ రెండు జిల్లాలలోను మద్రాసు సర్కిల్ చేర్చడంచేత వారికి తగిన సౌకర్యాలు అక్కడ లభించవని ఈయన తెలియచేశారు.

అది శ్రేష్ఠతలో అంతులేనిది...



ఎంయకనగా పజీర్ సుల్తానువారు సాంప్రదాయక రహస్యములను ఆధునిక సిగరెట్టు తయారీలో మిళితపరచెదరు.

ఇది అంతులేని చార్‌మినార్ సిగరెట్. లగ్జేరియాసియాలో పెద్దదైన సిగరెట్ ఫ్యాక్టరీలో ఆటోమేటిక్ యంత్రములచే తయారు చేయబడినది. యంత్రము విద్యుచ్ఛక్తిద్వారా సిగరెట్లను సరియైన పైజుకు కొలిచి చేయును. తదుపరి, వాటికొరకు తయారు కాబడిన పెట్టెలలో నింపబడి మీకదగు చేరుబడు తయారై వుండును. సుమారు తొంభైకోట్ల చార్‌మినార్ సిగరెట్లను ఈ నెలలో అమ్మబడు. ఏడేండ్లకు పర్వే నెలలోను,—అత్యాశక పర్వే నెలలోను...

చార్‌మినార్ యొక్క పేరు ప్రఖ్యాతులు చారిత్రక అధిక నుపాదన, అద్వితీయమైన రుచిరలను కలుగుచున్నవి... అంటే, సాంప్రదాయక రహస్యములతో నండిపబడిన పొగాకుదలను, పరుగు పెట్టులలోను, పిత్రమం చేయుట వలను, మరియు ప్రత్యేక విధానముల వలన కలుగుచున్నవి ఇందులో పుపయోగించే పొగాకుకు ప్రత్యేక చార్‌మినార్ కొరకే పెంపొందించెదరు. తరతరాలుగా లభ్యమైన నేర్పుతో దానిని మిశ్రమం చేసి ప్రత్యేకముగా చార్‌మినార్ కొరకై నియమితమైన అనవసు విధానములను అవలంబించెదరు. అతనివాతనే ఆ పొగాకు సిగరెట్లు తయారుచేసే యంత్రములకు పోవును. పజీరు సుల్తాను అనాకో కంపెనీవారు ప్రాచీన పెట్టుబడులను ఆధునిక సాంకేతిక విజ్ఞానముతో మిళితం చేయుటలోను చార్‌మినార్ ప్రత్యేకతో అంతులేనిది అభివృద్ధులలోను స్థితిస్థాపకులైనారు.

సాటిలేని మేటి చార్‌మినార్ —
భారతదేశమందలి గొప్ప సిగరెట్.

ది పజీరు సుల్తాను టుబాకో కంపెనీ లిమిటెడ్,
భారతదేశమందు ఘనత వహించిన సిగరెట్ నిర్మాతలు.

CAS/VS 4 TEL